ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం కోట

మూడో విడత ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ టి.వి.గిరి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 ప్రభుత్వ , 25 ప్రయివేటు ఐటిఐలలో ప్రవేశాలకు iti.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అనంతరం యునిక్యూ నంబర్‌తో ఈ నెల 27వ తేదిలోగా సమీపంలోని ఐటిఐకి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లి వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. 29న ప్రభుత్వ ఐటిఐలకు, 30న ప్రయివేటు ఐటిఐలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివరాలకు 9849118075, 9849944654 నంబర్లను సంప్రదించాలని కోరారు.

లోపాలను సరిచేసి

పరిహారం చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ● ఆర్అండ్‌బి కార్యాలయం వద్ద గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసితుల ధర్నా

ప్రజాశక్తి-కంటోన్మెంట్

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసితులకు పరిహారం మంజూరులో లోపాలను సరిచేసి, చెల్లింపులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. నగరంలోని కొత్తాగ్రహారంలో ఉన్న ఆర్అండ్‌బి ఎస్ఇ కార్యాలయం ముందు కొత్తవలస మండలం ఉత్తరాపల్లి పంచాయతీ పరిధిలోని గాంధీనగర్‌లో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధితులు.. బుధవారం సిపిఎం ఆధ్వర్యాన ధర్నా చేశారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ అధికారులు సక్రమంగా భూ సేకరణ చేపట్టలేదని, కోల్పోయిన ఇళ్ల పరిమాణాన్ని తప్పుగా లెక్కించారని తెలిపారు. ఇళ్ల పరిమాణాన్ని సక్రమంగా లెక్కించిన వాటి కూడా సరైన రేటు కట్టి పరిహారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి ఇళ్ల పరిమాణాన్ని భూసేకరణ అధికారులు ఒకే రకంగా లెక్కించారని తెలిపారు. పరిహారం కూడా అందరికీ అందలేదని చెప్పారు. దీనిపై రెండేళ్లుగా బాధితులు కొత్తవలస నుండి విజయనగరం తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కలెక్టర్, ఆర్‌డిఒ, ఆర్అండ్‌బి అధికారులకు వినతి పత్రం ఇచ్చినా ఇంతవరకూ చర్యలు తీసుకోలేదన్నారు. హైవే కోసం ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులను ఇలా తిప్పడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా భూసేకరణలో జరిగిన లోపాలను సరిచేసి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు, బాధితులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసితులు

'వైజాగ్ స్టీల్' కోసం ప్రత్యేక ఉద్యమం

ఇచ్చిన హామీలను అమలు చేయని సిఎం, డిప్యూటీ సిఎంపై కేసులు నమోదు చేయాలి : శాసనసమండలి ప్రతిపక్ష నేత బొత్స

ప్రజాశక్తి-కంటోన్మెంట్

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం రానున్న రోజుల్లో ఉద్యమానికి శ్రీకారం చుడతామని వైసిపి శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. బుధవారం విజయనగరంలో మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కుని ఎన్నికల ముందే వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని, కూటమిని గెలిపిస్తే మోసపోతారని కూడా చెప్పారని గుర్తుచేశారు. ప్రధాని రెండు సార్లు విశాఖ వచ్చినా స్టీల్ ప్లాంట్‌పై ప్రకటన చేయలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత 16 సార్లు ఢిల్లీకి వెళ్లారని, స్టీల్‌ప్లాంట్‌పై ఏం సాధించారని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు.. అనే అజెండాతో రానున్న రోజుల్లో ఉద్యమానికి శ్రీకారం చుడతామని వెల్లడించారు. రాష్ట్రంపై సిఎంకు గానీ, ఎమ్మెల్యేలకు గానీ శ్రద్ధ లేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పూర్తిగా ద్వంద్వ ప్రమాణాలతో సాగుతోందని, దీనిపై ప్రభుత్వానికి క్లారిటీ లేదని ఎద్దేవాచేశారు. అట్టహాసంగా ప్రారంభించిన పింఛను పథకం వితంతువులకు, అర్హులైన వికలాంగులకు అందటం లేదన్నారు. ఉపాధి హామీలో 8 వారాలుగా డబ్బులు పడలేదన్నారు. చర్యలు తీసుకోవాలంటే మీ మంత్రులు, ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని స్పష్టంచేశారు. చర్యలు తీసుకుంటే ప్రజలను మోసం, దగా చేసిన, సూపర్ సిక్స్ అమలు చేయని ముఖ్యమంత్రి , ఉప ముఖ్యంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. టిడిపి కూటమి పాలనలో విశాఖలో డ్రగ్ మాఫియా పెరిగిందని, పట్టపగలే హత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి శాఖలపై పట్టు లేదని, పోలీసు వ్యవస్థపై పట్టు కోల్పోయిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం నేరాంధ్రగా మారిందని ఆరోపించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు అందించడంలో కూటమి విఫలమైందన్నారుక. 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాక గ్రామాల్లో పనులు ఆగి పోయాయన్నారు. ఉచిత బస్సు పథకంలో 13 రకాల బస్సులకు ఐదు రకాల బస్సులను కేటాయించడం దారుణమన్నారు.



మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

అన్ని వసతులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

- ఐదెకరాల స్థలం కేటాయింపు
- భవన నిర్మాణానికి ప్రతిపాదనలు
- కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

అన్ని వసతులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. తాత్కాలికంగా దీనికోసం అనువైన ప్రయివేటు భవనాన్ని చూడాలని సూచించారు. కళాశాల నిర్మాణానికి ఐదెకరాల స్థలాన్ని కేటాయించామని, భవన నిర్మాణాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ప్రస్తుతమున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వసతి సరిపడక పోవడంతో, కొత్త భవనాన్ని చూడాలని ఇటీవల జరిగిన డిఆర్‌సి సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనిత జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు కొత్త భవనం కోసం పట్టణంలోని పశు సంవర్ధకశాఖ కేంద్ర కార్యాలయ భవన సముదాయాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. మూడు అంతస్తుల్లోని ప్రతీ గదిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైనన్ని గదులు, వసతులు అక్కడ అందుబాటులో లేవని నిర్ధారించారు. డిగ్రీ కళాశాల భవనం కోసం ఇప్పటికే వేణుగోపాలపురం వద్ద ఐదు ఎకరాలను కేటాయించామని, భవన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశామని తెలిపారు. ఇక్కడ తాత్కాలిక గదుల నిర్మాణానికి రూ.పది లక్షలు మంజూరు చేస్తామని చెప్పారు. దీనిపై ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్‌కుమార్ గుప్తతో మాట్లాడారు. ప్రస్తుతానికి ప్రయివేటు అద్దె భవనానికి కళాశాలను తరలించాలని, అద్దె మంజూరు చేస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు విద్యార్థులకు అన్ని వసతులతో తగినంత విశాలమైన ప్రయివేటు భవనాన్ని గుర్తించి, ప్రస్తుతం సంస్కృత కళాశాలలో నడుస్తున్న డిగ్రీ కాలేజీని దానిలోకి తరలించాలని స్థానిక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో పశు సంవర్ధకశాఖ ఇన్‌ఛార్జి జెడి డాక్టర్ ఎస్.దామోదరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రేఖ, ఆయా శాఖల ఇతర అధికారులు పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖ కార్యాలయ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రభుత్వానికి పట్టని సహిత విద్య

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సహిత విద్య లక్ష్యాలను సాధించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, జెవిఆర్‌కె ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులను ఉద్యోగోన్నతుల ద్వారా వినియోగించుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని చెప్పారు. ఈ జాప్యం వల్ల వికలాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలో తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పోస్టులు మంజూరైనా నియామకాలు లేవని చెప్పారు. స్పెషల్ డిఎస్‌సి ద్వారా 1136 ఎస్‌జిటి, 1124 ఎస్ఎ పోస్టులకు కేబినెట్ ఆమోదించి నాలుగు నెలలు గడిచినా నియామక ప్రక్రియ ప్రారంభం కాలేదని తెలిపారు. మరోవైపు ఇప్పటికే అర్హత ఉన్న ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించడం ద్వారా, వికలాంగ విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన విద్యను అందించవచ్చని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం ఈ విషయాన్ని వెంటనే పరిగణనలోకి తీసుకుని, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాకు 2019లో

యుటిఎఫ్ ఆగ్రహం

49 పోస్టులు మంజూరు చేయగా 34 పోస్టులు డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా, 15 ఉద్యోగోన్నతుల ద్వారా నింపారని తెలిపారు. ప్రస్తుతం మంజూరు చేసిన వాటిలో 45 ఎస్‌జిటి పోస్టులు కాగా, 66 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయని వెల్లడించారు. ఉద్యోగోన్నతుల కోసం 20 మంది వరకూ వేచిచూస్తున్నారని, వీరికి నిబంధనలు ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న ఎఎస్‌పి అంకిత

సోషల్ మీడియాతో అప్రమత్తం

సోషల్ మీడియా - యువతపై ప్రభావం సదస్సులో పార్వతీపురం ఎఎస్‌పి అంకిత

ప్రజాశక్తి - పార్వతీపురం

విద్యార్థులు సోషల్ మీడియాతో అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం ఎఎస్‌పి అంకిత సురాన కోరారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం పార్వతీపురంలోని ఎన్‌జిఒ హోంలో సోషల్ మీడియా -యువతపై ప్రభావం అన్న అంశంపై సెమినార్ నిర్వహించారు. ప్రజాశక్తి ఆవిర్భావ సంపాదకులు మోటూరు హనుమంతరావు, మాజీ చైర్మన్ కొరటాల సత్యనారాయణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాశక్తి వార్షికోత్సవ ప్రత్యేక సంచికను అతిథులు ఎఎస్‌పి అంకిత, ప్రజా కవి గంటేడ గౌరు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఎఎస్‌పి మాట్లాడుతూ సోషల్ మీడియా అనేది చాలా శక్తివంతమైన సాధనమని, దాని వినియోగంలో విద్యార్థులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఫేస్ బుక్, ఇన్‌స్టా గ్రామ్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ఖాతాలను వినియోగించేటప్పుడు తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. లేకుంటే సైబర్ నేరాలకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక చైతన్యం, విజ్ఞానం పెంపొందించే విషయాలను సోషల్ మీడియా ద్వారా ప్రసారం చేయొచ్చునని చెప్పారు. విద్యార్థులు, యువకులు సోషల్ మీడియా వలలో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని గంటేడ గౌరునాయుడు చెప్పారు. విజ్ఞానం పెంపొందించు కోవడానికి ఉపయోగపడే వరకు సోషల్ మీడియాను వాడుకోవాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, ఎపిఎన్‌జిఒ సంఘం నాయకులు కిశోర్, ప్రజాశక్తి జిల్లా మేనేజర్ సిహెచ్ రాము మాట్లాడారు. ప్రజాశక్తి కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ ఎస్.పోలినాయుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో భాస్కర్, వేదాంత, వాసవీ, ఎస్-ఎస్ఎస్ కళాశాలల విద్యార్థులు, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఇకి ఘన సత్కారం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్థానిక విద్యుత్ భవన్‌లో ఆ శాఖ ఎస్ఇ లక్ష్మణరావును బుధవారం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల సంఘం(1104) ఆధ్వర్యాన ఘనంగా సత్కరించారు. నాలుగేళ్ల నుంచి కలెక్టర్, సిఎండి, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నుంచి ఆయన అవార్డులు స్వీకరించిన నేపథ్యంలో ఆయన్ను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని సంఘం జిల్లా కార్యదర్శి సురగాల లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు కె.వి.వి.కె.నాగరాజు, గుమ్మడి దేముడు, పతివాడ రామునాయుడు, బెహరా కూర్మారావు, టి.గంగునాయుడు, గనివాడ అప్పల నాయుడు, పూసపాటి సీతారామరాజు, ఆర్.వి.రమణ పాల్గొన్నారు.

ఎస్ఇ లక్ష్మణరావును సత్కరిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ఎరువుల కొరత లేకుండా చూడాలి

జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ఉమ్మడి విజయనగరం జిల్లాలో రైతులకు ఎరువుల సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో 1 నుండి 7వ స్థాయి సంఘ సమావేశాలు చైర్మన్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల్లో యూరియా కొరత ఉందని, రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని సభ్యులు తెలిపారు. ఎకరా భూమి ఉన్న రైతుకు ఒక బ్యాగ్ ఇస్తే, 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా ఒక బ్యాగే ఇవ్వడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. రెండు జిల్లాల వ్యవసాయ శాఖ జెడిలు మాట్లాడుతూ రెండు రోజుల్లో యూరియా వస్తుందన్నారు. కొత్తగా రాబోయే యూరియా సక్రమ పద్ధతిలో క్షేత్ర స్థాయి సిబ్బందిని వినియోగించి పంపిణీ చేయాలని చైర్మన్ ఆదేశించారు. ఇంతవరకు వికలాంగ పింఛన్లు పొందుతున్న అర్హులైన వారికి కూడా నోటీసులు ఇచ్చి నిలిపి వేస్తున్నారని మక్కువ, గజపతినగరం జెడ్‌పిటిసి సభ్యులు మావుడి శ్రీనివాసరావు, గార తవుడు.. డిఆర్‌డిఎ పీడీ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. దీనిపై చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హత లేని వారికి నిలిపివేసినా ఒక అర్థం ఉందని, ఎక్కువ శాతం అర్హత ఉన్న వారికి నిలిపివేయడంతో ప్రజలు చాలా ఆందోళనకు గురవుతున్నా రని చెప్పారు. తక్షణమే వికలాంగ పింఛన్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరులో తీవ్ర జాప్యమవుతుందని సభ్యులు సమావేశంలో ప్రస్తావించగా, త్వరితగతిన మంజూరు చేయాలని చైర్మన్ ఆదేశించారు. ఈ సమావేశాల్లో జెడ్‌పి సిఇఒ సత్యనారాయణ, వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, సభ్యులు కె.సింహాచలం, సంకిలి శాంతికుమారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

ఆటోడ్రైవర్లపై వేధింపులు ఆపాలని వినతి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఆటో డ్రైవర్లపై భారీగా జరిమానాలు, వేధింపులు ఆపాలని కోరుతూ విజయదుర్గా ఆటో యూనియన్ నాయకులు ఆర్‌టిఒకు బుధవారం వినతి అందించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు పథకం వల్ల 90 శాతం జీవనోపాధి పడిపోయిందని వారు తెలిపారు. ర్యాపిడో, ఒలా, ఉబర్ వంటి సంస్థలు తమను మింగేస్తున్నాయని, మరోవైపు ఎంవిఐలు రోడ్డుపైకి వచ్చి వేలాది రూపాయలు జరిమానాలు విధిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డు రవాణా శాఖా అధికారుల వేధింపులు, జరిమానాలు ఆపకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని వాపోయారు. వినతినిచ్చిన వారిలో యూనియన్ నాయకులు రెడ్డి నారాయణరావు, అప్పలరాజు, ధర్మారావు ఉన్నారు.

విచ్చలవిడిగా చెత్త వేయొద్దు

విజయనగరం టౌన్ : రోడ్లు, కాలువల్లో విచ్చలవిడిగా చెత్త వేయొద్దని కార్పొరేషన్ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ప్రజలకు సూచించారు. బుధవారం పూల్ బాగ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య విధానాన్ని పరిశీలించారు. ప్రధాన రహదారుల్లో భవన వ్యర్థాలను వేయడాన్ని గమనించిన ఆయన అక్కడున్న సిబ్బందిని మందలించారు. తక్షణమే భవన యజమానితో వ్యర్థాలను తరలించే విధంగా చూడాలని ఆదేశించారు. అనంతరం డస్ట్‌బిన్లలో చెత్తలను త్వరితగతిన తరలించేలా చూడాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ ఏ విధంగా ఉందని ఆరా తీశారు. అనంతరం అన్నక్యాంటీన్‌కు వెళ్లి పరిసరాలను గమనించారు.

కొత్త కోర్సులపై ఆసక్తి కనబరచాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కొత్త కోర్సులపై విద్యార్థులు ఆసక్తి కనబరచాలని జెఎన్‌టియు -జివి రిజిస్ట్రార్ జయసుమ కోరారు. జెఎన్‌టియు-జివిలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన ఇంజనీరింగ్ విద్యార్థులకు బుధవారం స్టూడెంట్ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య విశిష్టతను వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ ఆర్.రాజేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జిజె నాగరాజు, ప్లేస్మెంట్ ఆఫీసర్ వివిఎస్ వకుల, ఆఫీస్ ఇన్‌ఛార్జి సిహెచ్ బిందుమాధురి, పాల్గొన్నారు.

షూటింగ్‌లో సత్తాచాటిన 'సత్య' విద్యార్థి

సత్య డిగ్రీ కళాశాల ఎన్‌సిసి కేడెట్ జి.సూరిబాబు ప్రతిష్టాత్మకమైన ఇంటర్ డైరెక్టరేట్ షూటింగ్ పోటీలలో సత్తాచాటాడు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎం.శశి భూషణరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి సాయిదేవమణి, ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.ఉదయ్ కిరణ్ ఆ విద్యార్థిని బుధవారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పోక్సో కేసుల దర్యాప్తు వేగవంతం

ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-కంటోన్మెంట్

పోక్సో కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్‌పి వకుల్ జిందల్ పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు అధికారులతో బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని ఎస్‌పి నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్‌డిపిఎస్, పోక్సో, అట్రాసిటీ, మిస్సింగు, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాద కేసులను, లాంగ్ పెండింగు కేసులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ న్యాయ స్థానాల్లోని ట్రయల్ కేసుల్లో సాక్షులు, మధ్యవర్తులు తమ సాక్ష్యాలను చెప్పే విధంగా వారిని ముందుగా బ్రీఫ్ చేయాలన్నారు. న్యాయ స్థానాలను సంబంధిత ఎస్ఐలు, సిఐలు తరుచూ సందర్శిస్తూ, వివిధ కేసుల్లో విచారణ జరుగుతున్న తీరును గమనిస్తుండాలని ఆదేశించారు. పోక్సో కేసుల్లో బాధితురాలి వయస్సును నిర్ధారించేందుకు పంచాయతీ లేదా మున్సిపల్ కార్యాలయాల నుండి జారీ చేసిన ధ్రువ పత్రాలను పొందాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులను తాము సూచించిన అధికారులు మాత్రమే విచారణ చేసి, నివేదికలను నిర్దిష్ట సమయంలోగా పంపాలని సూచించారు. ఏడేళ్ల కంటే ఎక్కువ శిక్షలు పడే కేసుల్లో నేర స్థలాన్ని రీజనల్ ఫోరెన్సిక్ అధికారులు సందర్శించి, ఆధారాలను సేకరించే విధంగా చర్యలు చేపట్టాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు వివరాలను ఇ-సాక్ష్య యాప్‌లో, సిసిటిఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో, స్టేషను పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు సక్రమంగా పని చేసే విధంగా చూడాలన్నారు. చర్చిలు, మసీదులు, దేవాలయాలు, ముఖ్య కూడళ్లలో మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, నేరాలు జరగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత న్యాయమూర్తులతో మాట్లాడి ఓపెన్ డ్రింకింగు కేసుల్లో కమ్యూనిటీ సర్వీసును నిందితులు చేపట్టే విధంగా శిక్షలు విధించేలా చూడాలన్నారు. గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి అల్లర్లు చెలరేగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ పోలీసు విధులను సమర్థవంతంగా నిర్వహించి, ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి పి.సౌమ్యలత, డిఎస్‌పిలు ఎం.శ్రీనివాసరావు, జి.భవ్యా రెడ్డి, రాఘవులు, ఆర్.గోవిందరావు, ఎం.వీర కుమార్, న్యాయ సలహాదారులు వై.పరశురాం పాల్గొన్నారు.

సిఐ శ్రీనివాస్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

దోమలు వృద్ధి చెందకుండా డ్రైడే పాటించాలి

కంటోన్మెంట్ : దోమలు వృద్ధి చెందకుండా డ్రైడే పాటించాలని డిఎంహెచ్ఒ జీవనరాణి కోరారు. ప్రపంచ దోమల దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా, డెంగీ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ఇంటి లోపల, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వై.మణి, జిల్లా టిబి నివారణ అధికారి సంధ్యారాణి, డిప్యూటీ డిఎంహెచ్ఒ సూర్యనారాయణ పాల్గొన్నారు.

చిరంజీవి స్ఫూర్తిదాయకం

విజయనగరం టౌన్ : ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి, కోట్లాది మంది అభిమానులకు చిరంజీవి స్ఫూర్తిగా నిలిచారని జనసేన నాయకులు గురాన అయ్యలు తెలిపారు. జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా బుధవారం మెగాభిమానులకు చిరు సత్కారాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు, పిడుగు సతీష్, లాలిశెట్టి రవితేజ, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, లోపింటి కళ్యాణ్, ఎంటి రాజేష్, అడబాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

74 మందికి టీకాలు

ప్రజాశక్తి-విజయనగరం

పూల్‌బాగ్‌లోని వార్డు సచివాలయం ఆధ్వర్యాన రోగనిరోధక టీకా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో మహారాజా ఫార్మసీ కళాశాల విద్యార్థులు భాగస్వామ్య మయ్యారు. మొత్తం 74 మందికి టీకాలు వేశారు. అందులో కెజిబివి విద్యార్థులకు 57 టెటనస్-డిఫ్తీరియా డోసులు ఇచ్చారు. అంగన్వాడీ చిన్నారులకు డిప్టి, టిడిడి, రోటావైరస్, పెంటావాలెంట్, ఐపివి వంటి టీకాలు వేశారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ రామయ్య మాట్లాడుతూ సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా విద్యా సంస్థల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచుతాయన్నారు.

నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలి

కంటోన్మెంట్ : ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి.. కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు బుధవారం వినతి అందించారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభమైతే డ్రైవర్లు, పెయింటింగ్, శానిటరీ, హౌస్ కీపింగ్, గార్డెనింగ్, ప్లంబింగ్, విభాగాల్లో వేలాది మంది నైపుణ్యం ఉన్న యువతకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఈలోగా యువతకు శిక్షణ ఇచ్చి సిద్ధం చేయాలని కోరారు.

'గురజాడ'లో సెమినార్

విజయనగరం టౌన్ : స్థానిక గురజాడ పాఠశాలలో బుధవారం జాతీయ శాస్త్రీయ దృక్పథ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సెమినార్‌లో స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజి మాట్లాడుతూ నరేంద్ర దాబోల్కర్ పోరాడి తీసుకువచ్చిన మూఢనమ్మకాల వ్యతిరేక చట్టాన్ని అన్ని రాష్ట్రాల్లోనూ అమలు చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ స్వరూప, ప్రధానోపాధ్యాయులు పూడి శేఖర్ పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి-విజయనగరం కోట

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నగరంలోని సంతకాల వంతెనపై ఉన్న రాజీవ్ విగ్రహానికి డిసిసి అధ్యక్షులు మరిపి విద్యా సాగర్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను, సైన్స్ అండ్ టెక్నాలజీని అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎ.షరీఫ్, కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, శృంగవరపుకోట నియోజకవర్గ కన్వీనర్ గేదెల తిరుపతి, మైనారిటీ విభాగం నాయకులు షరీఫ్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాతూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అయ్యన్నపేట జంక్షన్‌లో ఉన్న మదర్ థెరిసా కిడ్స్ స్కూల్లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమ రూపశిల్పి పాతూరి నాగభూషణం జయంతిని గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యాన బుధవారం నిర్వహించారు. ఆ సంఘం పట్టణ కన్వీనర్ త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో పాతూరికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కిడ్స్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రావణి, శిరీష పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

విజయనగరంకోట : గ్రంథాలయోద్యమ రూపశిల్పి పాతూరి నాగభూషణం జయంతి సందర్భంగా రెడ్డి సత్యారావు స్మారక గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గమ్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వేమలి చైతన్య బాబు, స్కూల్ ప్రిన్సిపల్ వీరాస్వామి, అధ్యాపకులు ప్రియాంక, జిల్లా గ్రంథాలయ సేవా సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్ పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌గా ఆనందరావు

ఆనందరావును సత్కరిస్తున్న నాయకులు

వంగర: మండలంలోని సంగాంలో గల సంగమేశ్వర ఆలయం చైర్మన్‌గా బోను ఆనందరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆలయ ఇఒ పి.శ్యామలరావు బుధవారం తెలిపారు. చైర్మన్‌తో పాటు మరో ఎనిమిది మంది కమిటీ సభ్యులుగా నియమించామన్నారు. ప్రధాన అర్చకుడుగా సిద్ధాంతం గణపతిరావు ఎన్నికయ్యారని వెల్లడించారు. ఆలయ చైర్మన్‌గా ఎన్నికైన బోను ఆనందరావును రాజాం ఎఎంసి వైస్ చైర్మన్ లచ్చుబుక్త ధనలక్ష్మి, కృష్ణమూర్తి పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సంగాం గ్రామ పెద్దలు బొడ్రోతు శీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు టిడి వ్యాక్సిన్

వంగర: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఎఎన్‌ఎం వై.రాజేశ్వరి టిడి వ్యాక్సిన్ వేశారు. ఈ మేరకు ఎంఇఒ మీసాల కూర్మనాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాక్సిన ధనుర్వాతవ, కోరింత దగ్గు, కంటి సర్ప్ వంటి వాటికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మరియమ్మ, సత్యవతి పాల్గొన్నారు.

పాలకులకు ప్రజల బాధలు పట్టవా?

చీపురుపల్లి: నియోజకవర్గంతో పాటు జిల్లాలో రైతులు, పింఛనార్థులు పడుతున్న బాధలు పాలకులకు పట్టవా అని వైసిపి జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం ప్రశ్నించారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మీసాల వరహాలునాయుడుతో కలిసి ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నప్పటికీ ఆ పార్టీ నాయకులు కలెక్షన్ల పైన పెట్టిన దృష్టి ప్రజల కష్టాలు పైన పెట్టడం లేదని ఆరోపించారు. రైతే దేశానికి వెన్నుముక అంటూ ఎన్నికల సమయంలో ప్రగల్భాలు పలికిన కూటమి నాయకులు ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కష్టాల పైన కనీసం దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. మండలంలో సుమారు 247 మంది వికలాంగుల పింఛన్లు రద్దు చేసి టిడిపి నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఈ సమావేశంలో రామలింగాపురం సొసైటీ మాజీ అధ్యక్షులు బెల్లం త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

చీపురుపల్లి: సినీ నటుడు చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చీపురుపల్లి మెగా అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. బుధవారం స్థానిక వైశ్య వర్తక సంఘ భవనంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 40 మంది యువతీ యువకులు రక్తదానం చేశారు. చిరంజీవి రాష్ట్ర యువజన జిల్లా కార్యదర్శి ఎస్విజి శ్రీనివాసరావు, కింతల మధు, కందుల కృష్ణ, ఎం. రమణల ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. చిరంజీవి 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని గత రెండు రోజులగా చిరంజీవి అభిమాన సంఘం తరపున పలు సేవా కార్యక్రమాలను యువతి యువకులు నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో సత్య రామా డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, కళింగ వైశ్య యువత పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు విసినీగిరి శ్రీనివాసరావు, విజయనగరం మహారాజ హాస్పిటల్ సిబ్బంది వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా నిలవడం బాధ్యత

చీపురుపల్లి: కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడం టిడిపి నాయకుల బాధ్యత అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు అన్నారు. మండలంలో పలు వ్యాధుల బారినపడిన ఏడుగురికి సంబంధించి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి సుమారు రూ.7.16లక్షల చెక్కులను బాధితులకు బుధవారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్‌మల్లిక్‌నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో తమపై నమ్మకం ఉంచి టిడిపికి ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజల కష్ట సుఖాలలో ఉండి వారి బాధలను, సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేయడం తమ నాయకుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, రౌతు నారాయణరావు, ఇజ్జరోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

మెంటాడ: ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీలకు మెంటాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జూనియర్ సబ్ జూనియర్ విభాగంలో ఎంపికయ్యారు. సబ్ జూనియర్ విభాగంలో 9వ తరగతికి చెందిన ఎస్. చంద్రమౌళి, పి.ధనుంజయ, జి.భోగరాజు, 8వ తరగతికి చెందిన టి.అఖిల్ విజయనగరం జిల్లా జట్టుకు ఎంపికైనట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు మురళి తెలిపారు. వీరు ఈనెల 29 నుండి 31 వరకు ప్రకాశం జిల్లా చేవెళ్ళలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని, జూనియర్స్ విభాగంలో ఎస్.చంద్రమౌళి, పి.ధనుంజయ సెప్టెంబరు 8 నుండి10 వరకు అనంతపురంలో జరగనున్న రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, పూర్వ వ్యాయామ ఉపాధ్యాయుడు టి.శ్రీనివాసరావును పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.రఘురాం ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

గుర్ల: ఉన్నత పాఠశాలలో విద్య పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు తిరిగి ఒక చోట సమావేశం కావడం మంచి పరిణామం అని ఎంఇఒ భాను ప్రకాష్ అన్నారు. మండలంలో కెల్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో 2007-08 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు బుధవారం 'పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక'ను బిబిఆర్ రిసార్ట్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ప్రస్తుత మండల విద్యాశాఖాధికారి భానుప్రకాష్ హాజరయై మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్ కార్యాచరణ చూసుకుంటూ, మిత్రులు అందరిని కలుసుకోవడానికి చేసిన ఈ ప్రయత్నం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కెల్ల సురేషు, కర్రోతు అప్పలనాయుడు, చందక జగదీష్, కెల్ల సంతోష్, దాసర రాంబాబు, పాండ్రంకి రామచంద్రరావు, కొంగరపు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థం ఆలయాభివృద్ధికి సహకరించండి

నెల్లిమర్ల: మండలంలోని రామతీర్థం దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనాం రామనారాయణరెడ్డిని కోరారు. బుధవారం ఆమె అమరావతిలో ఆయన్ను కలిసి రామతీర్థం గుడి అభివృద్ధి, మరమ్మతులు చేయడం, నియోజకవర్గంలోని మిగతా అన్ని ఆలయాల సౌకర్యాలు, మౌలిక వసతులు మెరుగుపరచడం, భక్తులకు మరింత సౌలభ్యం కల్పించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

తహశీల్దార్ కార్యాలయ సందర్శన

తెర్లాం: తుపాను వల్ల కురిసిన వర్షాలకు మండలంలో ఎక్కడా ఎలాంటి ప్రమాదం, నష్టం జరగలేదని ఆర్‌డిఒ జెవివి రామ్మోహన్ రావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుపాను వల్ల బొబ్బిలి డివిజన్‌లో ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు. అనంతరం విఆర్వోల సమావేశంలో పాల్గొన్నారు. ఈయనతో తహశీల్దార్ జి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

సోంపురంలో గ్రామసభ

వేపాడ: మండలంలోని సోంపురంలో భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ ఆదేశాల మేరకు పోలవరం కాలువ నిర్మాణంలో భాగంగా అవసరమైన భూ సేకరణకు బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఎస్‌డిసి ఎంఎస్ కళావతి, తహశీల్దార్ జె.రాములమ్మ, డిటి పి.లావణ్య, అధికారులు కే.శ్రీనివాస్, కృష్ణారావు, ఎస్ఒ సిహెచ్ తవిటయ్య పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన డెంకాడ ఎస్ఐ సన్యాసినాయుడు, వేపాడ ఎస్ఐ సుదర్శనరావుకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

అసౌకర్యాలకు 'వసతి'

- బాలుర హాస్టల్లో సమస్యలతో సతమతం
- గదులకు కిటికీలు లేవు.. మరుగుదొడ్లకు తలుపు లేవు

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని కేజీపూడి గ్రామంలో ఉన్న గిరిజన బాలుర వసతిగృహం అసౌకర్యాలకు నిలియంగా మారింది. బాలురు చదువుకోవడానికి నిర్మించిన వసతి గృహంలో సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. రెండు అంతస్తుల్లో పైన ఐదు గదులు నిర్మించగా అందులో మూడు మాత్రమే పనిచేస్తున్నాయి. వాటిలో కూడా సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. కింద ఫ్లోర్‌లో 10 గదులున్నప్పటికీ ఇందులో మూడు గదులను స్టోర్ రూమ్‌లకు వినియోగిస్తున్నారు. మూడు గదులు మాత్రమే వినియోగంలో ఉన్నాయి. మిగతా గదుల్లో సౌకర్యాలు లేక వృథాగగా పడి ఉన్నాయి. వీటిలో సుమారు 150 మంది విద్యార్థులు ఉంటున్నారు. గదులకు ఉన్న కిటికీలకు రెక్కలు లేవు. పైగా ఇరుకు గదుల్లోనే చదువులను వెళ్లబుచ్చుతున్నారు. పిల్లలందరికీ కలిపి 15 మరుగుదొడ్లు ఉన్నప్పటికీ అందులో కేవలం 5 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వాటికి కూడా తలుపులు లేక అవస్థలు పడుతున్నారు. మరుగుదొడ్ల పక్కనే విద్యార్థులు తినగా మిగిలిన ఆహారాన్ని పైకి వేయకుండా నిల్వ ఉంచడం వల్ల దుర్వాసన వెదజల్లుతుందని విద్యార్థులు వాపోతున్నారు.

తలుపులు లేని మరుగుదొడ్డు

జ్వరం వస్తే పట్టించుకోరా?

ఈ వసతి గృహంలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ఎవరూ అందుబాటులో ఉండటం లేదు. పిల్లలక జ్వరం వచ్చినా, జబ్బు వచ్చిన అలా గదిలో పడుకోని ఉండటమే తప్ప వారికి వైద్యం అందించే నాథుడే లేడు. బుధవారం ప్రజాశక్తి పరిశీలించగా ఒక విద్యార్థి జ్వరంతో మంచం పై పడుకొని నిస్సహాయ స్థితిలో కనిపించాడు. వసతి గృహంలో కనీసం వంటమనిషి కూడా అందుబాటులో లేరు. ఆయన రోజు కూలీగా పనిచేయడం వల్ల ఏ పూటకి ఆ పూట వచ్చి వెళ్లిపోతున్నారు. వసతి గృహం వార్డెన్ సురేష్ కూడా అందుబాటులో లేరు. గతంలో ఇదే వసతి గృహంలో 250 మంది విద్యార్థులు ఉండేవారు. వసతి గృహంలో సౌకర్యాలు పూర్తిగా లేకపోవడంతో విద్యార్థులు ప్రవేశాలకు ముందుకు రావడం లేదు. అధికారుల పర్యవేక్షణ కూడా అంతంత మాత్రంగానే ఉండటంతో విద్యార్థులు సౌకర్యాలు లేక మగ్గిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు వసతి గృహంలో అన్ని సౌకర్యాలూ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వసతి గృహంలో జ్వరంతో బాధపడుతున్న విద్యార్థి

నేరాలు ఘోరాలు

దళిత యువకుడుపై దాడి

ప్రజాశక్తి- సంతకవిటి

మండలంలోని పిజిపేటలో దళిత యువకుడు పై అగ్రకులాలు మూకుమ్మడిగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 17 సాయంత్రం పిజెపేట లోని కోళ్ల ఫారం సమీపంలో ఓ షాపు వద్ద ముగ్గురు దళిత యువకులు న్యూడిల్స్ తింటు న్నారు. కోళ్ల ఫారం నుండి విపరీతమైన దుర్వాసన వెదజల్లడంతో కోళ్ల ఫారం యజమానిని దళిత యువకుడు వి.మణికంఠ ప్రశ్నించాడు. దీంతో అగ్రకులానికి చెందిన యజమాని దళిత యువకుడుని కులం పేరుతో దూషించి, దాడి చేశారు. దీంతో ఆ కోళ్ల ఫారం యజమాని మరో 30మంది అగ్రకులాల పెత్తందారులను తీసు కొని వచ్చే సరికి ఆ ముగ్గురు దళిత యువకుల్లో ఇద్దరు బయపడి పారిపోయారు. ఒక యువకుడు మణికంఠను మాత్రం కర్రలతో చితకబాదారు. దీంతో దళిత యువకుడు తీవ్రంగా గాయపడటంతో స్థానిక పిహెచ్‌సిలో చేరి చికిత్స పొందాడు. అనంతరం ఎస్ఐ ఆర్.గోపాల్ రావుకు ఫిర్యాదు చేశాడు. మండ లంలోని ఇప్పటికే మండవకురిటి, పోతు రాజుపేట, తలాడ, బోద్దూరు, పిజే పేటలో దళితులపై దాడులు, వివక్ష నేటికి జరుగు తుండడంతో రాజాం నియోజకవర్గం దళిత సంఘాల జెఎసి నేతలు మండిపడుతున్నారు. తక్షణమే దళిత యువకుడు పై దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత జెఎసి నేతలు, బాధితుడు డిమాండ్ చేశారు.

జూదగాళ్లపై కేసు నమోదు

ప్రజాశక్తి- కంటన్మెంట్

పట్టణంలోని సుద్ధ వీధిలో సంగంరెడ్డి బంగారునాయుడు ఇంట్లో మంగళ వారం రాత్రి జరిగిన పేకాట శిబిరంపై విజయ నగరం రెండో పట్టణ పోలీసులు దాడులు చేశారు. పేకాటాడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.48, 810 నగదును, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. టుటౌన్ ఎస్ఐ ఎస్.కృష్ణమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి- గంట్యాడ

ప్రతి ఒక్కరూ పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పెదమజ్జిపాలెం పిహెచ్‌సి వైద్యులు పల్లవి అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆస్పత్రి వద్ద అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమ కాటు వల్ల మలేరియా డెంగీ, చికెన్‌గున్యా, బోధవ్యాధి ఇతర వ్యాధులు సంభవిస్తాయన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచటం వల్ల దోమలు వృద్ధి తగ్గుతుందని, కాలువల్లో నిల్ల ఉన్న వాడుక నీటిని బయటకు పంపించి బ్లీచింగ్‌ని చల్లి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశీలన చేసి ప్రజలకు ఎటువంటి వ్యాధులు సంభవించకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజ్, పి.హరీష్, ఏఎన్‌ఎం శ్యామసుందరి, ఆశా వర్కర్లు దుర్గాలక్ష్మీ, ఇందిరా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట: ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, హస్పిటల్ సిబ్బంది ర్యాలీగా చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ బి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ దోమల గురించి వ్యాప్తి చెందే వ్యాధుల గురించి వివరించారు. ముఖ్యంగా దోమల వల్ల డెంగీ, మలేరియా, చికెన్‌గునియా, మొదలగు వ్యాధుల వస్తాయన్నారు. ప్రస్తుత సీజన్లో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రత పాటిస్తూ మన ఇల్లు పరిసరాలు చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వేడినీళ్లని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడ: ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

మెంటాడ: ప్రపంచ దోమల దినోత్సవ సందర్భంగా మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం దోమలు నివారణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకప్రియ మాట్లాడుతూ డెంగీ, మలేరియా, చికెన్ గునియా వంటి ప్రాణాంతక వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తాయని ఇంటి వద్ద, పరిసరాల్లోను చిన్నచిన్న నీటి నిల్వాలు ఉన్న దోమల పెరుగుదలకు దారితీస్తాయని ప్రతి ఒక్కరూ పరిశు భ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ సత్యనారాయణ, యుడిసి స్వామి, హెచ్‌వి జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ తాడ్డి మన్మధరావు, సూపర్వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి : ఐద్వా

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్

గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యాలు కల్పించాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు కె.పుణ్యవతి అన్నారు. బుధవారం పిరిడి పిహెచ్‌సిలో కొత్త బట్టివలస గిరిజన గ్రామానికి చెందిన మహిళ సిదరపు గౌరమ్మ డోలి మోతతో పురిటి నొప్పులతో బాధ పడిన నేపథ్యంలో ప్రసవ అనంతరం తల్లి బిడ్డలను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచినా గిరిజన ప్రజానీకానికి తిప్పలు తప్పడం లేదన్నారు. మౌలిక సదుపాయాలకు దూరంగా వీరు బతుకులు వెళ్ళ దీస్తున్నారని అన్నారు. బొబ్బిలి మండలం గోపాల రాయుడుపేట పంచాయతీ కొత్తబట్టివలస గిరిజన గ్రామానికి సంబంధించి మహిళ పురిటినొప్పులతో ఇబ్బంది పడితే ఆ గ్రామానికి సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల నిండు గర్భిణీని డోలిమోతల్లో తీసుకురావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

గిరిజన శాఖ మంత్రికి కూత వేటు దూరంలో, పట్టణాలకి అందుబాటులో ఉన్న గిరిజన గ్రామాలనే ఏమాత్రం పట్టించుకోకుంటుంటే కొండలపై ఉన్న గిరిజనులు, గర్భిణుల పరిస్థితి మరి ఇంకా అధ్వానంగా ఉంటుందని గుర్తు చేశారు. గిరిజనులు ఇన్ని ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. గర్భిణులు, గిరిజన రోగులకు ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యత అని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకోవడం తప్ప చేతల్లో ఏమీ కనిపించడం లేదని, ఈ డోలి మోతలే నిదర్శనం అని అన్నారు.

గిరిజనుల పేరున ప్రభుత్వాలు వేల కోట్లు కాంట్రాక్టులకు వారి అనుకూలమైన వ్యక్తులు చేతుల్లోకి ధారాదత్తం చేస్తున్నారు తప్ప గిరిజనులకు ఎటువంటి న్యాయం చేయడం లేదని ఆమె అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి గిరిజన గ్రామాలకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించి ఇటువంటి డోలిమాతలను నుంచి విముక్తి కల్పించాలని ఆమె ప్రభుత్వాలని కోరారు. లేనియెడల మహిళల్ని గిరిజనలను ఏకం చేసి ఆందోళన చేస్తామని ఆమె అన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

మహాసభలో సిఐటియు పిలుపు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మున్సిపల్ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు ఎ.జగన్ మోహన్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టివి రమణ పిలుపునిచ్చారు. బుధవారం నగర పంచాయతీలో ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నెల్లిమర్ల నగర పంచాయతీ మహాసభ స్థానిక అల్లూరి సీతారామరాజు స్మారక కళ వేదికలో కామ్రేడ్ బాబురావు అధ్యక్షతన నిర్వహించారు. మహాసభకు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.జగన్మోహన్‌రావు, సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీవీ రమణ హాజరై మాట్లాడారు. తమ ప్రాణా లను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. శాశ్వత స్వభావం కలిగిన పనుల్లో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానం రద్దుచేసి అందర్నీ పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు సూచనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెడ చెవిని పెడుతున్నాయని ధ్వజ మెత్తారు. పైగా కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వంతో కుదిరిన ఏ ఒక్క ఒప్పందానికి జీవో ఇవ్వలేదని, రిటైర్మెంట్ అయినా మరణించిన వారి బిడ్డ లకు ఉద్యోగాలు ఇవ్వటం లేదని, ఉద్యోగి అని నమోదు కావడంతో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, ఉద్యోగి అనే పదాన్ని తొలగి ంచాలి లేదా ఉద్యోగులకు ఇచ్చే అన్ని రకాల బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణాల విస్తరణ జనాభా పెరుగు తున్న కార్మికుల సంఖ్య పెరగడం లేదని, ఉన్న కార్మికులపైనే అదనంగా పని భారం పడుతుందన్నారు. నెల్లిమర్ల నగర పంచా యతీలో తుపాకుల రమణమ్మ బొమ్మాలి వెంకట్ మరణించి సంవత్సరాలు గడు స్తున్నా స్థానిక పాలకవర్గం అధికారులు వారి కుటుంబంలో ఉద్యోగం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ సమస్యపై అధికారులు పాలకవర్గం మానవతా దృక్పథంతో తక్షణమే స్పందిం చాలని తెలిపారు. లేనిపక్షంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావలసి వస్తుందని హెచ్చరించారు. అనంతరం 7గురుతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

అభివాదం చేస్తున్న నాయకులు, కార్మికులు

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి - వంగర

గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డిఎల్‌డిఒ) అన్నారు. ఈ మేరకు ఆయన మండలంలోని తలగాం, యమ్.సీతారామ పురం, కొప్పరవలస సచివాలయాలను బుధవారం సందర్శించారు. తలగాంలో ఓహెచ్‌ఎస్‌ఆర్ క్లోరినేషన్, స్వామిత్వ సర్వే పరిశీలించారు. ఎం.సీతారాంపురంలో రికార్డులు తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు సకాలంలో పూర్తి చేయమని ఆదేశించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోమని ఆదేశించారు. వాటర్ టెస్టింగ్‌లు చేయమని, ఫీవర్ సర్వే చేయమని ఆదేశాలు జారీ చేశారు. కొప్పరలో చెత్త నుండి సంపద తయారు కేంద్రంను పరిశీలించి తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా తీసుకోమని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.రఘునాధా చారి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పారిశుధ్యం, త్రాగు నీటికి ప్రాధాన్యత ఇవ్వాలి

నెల్లిమర్ల: గ్రామాల్లో పారిశుధ్యం, సురక్షిత తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని డిఎల్‌పిఒ శిరీషారాణి అన్నారు. బుధవారం ఆమె రామతీర్థం గ్రామాన్ని సందర్శించి పారిశు ధ్యం, తాగునీటి పథకాలు, ఇంటింటి పన్ను వసూళ్లు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, సురక్షిత మంచి నీటికి ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు తాగునీటి పథకాలు శుభ్రం చేయాలని సూచించారు. వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చెత్త సంపద సృష్టి కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ శంకర్ జగన్నాధం, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలు ప్రభుత్వానికి పట్టవా?

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద వేగ నియంత్రణ ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని, విద్యార్థుల ప్రాణాలు మీకు పట్టవా అని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు రమణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న రాష్ట్ర రహదారిపై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రమణ మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఈ పాఠశాల ముందు ఉన్న ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో అనేకమంది ప్రమాదాలకు గురయ్యారని ఈ విషయాన్ని పలు దఫాలుగా ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా సరే విద్యార్థుల ప్రాణాలు ప్రభుత్వానికి పట్టవు అన్నట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు. పాఠశాలకు వచ్చే వాళ్లంతా చిన్న పిల్లలని వీరు పాఠశాలకు వచ్చే క్రమంలో సాయంత్రం పాఠశాల నుంచి తిరిగి వెళ్లే క్రమంలో ఈ రహదారిపై వేగంగా వచ్చే వాహనాలు ఢీకొని అనేకసార్లు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా ఈ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకు ఈరోజు విద్యార్థులతో రోడ్డు మీద ఆందోళన నిర్వహించామని, ఇది ఆరంభం మాత్రమే అని, ప్రభుత్వం స్పందించని ఎడల పెద్ద ఎత్తున పోరాటానికి శ్రీకారం చుడుతామని దీనికి జిల్లా విద్యాశాఖ యంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈ వంశీ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు పింఛను పాట్లు

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్

వికలాంగులకు పింఛన్ పాట్లు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగ పింఛన్లలో అనర్హులను ఏరివేతకు శ్రీకారం చుట్టింది. దానిలో భాగంగా పింఛను తీసుకుంటున్న వికలాంగుల ధృవీకరణ పత్రాలను పరిశీలించి 40 శాతం కంటే తక్కువ అంగవైకల్యం ఉన్న వారికి పింఛను తొలగిస్తున్నట్లు నోటీసులు ఇచ్చింది. ఇలా మండలంలోని 500 పింఛన్లు రద్దు కావడంతో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వికలాంగులు దరఖాస్తులు ఇచ్చేందుకు బారులు తీరారు. దీనిపై ఎంపిడిఒ రవికుమార్‌ను వివరణ కోరగా మండలంలోని 500 పింఛన్లు రద్దు అయ్యాయాయని, వాటిలో 101 మందికి వృద్ధాప్య పింఛన్లుగా బదిలీ చేశామని మిగిలిన 399 మంది పింఛన్లు వివిధ కారణాలతో రద్దు పరుస్తూ ఆయా వ్యక్తులకు నోటీసులు అందజేశామని చెప్పారు. వీరంతా గతంలో పరిశీలించి సదరం ధ్రువీకరణ పత్రాలతో మళ్ళీ ఆయా సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని అర్హులైన వారందరికీ తిరిగి పింఛన్లు పునరుద్ధరణ చేస్తామని చెప్పారు.

వికలాంగుల పింఛన్లకు రి వెరిఫీకేషన్

వేపాడ: వివిధ కారణాలతో తొలగించబడిన వికలాంగుల పింఛనర్లంతా అర్హత పత్రాలతో తిరితి ఎంపిడిఒ కార్యాలయాల్లో, సచివాలయాల్లో అప్‌లోడ్ చేసుకోవాలని ఆదేశాలు రావడంతో బుధవారం వికలాంగులు పరుగులు పెట్టారు. గ్రామ సచివాలయాల్లో వారి ధ్రువపత్రాలను, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జెరాక్సులతో పడిగాపులు కాస్తున్నారు. గతంలో పింఛను ఇచ్చి ఇప్పుడు అర్ధాంతరంగా పింఛను తొలగించడాన్ని వికలాంగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

బొబ్బిలి: దరఖాస్తులు అందిస్తున్న వికలాంగులు

ఎన్నికల హామీలు అమలు చేయకుండా మోసం

ప్రజాశక్తి-బొబ్బిలి

ఎన్నికల హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో బుధవారం బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమిని గెలిపిస్తే సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. నామమాత్రంగా హామీలు అమలు చేసి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు చోడిగంజి రమేష్ నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సావు మురళీ, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కురసాల కన్నబాబుకి పరామర్శ

వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ అనారోగ్యంతో మంగళవారం మరణించడంతో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు కాకినాడలో బుధవారం ఆయన్ను పరామర్శించారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో వైసిపి నాయకులు ఉన్నారు.

రూ.60 లక్షలతో ప్రతిపాదనలు

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని సంకిలి పశువైద్య కేంద్రం పూర్తిగా శిథిలావస్థలో ఉండడంతో మూడు నెలల క్రితం రూ.60 లక్షలతో నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని జిల్లా జెడి, మండల ప్రత్యేక అధికారి కె.రాజ్‌గోపాలరావు తెలిపారు. బుధవారం ఆయన శిథిలావస్థలో ఉన్న సంకిలి పశువైద్య కేంద్రాన్ని పరిశీలించారు. గత 15 ఏళ్లుగా పశు వైద్య కేంద్రం శిథిలం కావడంతో వర్షానికి మందులు తడిచి పాడైపోతున్నాయని, స్లాబ్ నుంచి హెచ్చులూడి సిబ్బందిపై పడి గాయాలకు పాలైన సంఘటనలు ఉన్నాయని టిడిపి నాయకులు, నీటి సంఘం అధ్యక్షులు నారు జనార్దన్ రావు అధికారులకు తెలిపారు. పశువైద్య కేంద్రానికి సుమారు 15 గ్రామాలకు సంబంధించి రైతులు పశు వైద్యం కోసం వస్తున్నారని తెలిపారు. తక్షణమే నూతన భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన జెడి నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

మహారాజశ్రీ విజయనగరం ఫేమలి జడ్జివారి కోర్టులో
IA 399/2025 O.S.42/2014

Between:
Surabattula Venkata Ramarao @ Rambabu
....Plaintiff/Petitioner
And :
Surabattula Sanjeeva Rao and others
.....Defendants/Respondents

Notice to
R-8) Sankabattula Murali, S/o late Satya Rao, Back Side of State Bank of India, Contonment, Duppada Village, Vizianagaram mandal.

పై నెంబరు వ్యాజ్యంలో మీకు పై కోర్టువారి నుండి అనేకసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకోనందున సదరు వ్యాజ్యంలో మీకు నోటీసు నిమిత్తం తే 25-8-2025దీకి వాయిదా వున్నది. సదరు వ్యాజ్యంలో మీకు ఆక్షేపణలున్న ఎడల **తే 25-8-2025దీన ఉదయం 10-30 గంll**లకు పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు వ్యాజ్యం మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
J.Bheemasena Rao
M.Gopinadh
Advocates
Vizianagaram
Cell: 9441053628

IN THE HONOURABLE COURT OF THE MACT CUM SC ST COURT AT VIZIANAGARAM
M.V.O.P 100/2020

Between:
Gudepu Roopa being minor rep.by Her father and natural guardian G.Nagesh
......Petitioner
And:
Remasagar Naik and others
......Respondents
To
R.4. Dasari Rambabu, S/o.late Ramu, Owner of Auto AP 35 X 5984, Door No:8-11-1, Harijana Veedhi, Srungavarapu kota village & Mandal, Vizianagaram District.

NOTICE

Take notice that the petitioner filed the above MOP and the 4th respondent in the above OP and the said matter stands posted to 03-09-2025 for notice to you. If petition you can appear in person or through an advocate and file your objections if any on **03-09-2025 at 10-30 A.M** in the above Court. you got any objection in the above

U.V.RAJESH
Advocate for the Petitioner
D.No.15-1-21, P.B.ROAD,
VIZIANAGARAM

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
45వ వార్షికోత్సవం
వార్షికోత్సవ
ప్రత్యేక అనుబంధం
పార్వతీపురం మన్యం జిల్లా
గురువారం 21-8-2025 24 పేజీలు

ప్రజాశక్తి 45 ఏళ్ల ప్రస్థానం
అప్రతిహత పురోగమనం

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షం చేసి ప్రజాశక్తి సాగిస్తున్న అక్షర సమరానికి 45 ఏళ్లు! స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి, సమతా ప్రపంచపు వెలుగులతో ప్రజాశక్తి ఉజ్వల ప్రస్తానాన్ని సాగిస్తోంది. భూమి కోసం, భుక్తి కోసం, అభ్యున్నతి కోసం తెలుగు ప్రజలు కదలిన ప్రతిసారీ ప్రజాశక్తి వారి గళమైంది. పోరాట పతాక అయ్యింది. వారికి కష్టమొస్తే అండగా నిలిచింది. వారిని కదిలిం చింది.! పాలకులు వికృత పోకడలు పోతే నిలువెత్తు ప్రశ్నయైంది. కుల వివక్షను నిలదీసింది. మహిళల హక్కుల కోసం నినదించింది! కార్పొరేట్ల ఖజానాలు నింపడమే లక్ష్యంగా అమలవుతున్న నయా ఉదార వాద ఆర్థిక విధానాల గుట్టు విప్పతూ.. మతోన్మాదుల, కార్పొరేట్ శక్తుల మధ్య నెలకొన్న రహస్య బంధాన్ని బట్టబయలు చేయడంలో ప్రజాశక్తిది ఎప్పుడూ ముందడుగే! మతోన్మాదంపై రాజీ లేని పోరాటం ప్రజాశక్తిది! విశాఖ ఉక్కు కోసం, విభజన హామీల అమలు కోసం, ప్రత్యేకహోదా సాధన కోసం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం నినదించేది, నిలదీసేది, అక్షర బాణాలు

మిగతా 2లో

ప్రజాశక్తి 45 ఏళ్ల ప్రస్థానం..

అప్రతిహాత పురోగమనం

(మొదటి పేజీ తరువాయి)

సంధించేది ప్రజాశక్తి మాత్రమే! కరేడు నుండి ఇటు శ్రీకాకుళం అటు రాయల సీమ వరకు భూ పందేరాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజల ఏకైక గళం ప్రజాశక్తి! అందుకే... ప్రతి అక్షరం ప్రజల పక్ష మన్నది నినాదం మాత్రమే కాదు. ఆచరణలో సైతం ప్రజాశక్తి అక్షరాల ప్రజల శక్తే!

ప్రజాశక్తి ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న పుచ్చలపల్లి సుందరయ్య : శ్రీకాకుళం ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చౌదరి తేజేశ్వరరావు

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఈ గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 44 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై 2025 ఆగస్టు 1వ తేదీన 45వ వార్షికోత్సవం జరుపుకుంటోంది. పత్రిక ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా పున:ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో 8 కేంద్రాల నుండి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం మున్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది. పత్రిక ప్రస్థానాన్ని సోదాహరణంగా పరిశీలిస్తే...

ప్రజాశక్తి ఉజ్వల పాత్ర

ఏదైనా ఒక ఉద్యమం అది స్వాతంత్ర్య పోరాటం కావచ్చు, విప్లవ కార్యాచరణ కావచ్చు. అలాంటి సమయాలలో ప్రతి దేశంలోనూ పత్రికలు విశిష్ట పాత్రను పోషించాయి. అందుకే వాటి పాత్ర గురించి లెనిన్ ఇలా అన్నారు. ‘ పత్రిక సమిష్టి ఆందోళన కారుడు మాత్రమే కాదు... సమిష్టి ఉద్యమ నిర్మాత కూడా’.

భారతదేశంలో అభ్యుదయ భావాలు- పత్రికలు భారతదేశంలో సోషలిస్టు భావాల్ని ప్రచారం చేయటానికి మొట్టమొదటిగా ‘సోషలిస్టు’ అనే వారపత్రిక 1922 ఆగుస్టు 5న ప్రారంభమైంది. మన స్వాతంత్ర్య ఉద్యమంలో కాన్పూరు కుట్రే కసు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనాన్ని రేకెత్తించింది. సరిగ్గా ఆ కాలంలోనే కమ్యూనిస్టు భావాలు దేశం నలుమూలలకూ వ్యాపించటం ప్రారంభమయింది. సోషలిస్టు భావాల వ్యాప్తికి దేశంలో రహస్యంగా ప్రచురింపబడిన పత్రికలు, పుస్తకాలతో పాటు, ఇంగ్లండ్ నుండి రహస్యంగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పోలీసుల కన్నుగప్పి పత్రికలు, పుస్తకాలు వచ్చేవి. ఈ సారస్వతం యువకులకూ, విద్యార్థులకూ అమృత సమానంగా ఉపకరించేవి. 1934-39 మధ్యకాలంలో మద్రాసు నుండి వెలువడిన ‘న్యూఏజ్’ ఆంగ్ల మాసపత్రిక దక్షిణ భారతదేశంలో, 1937లో పి.సి.జోషి సంపాదకత్వంలో బొంబాయిలో ప్రారంభించబడిన ‘నేషనల్ ఫ్రంట్’ వారపత్రిక కమ్యూనిస్టు ఉద్యమంతోపాటు ప్రజాసంఘాల నిర్మాణానికి కూడా ఎంతగానో తోడ్పడింది.ఆంధ్రలో 1933 తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైంది. అభ్యుదయ భావాలను ప్రచారం చేసేందుకు 1937లో ‘నవశక్తి’ వారపత్రిక ప్రారంభించబడింది.రెండో ప్రపంచయుద్ధం 1939లో ప్రారంభ మైంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రిటన్‌తోపాటు భారతదేశాన్ని కూడా యుద్ధంలోకి దించారు. ఆ కాలంలో బ్రిటిష్ చర్యను విమర్శించిన పత్రికలు క్రూరంగా అణచివేయ బడ్డాయి. ‘నేషనల్ ఫ్రంట్’ వారపత్రికతోపాటు, వివిధ భారతీయ భాషల్లో ముద్రింపబడే పత్రికలన్నీ నిషేధించ బడ్డాయి. తర్వాత వివిధ రాష్ట్రాల మధ్య సంధానకర్తగా, ‘కమ్యూనిస్టు’ పేరుతో ఆంగ్లంలో మాసపత్రిక ప్రచురించ బడింది. ఆకాలంలో ఎన్నో వ్యయప్రయాసల కోర్చి వివిధ భాషల్లో రహస్య పత్రికలు పరిమిత స్థాయిలోనైనా నడిచాయి. ఆంధ్రదేశంలో ‘స్వతంత్ర భారత్’ ఒకటి. జాతీయ, అంతర్జాతీయ మార్పుల దృష్ట్యా 1942లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగింపబడింది. ఆంధ్రలో ప్రజాశక్తి వారపత్రిక వెలువడింది. 1945లో అది దినపత్రికగా ప్రచురించబడింది. 1948-52 మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి తీవ్ర నిర్బంధ విధానానికి గురయింది. కమ్యూనిస్టులు పనిచేసే పత్రికలను కూడా ప్రభుత్వం నిషేధించింది. నిర్బంధ కాలంలో బొంబాయి నుండి గుజరాతీ,
మరాఠీ భాషల్లో ‘మషాల్’ పేరుతో దినపత్రికలు వెలువడ్డాయి. కొన్ని మాసాల తర్వాత అవి నిషేధించబడ్డాయి. తర్వాత 1949-51 మధ్యకాలంలో మరాఠీ భాషలో ‘యుగంతర్’ గుజరాతీ భాషలో ‘జై గుజరాత్’ వారపత్రికలు వెలువడ్డాయి.

1952 తర్వాత :1952 నుండి తిరిగి కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా పనిచేయసాగింది.. దేశవ్యాపితంగా వివిధ భాషల్లో పత్రికలు ప్రారంభించబడ్డాయి. ఆంధ్రాలో ‘ప్రజాశక్తి’ ‘మళయాళంలో దేశాభిమాని’, బెంగాల్‌లో ‘స్వాధీనత’ అలాంటి పత్రికలే.

ఉత్తేజకర స్మృతులు : బొంబాయి నుండి వెలువడే పత్రిక ‘నేషనల్ ఫ్రంట్’ ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే నిషేధింపబడింది. ఆ తర్వాత ‘కమ్యూనిస్టు’ పేరుతో ఆంగ్ల మాసపత్రిక రహస్యంగా ప్రచురించబడింది. పోలీసులు బొంబాయిలో దీనికి పెద్ద ప్రెస్ ఉండేదని భావించేవారు. కానీ ఒక చిన్న ప్రెస్ మాత్రమే ఉండేది. ఆ ప్రెస్ కోసం రెండున్నర సంవత్సరాల కాలం పోలీసులు బొంబాయి నగరమంతా గాలించారు. కానీ ప్రెస్ స్థావరం దొరకలేదు. అలా అడుగడుగునా ఆపదల్ని ఎదుర్కొంటూ ప్రాణసమానంగా ప్రెస్‌ను కాపాడుకోవాల్సి వచ్చేది. ఆ రోజుల్లో బెంగాల్, పంజాబ్, ఆంధ్ర తదితర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది యువకులు కంపోజిటర్స్‌గా ఆ ప్రెస్‌లో పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆంధ్రదేశానికి చెందిన వెంకటేశ్వర రావు అనే కంపోజిటర్ రహస్య ప్రెస్‌లో పనిచేస్తూ మృతి చెందాడు. పత్రికల్లో పనిచేయటానికి, త్యాగాలు చేయటానికి ఎంతోమంది ఉత్సాహపడుతూ ఉండేవారు. ఎడిటర్లు, వర్కర్లు అందరూ పూర్తికాలం అదే పనిగా ఉన్న వారే. అదేవిధంగా వేతనాలలో కూడా వ్యత్యాసాలు ఉండేవి కావు. ప్రతి ఒక్కరికీ రు.25లు వేతనం ఇవ్వబడేది. కుటుంబం ఉన్నవారికి మాత్రం అదనంగా రు.30 లు అలవెన్సు ఇవ్వబడేది. ప్రెస్‌లో పనిచేసేవారిలో పెక్కుమంది బ్రహ్మచారులుగా ఉండేవారు. పని ఒత్తిడిగా ఉండటం వల్ల ఆ రోజుల్లో రెండు షిఫ్ట్‌లు నిర్వహింపబడేవి. అవసరం అయినప్పుడు సిబ్బంది రోజుకు 20 గంటలు పనిచేసేవారు.

ప్రెస్‌పై దాడి - వీరోచిత ప్రతిఘటన : 1945 జనవరిలో బొంబాయిలో కాంగ్రెస్‌వారు జనాన్ని రెచ్చగొట్టి పత్రిక ప్రెస్‌పై దాడి చేయించారు. ప్రెస్‌లోని ప్రతి ఒక్క కార్మికుడూ వీరోచితంగా నిలబడి ప్రతిఘటించారు. దాడిచేసిన మూక వందరెట్లు ఉన్నా కార్మికులు చలించలేదు. తరిమితరిమి కొట్టారు. దాదాపు కార్మికులందరికీ ఆ ప్రతిఘటనలో దెబ్బలు తగిలాయి. అయినా నిలబడి ఎదుర్కొన్నారు. దుండగుల దాడిలో అచ్చుయంత్రం దెబ్బతిన్నది. న్యూస్‌ప్రింట్ కాల్చివేయబడింది. అయినా పత్రిక ఆగిపోలేదు. మరో ప్రెస్‌లో రాత్రింబవళ్లు పనిచేసి రెండు వారాలపాటు పార్టీ పత్రికలు ముద్రింపబడ్డాయి. అటు తర్వాత కూడా కాంగ్రెస్‌వాదులు పెక్కుసార్లు ప్రెస్‌పై దాడిచేశారు. ఒకసారి బాంబు కూడా విసిరారు. 1950లో ప్రజాశక్తి మేనేజర్ నాగులపల్లి కోటేశ్వరరావును అరెస్టుచేసి రాజమండ్రివద్ద కాల్చి చంపారు.

ఆంధ్రలో పత్రికలు : ఆంధ్రలో ప్రచురించబడిన అభ్యుదయ, కమ్యూనిస్టు పత్రికలకు కూడా ఉజ్వల చరిత్ర ఉంది. ఎన్నో నిర్బంధాలు... ఎన్నో ఆటుపోట్లు.. ఎంతో దమనకాండ.. వాటన్నింటినీ త్యాగదీక్షతో.. ఆశయబలంతో ఎదుర్కొని ఇక్కడ కూడా పత్రికలు ప్రచురించాల్సి వచ్చింది. ఉప్పు సత్యాగ్రహం అనంతరం అనేకమంది యువకులు, టెర్రరిస్టు భావాలుగల వారు సోషలిజం వైపుకు ఆకర్షింపబడ్డారు. తత్ఫలితంగా కొన్ని పత్రికలు వామపక్ష రాజకీయాలతోపాటు, సోషలిస్టు భావాలను అవి స్పష్టంగా ప్రచారం చేయనారంభించాయి. 1935 ప్రాంతంలో ‘ప్రభ’ అనే పక్షపత్రిక అతివాద భావాలను, కొంతవరకు సోషలిస్టు భావాలను వ్యాప్తిలోకి తెచ్చింది.

‘నవశక్తి’ : అయితే... సోషలిస్టు పత్రికగా ఆంధ్రదేశంలో మొట్టమొదటిసారిగా ప్రచురింపబడిన పత్రిక ‘నవశక్తి’. 1937, డిసెంబర్ 15న రాజమండ్రి నుండి ఆ తర్వాత విజయవాడ నుండి నడపబడింది. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధంలో ఉంది. కొన్నాళ్లు రాజమండ్రి నుండి నడిచిన నవశక్తి ఆ తర్వాత విజయవాడ నుండి వెలువడింది.

నవశక్తి త్రిపుర కాంగ్రెస్ సంచిక భారత జాతీయోద్యమాన్ని మార్క్సిస్టు దృక్పథంతో సింహావలోకనం చేసింది. అలాగే రష్యన్ సంచిక సోవియట్ విజయాలను వివిధ వ్యాసాలలో వివరించింది. పై రెండు ప్రత్యేక సంచికలు దేశభక్తుల్ని ఎంతగానో ఆకర్షించి, వారు కమ్యూనిజంవైపు మొగ్గటానికి తోడ్పడినాయి. రెండో ప్రపంచయుద్ధం ఆరంభం కాగానే నిర్బంధ విధానం తీవ్రమైంది. దాన్ని ముందుగానే పసికట్టి పత్రికకు సంబంధించిన ప్రెస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ముందే జాగ్రత్తలు తీసుకొని నాయకులతో పాటు సంపాదకులు కూడా అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు.

రహస్య పత్రికగా ‘స్వతంత్ర భారత్’ : 1939-42 మధ్యకాలంలో ‘స్వతంత్ర భారత్’ అనే పత్రిక రహస్యంగా ప్రచురించబడింది. ఆ పత్రిక దగ్గర ఉంటే జైలుశిక్ష పడే రోజులవి. అయినా అనేకమంది ఆ పత్రికను చదివేవారు.

ప్రజాశక్తి వారపత్రిక : 1942 జూన్‌లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడటంతో నాయకులు చాలామంది అజ్ఞాతవాసం నుండి, జైళ్ల నుండి బయటకి వచ్చారు. ఆ స్థితిలో 1942, జూన్ 17న ప్రజాశక్తి వారపత్రికగా అవతరించింది. అధికార రీత్యా కమ్యూనిస్టు పత్రికగా పేర్కొనబడిన మొదటి పత్రిక ప్రజాశక్తి. ఆ విధంగా రెండున్నర ఏళ్లపాటు వారపత్రికగా ప్రజాశక్తి నడిచింది.

దినపత్రికగా ప్రజాశక్తి : కమ్యూనిస్టులు పనిచేసే దినపత్రిక ప్రచు రణకు ప్రభుత్వ అనుమతి పొందాలంటే చాలా కష్టమైన పని. దానికితోడు దినపత్రికకు అవసరమైన సిబ్బందిని, యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవటానికి తగిన వనరులు, డబ్బు కూడా అవసరం. దినపత్రిక నిధికి పిలుపు ఇవ్వగానే సామాన్య ప్రజలు, పార్టీ అభిమానులెందరో విరాళాలందించారు. అభ్యుదయ యువకవులు సంపాదక వర్గంలో పనిచేయటానికి తమ సంసిద్ధత వెల్లడించారు. ప్రఖ్యాత చిత్రకారుడు, కవి, నవలాకారుడు అయిన అడవి బాపిరాజు ఉత్తేజితుడై తనంతతానుగా ప్రజాశక్తి ముఖచిత్రానికి అక్షరాలు రాసి పంపారు. 1945 డిసెంబర్ 3న ప్రజాశక్తి దినపత్రిక తొలి సంచిక విజయవాడ నుంచి వెలువడింది. ఆ విధంగా తెలుగునాట శ్రామికుల వాణిగా, అభ్యుదయ భావాల పతాకంగా ఉంది. ఆధునిక సౌకర్యాలు లేని ఆనాడు, విజయవాడలో దినపత్రిక నడపాలంటే అంత సులువైన పనికాదు. సంపాదకవర్గంలో చేరిన వారెవరికీ దినపత్రికలో అంతకుముందు పనిచేసిన అనుభవం లేదు. దీక్ష, ఉత్సాహమే వారికున్న పెట్టుబడి. వివిధ ప్రజా ఉద్యమాల్లో పనిచేసే కార్యకర్తలే ఎక్కడికక్కడ పత్రికా విలేకరులుగా పనిచేసేవారు.ప్రజలిచ్చిన విరాళాలతో, కాట్రగడ్డ సోదరుల తోడ్పాటుతో మొగల్‌రాజపురంలో ‘ప్రజాశక్తి నగర్’ వెలిసింది. అక్కడే పత్రికలో పనిచేసేవారు కాపురాలుండేవారు. అభిమానులకు ప్రజాశక్తినగర్ యాత్రాస్థలంగా ఉండేది. ఎన్ని ఇబ్బందులెదుర్కోవాల్సి వచ్చినా ప్రజాశక్తి తెలుగు పత్రికా ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని పొందగలిగింది. 1948లో కమ్యూనిస్టు ఉద్యమంపై నిర్బంధకాండ ప్రారంభమైంది. పత్రికా కార్యాలయంపై పలుమార్లు పోలీసుదాడులు జరిగాయి. చివరికి నిర్బంధకాండ తీవ్రతరమైంది. పత్రిక ముద్రణాలయాన్ని, ప్రచురణల్ని, గ్రంథాలను పోలీసులు దాడిచేసి నాశనం చేశారు. ఆ విధంగా 1948 ఏప్రిల్ 22 తేదీలో ప్రజాశక్తి మూతపడ్డది.

రహస్య కాలంలో పత్రికలు : ప్రభుత్వ క్రూర నిర్బంధకాండలో... పాశవిక దాడుల్లో చాలామంది నాయకులు జైళ్లలో మగ్గవలసి వచ్చింది. వేలాదిమంది కాల్చివేయబడ్డారు. చిత్రహింసలకు గురిచేయబడ్డారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీ సందేశాన్ని ప్రజలకు వేర్వేరు రూపాల్లో అందించటానికి కొన్ని పత్రికలు కృషిచేశాయి. జనత, సందేశం, జనవాణి పత్రికలు అలా నడుపబడ్డాయి.

తిరిగి ప్రజాశక్తి ప్రచురణ : 1951 ఆగస్టు నుండి నిర్బంధకాండ కొంతవరకు సడలింది. ప్రధాన నాయకులంతా ఇంకా జైలులోనూ, అజ్ఞాతవాసంలోనూ ఉండగానే 1951 నవంబర్ 21వ తేదీ నుండి ప్రజాశక్తి వారపత్రిగా వెలువడటం ప్రారంభమైంది. 1952 జనరల్ ఎన్నికల సందర్భంగా ద్వైవారపత్రికగా వెలువ డింది.

‘విశాలాంధ్ర’ ప్రారంభం : ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు ముఖ్య నాయకులంతా బహిరంగంగా రావటంతో తిరిగి దినపత్రిక ప్రచురించాలని, ఆంధ్ర రాష్ట్రాన్నే గాక విశాలాంధ్రను కూడా సాధించాలనే లక్ష్యంతో దినపత్రికకు ‘విశాలాంధ్ర’ పేరు పెట్టారు ఆ విధంగా 1952 జూన్ 22న దినపత్రిక అవతరించింది.

మరో మజిలి - జనశక్తి దినపత్రిక : జైలు నుండి నాయకులంతా బయటికి వచ్చిన తర్వాత రానున్న జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జనశక్తిని దినపత్రికగా తీసుకురావాలని నిర్ణయించారు. ఆ విధంగా 1966 సెప్టెంబర్ ఒకటిన జనశక్తి దినపత్రికగా ప్రచురణ ప్రారంభమైంది.

ప్రజాశక్తి పునర్వికాసం : తరువాత1968 జులై 28న ‘ప్రజాశక్తి’ వారపత్రికగా పునరుద్ధరింపబడింది. 13 సంవత్సరాలపాటు ప్రజాశక్తి వారపత్రికగా, ద్వైవారపత్రికగా, ఎన్నికల సందర్భంలో దినపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటి నుండి ప్రజాశక్తి దినపత్రికగా అప్రతిహత పయనం సాగిస్తోంది.

ఆహ్లాదకరంగా అడలి వ్యూ పాయింట్



వైవిధ్య భరితం.. మన్యం

వనరులు పుష్కలం.. దృష్టిసారిస్తే అభివృద్ధి పథం

మూడేళ్ల క్రితం ప్రత్యేక జిల్లాగా రూపుదిద్దుకున్న పార్వతీపురం మన్యం జిల్లాలో అపారమైన వనరులున్నాయి. ఒడిశా రాష్ట్రానికి ముఖద్వారంగా వున్న మన్యం జిల్లా విస్తీర్ణంలో చిన్నదైనా ప్రత్యేకతలెన్నో ఉన్నాయి. ఓవైపు ఎత్తయిన కొండలు, మరోవైపు మైదాన ప్రాంతంలో సారవంతమైన భూములు. ఇంకోవైపు అటవీ సంపద. అరటి, జీడి, పామాయిల్ వంటి వాణిజ్య పంటలు...కొదవలేని వరి తదితర చిరుధాన్యాల సాగు.. జాతిని మేల్కొల్పే కవులు, కళాకారులకు మన్యం నిలయంగా ఉంది. వైవిధ్య భరితమైన సంస్కృతీ సంప్రదాయాలెన్నో... నిత్యం గలగల పారే నదులు, జీవగెడ్డలు... ఇలా చెప్పకుంటూ పోతే మన్యంలో ఎన్నో వనరులు, మరెన్నో ప్రత్యేకతలు. అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగానే మిగిలిపోయింది. జిల్లాలో సహజ సిద్ధమైన జలవనరులు పుష్కలంగా వున్నా పాలకులు వినియోగించుకోలేని దుస్థితి నెలకొంది. సంక్షేమ పథకాల పేరుతో పేదలకు నగదు బదిలీకి ప్రాధాన్యత నిస్తున్న ప్రభుత్వాలు అభివద్ధి పనుల ఊసెత్తడం లేదు. దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పై జిల్లా ప్రజాప్రతినిధులు దృష్టి సారించడం లేదు.

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లాలో వున్న పార్వతీపురం, సాలూరు, కురుపాం, శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ నియోజకవర్గాలు (15 మండలాలు) కలిపి 2022 ఏప్రిల్ 4న పార్వతీపురం మన్యం జిల్లాగా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే. తూర్పు కనుమల్లో నైరుతి నుండి వాయువ్యానికి విస్తరించివున్న మన్యం జిల్లా భౌగోళికంగా రాష్ట్రంలోనే అత్యంత చిన్నది. 3659 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ జిల్లాలో మొత్తం 15మండలాలు, రెండు డివిజన్ కేంద్రాలు, రెండు మున్సిపాల్టీలు, ఒక నగర పంచాయతీ ఉన్నాయి. 483 గ్రామ పంచాయతీలు, 993 గ్రామాలు, 353 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. జిల్లా మొత్తం జనాభా 9.72లక్షలు. గిరిజన జనాభా 2.65లక్షలు (27.26శాతం), ఎస్సీ జనాభా 1.15 లక్షలు (11.83శాతం)గా ఉంది. మన్యం జిల్లా అక్షరాస్యతలో అత్యంత వెనుకబడి 50.9శాతంగా నమోదైంది. గోముఖి, వేగావతి, జంఝావతి, సువర్ణముఖి, నాగావళి నదులు మన్యం జిల్లా మీదుగానే ప్రవహిస్తాయి.

జిల్లాలో సాగునీటి వనరులు

జిల్లాలో భారీ సాగునీటి ప్రాజెక్టు తోటపల్లి పరిధిలో 16,680 హెక్టార్ల భూములు సాగవుతున్నాయి. మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులు ఐదున్నాయి. వీటి ద్వారా 15,976 హెక్టార్ల భూములు సాగులో ఉన్నాయి. చిన్నతరహా సాగునీటి ప్రాజెక్టులు 2915 వున్నాయి. వీటితో 23,501 హెక్టార్ల భూములు సాగులో ఉన్నాయి.16 ఎత్తిపోతల పథకాల ద్వారా 107 హెక్టార్ల భూములు సాగులోకి వచ్చాయి. పదివేలకు పైగా బోరు బావుల ద్వారా 16,250 హెక్టార్ల విస్తీర్ణంలో భూములు సాగవుతున్నాయి.

జిల్లాలో దాదాపు 45 సంవత్సరాలు గా జంఝావతి ప్రాజెక్టు ని పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు.ఇది పూర్తయితే రెండు నియోజకవర్గాల కు చెందిన వేలాది ఎకరాల భూములు సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉంది. ఇది కాక పూర్ణపాడు, లాబేసు వంతెన, గుమ్మడి గెడ్డ, ఆడారు గెడ్డ వనకాబడి గెడ్డ జంపరకోట గెడ్డ, పెద్ద గెడ్డ ఎడమ కాలువ వంటి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపడితే జిల్లా అభివద్ధి పథంలో ముందుకు వెళుతుంది. మధ్యతరహా ప్రాజెక్టు అయిన జంఝావతి నిర్మాణానికి ఒడిశా తో నెలకొన్న వివాదాన్ని సాకు గా చూపించి పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలున్నాయి.

పారిశ్రామిక ప్రగతి శూన్యం

జిల్లాలో పారిశ్రామిక ప్రగతి శూన్యంగా ఉంది. జిల్లా ఏర్పాటైన తర్వాత ఇంతవరకు ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదు. ఆ దిశగా జిల్లా అధికారులు గాని, ప్రజాప్రతినిధులు గాని ప్రయత్నాలు చేస్తున్న దాఖలాలు లేవు. వ్యవసాయ ప్రధానమైన జిల్లా కావడంతో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పితే ఎక్కువ మంది కి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. జీడి, మామిడి, ఫైనాపిల్, పామాయిల్ తోటలు ఎక్కువగా వున్నాయి. వీటికి సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే డిమాండ్ వుంది.మొక్కజొన్న కూడా అధిక విస్తీర్ణంలో సాగవుతోంది.జొన్న ఆధారిత పరిశ్రమలు కూడా నెలకొల్పాలని ప్రజలు కోరుతున్నారు.జీడి ప్రాసెసింగ్ యూనిట్లు ఏజెన్సీ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు. తమ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

జమిందారుల పాలనలో...

క్రీస్తు శకం 16, 17 శతాబ్దాల నాటికి ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతమంతా ఒడిశాలోని జయపురం కేంద్రంగా పాలన ప్రారంభించిన నందాపూరు శిలావంశ రాజులు ఏలుబడిలోకి వెళ్లింది. వారు పరిపాలనా సౌలభ్యం కోసం గిరిజన ప్రాంతంలో చిన్నచిన్న కొండ జమీందారీలను ఏర్పాటు చేసి, వారి ప్రతినిధులుగా గిరిజనులనే జమీందారులుగా నియమించి పాలన సాగించారు. వీరి నుంచి కప్పం కట్టించుకొనే వారు. అందులోభాగంగా ఏర్పాటైనవే ఆండ్ర, పాచిపెంట, కురుపాం, సంగంవలస, సాలూరు, మేరంగి, పార్వతీపురం, మక్కువ, పాలకొండ జమీందారీ కోటలు.

దోపిడీ దారులకు వ్యతిరేకంగా గిరిజన రైతాంగ పోరాటం

పార్వతీపురం మన్యం జిల్లాలో ఎక్కువ భూభాగంలో అడవులు ఆవరించి ఉన్నాయి. ఇక్కడి గిరిజనుల దోపిడీకి వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటం దాదాపు ఈ ప్రాంతంలోనే సాగింది. దీంతోపాటు సాలూరు జమిందారుల ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం పీడిత ప్రజానీకానికి ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రముఖ సంగీత విద్వాంసుడు సాలూరి రాజేశ్వరరావు, హరికథ పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు వంటి ఎంతో మంది ప్రముఖులు ఈ జిల్లాకు చెందినవారే. ఈ జిల్లాలో ఎక్కువ మంది గిరిజనులు మాట్లాడే సవర భాషకు గిడుగు రామ్మూర్తి పంతులు ప్రత్యేక లిపి తయారు చేశారు.

గిరిజన సంస్కృతీ, సంప్రదాయాలు

విశాలమైన అటవీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనుల ఆహారపు అలవాట్లు, సంస్కృతి, సంప్రదాయాలు ప్రత్యేకంగా ఉంటాయి. జిల్లా గిరిజనులు మైదాన, ఏజెన్సీ, సంచార గిరిజనులుగా గుర్తించబడ్డారు. ఏజెన్సీ గిరిజనుల సంస్కృతి, భాష, కట్టుబొట్టు, ఆచార వ్యవహారాలు, అలవాట్లు జీవన విధానం, సామాజిక ఆర్థిక పరిస్థితులు తదితర అనేక విషయాల్లో కొన్ని తారతమ్యాలు ఉన్నాయి. ప్రధానంగా సవర, జాతాపు, గదబ, కొండదొర జాతులు ఉన్నాయి. ఎవరి సొంత భాషలు వారికున్నా అన్ని తెగలవారికి ఇంచుమించు తెలుగు భాష వచ్చు. సవరలు తెలుగు మాట్లాడటంలో ఇబ్బంది పడతారు. జాతాపులు 'కువి' భాష, సవరలు సవర భాష, గదబలు గదబ భాష, ఎరుకలు ఎరుకలి భాష మాట్లాడుతారు. ఒక సవర భాష తప్ప మిగిలిన భాషలకు లిపి లేదు. ప్రముఖ సాహితీవేత్త గిడుగు రామ్మూర్తి పంతులు కృషి వల్ల సవర లిపి ఏర్పడింది. నిఘంటువులూ సమకూర్చారు. ఒడిశా సరిహద్దు ప్రాంతంలోనున్న గిరిజనులు ఒరియా భాష మిశ్రమంతో మాట్లాడుతారు.

పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులు

అడవి నుంచి కట్టెలు తెచ్చుకుంటున్న గిరిజన మహిళలు

వ్యవసాయ ప్రధానమైన జిల్లా

జిల్లా వ్యవసాయ ప్రధానమైనది కావడంతో అందుబాటులో ఉన్న జలవనరులను వినియోగంలోకి తీసుకొస్తే ప్రగతిపథంలో పరుగెత్తే అవకాశం ఉంది. జిల్లాలో 70 శాతం మంది వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు అధికంగా వున్నారు. వరి,ప్రత్తి, మొక్కజొన్న, చిరుధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా పండిస్తున్నారు. జిల్లాలో మొత్తం భూములు 3.2లక్షల ఎకరాలు ఉంది. పంటలు పండించే భూములు 2.2లక్షల ఎకరాలు.1.75లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు.14వేల ఎకరాల్లో పత్తి,15వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు.జిల్లాలో 1.44లక్ళల మంది రైతులు,8500 కౌలు రైతులు వున్నారు. విజయనగరం జిల్లా కన్నా ముందుగానే ఖరీఫ్ పంటలు సాగవుతాయి. ముఖ్యంగా వరి పుష్కలంగా పండుతోంది. నమ్మకమైన దిగుబుడులకూ కొదవలేదు. అయితే పండిన ధాన్యాన్ని సకాలంలో సేకరించి, నగదు అందించడంలో ప్రభుత్వంలోపం కొనసాగుతోంది.


ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే
శుభాకాంక్షలు
నెమలిపిట్ట కళ్యాణ్
వైసిపి మండల యువజన నాయకులు,
కొత్తవలస, సాలూరు మండలం
నెమలిపిట్ట ధర్మావతి
సర్పంచ్, కొత్తవలస పంచాయతీ,
సాలూరు మండలం

45వ ప్రజాశక్తి వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
డి.వెంకటరమణ
ఇరిగేషన్, ఎఇఇ
మరియు సిబ్బంది
వీరఘట్టం మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం నిరంతరం
అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
జి.రామగోవింద
ప్రధానోపాధ్యాయులు
ఎం.అనిత
డిప్యూటీ వార్డెన్
గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల
ఉలిపిరి - కొమరాడ మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గిరిజన సంక్షేమ పోస్టు మెట్రిక్ (గర్ల్స్) కళాశాల వసతి గృహం
చాకలిబెలగాం - పార్వతీపురం
శ్రీమతి బి. రాజేశ్వరి
హెచ్‌డబ్ల్యుఒ

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి
పాటుపడుతూ ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో
45వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
జాడ శ్రీధర్
తెలుగు యువత మండల నాయకులు
తంపటాపల్లి, పాలకొండ మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శ్రీమతి బోను గౌరీశ్వరి
మున్సిపల్ ఛైర్‌పర్సన్
శ్రీమతి కొండపల్లి రుక్మిణి
మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్
శ్రీ యిండుపూరి గున్నేశ్వరరావు
రెండవ వైస్ ఛైర్మన్
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025
వెంకట నారాయణరావు
టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్
టౌన్ ప్లానింగ్ విభాగం - పురపాలక సంఘం - పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం
అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జి.రవితేజ, B.Tech
నీటి సంఘం ఉపాధ్యక్షులు,
గోపాలపురం
గండి రామినాయుడు
ల్యాండ్‌లార్డ్,
టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, పాలకొండ,
తూర్పు కాపు రాష్ట్ర డైరెక్టర్

45 ANNIVERSARY
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శ్రీమతి బోను గౌరీశ్వరి
మున్సిపల్ ఛైర్‌పర్సన్
శ్రీమతి కొండపల్లి రుక్మిణి
మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్
శ్రీ యిండుపూరి గున్నేశ్వరరావు
రెండవ వైస్ ఛైర్మన్
అక్షర సత్యాలతో...
అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా,
ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా
ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అప్పారావు
ఎఇ
ఎన్.సన్యాసిరావు
ఎఇ
జి.శ్రీనివాసరాజు
ఇంచార్జ్ కమిషనర్
మరియు సిబ్బంది - ఇంజినీరింగ్ విభాగం పురపాలక సంఘం - పార్వతీపురం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా గొంతుకకు దగ్గరగా, పేద ప్రజల పక్షపాతిగా ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో అక్షర సమరం సాగిస్తూ 44 వసంతాలు పూర్తి చేసుకొని
45వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక ప్రజలకు
మరింత దగ్గర కావాలని ఆశిస్తూ.. శుభాకాంక్షలతో..
నరసింహమూర్తి, ఎస్.ఐ
పి.రామకృష్ణ
సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్
మరియు సిబ్బంది
సాలూరు రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరంచేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
ఎ.చినబాబు
డివిజనల్ అకౌంటెంట్
బి. సంధ్యారాణి
డివిజనల్ మేనేజర్
దాసరి కృష్ణ
సీతంపేట జిసిసి మేనేజర్
గొర్లె నరసింహులు
పాతపట్నం జిసిసి మేనేజర్
మరియు సిబ్బంది - గిరిజన సహకార సంస్థ
సీతంపేట, పార్వతీపురం మన్యం జిల్లా

అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎన్.సూర్యనారాయణ
EOPRD
మరియు సిబ్బంది - మండల ప్రజాపరిషత్ కార్యాలయం
మక్కువ మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డి. శ్రీకన్య, తహశీల్దార్
వి.విజయ గణేష్‌బాబు
ఆర్ఐ
మరియు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది
సీతంపేట, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బి.శ్రీరామ్మూర్తి
ప్రధానోపాధ్యాయులు
పి.సతీష్‌కుమార్
హెచ్‌డబ్ల్యూ
మరియు సిబ్బంది, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల
పద్మాపురం, పాచిపెంట మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎల్.అప్పారావు
సూపరింటెండెంట్
ఎం.అన్నదొర
డిప్యూటీ డైరెక్టర్
మరియు ATWOలు, సిబ్బంది - గిరిజన సంక్షేమ శాఖ
ఐటిడిఎ, సీతంపేట, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా|| బి.శ్రీనివాసరావు
సూపరింటెండెంట్
మరియు సిబ్బంది
ఏరియా ఆసుపత్రి
ఐటిడిఎ, సీతంపేట, పార్వతీపురం మన్యం జిల్లా

కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సిహెచ్. ప్రసాద్
వ్యవసాయాధికారి, జి.ఎల్.పురం
మరియు సిబ్బంది - వ్యవసాయశాఖ
గుమ్మలక్ష్మీపురం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
ఎ.సింహాచలం
ఎఇ
సిహెచ్.రామకృష్ణ
వర్క్ ఇన్‌స్పెక్టర్
కె.పైడితల్లి
వర్క్ ఇన్‌స్పెక్టర్
ఎస్.మురళి
డిసిఓ
గృహ నిర్మాణ శాఖ - మక్కువ మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
జి.అచ్చయ్యమ్మ
ఎఇ, హౌసింగ్, కురుపాం
ఎస్.రాజేష్
వర్క్ ఇన్‌స్పెక్టర్
జి.సుధీర్‌కుమార్
డిఇఓ
మరియు సిబ్బంది, గృహనిర్మాణ శాఖ,
కురుపాం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
పి.శ్రీనివాసరావు
సిఐ
సిహెచ్.చంద్రకాంత్
ఎస్ఐ
జె.రాజశేఖర్
ఎస్ఐ
ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ - కురుపాం, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రత్యేక దృష్టి పెడితేనే గిరిజన వర్సిటీ నిర్మాణం

చాలీచాలని వసతులతో సాగుతున్న చదువులు ● పాలకులు మనసు పెట్టాలంటున్న ప్రజానీకం, విద్యార్థులు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా 2014లో జిల్లాకు మంజూరు చేసిన గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణం పూర్తి చేయకుండా రకరకాల సాకులతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నెట్టుకొచ్చింది. జిల్లాలోని భవన నిర్మాణ సముదాయంపై పాలకులు, అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాల్సివుంది. లేదంటే విద్యార్థుల అవస్థలు, ఇబ్బందులు తప్పవు. ప్రస్తుతం చాలీ చాలని గదులు, వసతులతో విద్యాలయం నడుస్తోంది.

2019 వర్సిటీ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినప్పటికీ శాశ్వత భవనంగానీ, వర్సిటీ స్థాయికి తగ్గట్టు కోర్సులుగానీ, ఉన్న కోర్సులకు తగినంత అధ్యాపకులనుగానీ నియమించలేదు. ఈనేపథ్యంలో విజయనగరం మెడికల్ కళాశాలకు సమీపంలోని ఎయుకు చెందిన భవనంలో 120 అడ్మిషన్లతో అప్పట్లో తరగతులు ప్రారంభమయ్యాయి. సుమారు 500 మంది విద్యార్థులు ఉన్నారు. తగినంతగా తరగతి గదులు లేవు. దీంతో, వరండాలను సైతం తరగతి గదులుగా మార్చారు. కంటైనర్లలో లేబొరేటరీలు ఏర్పాటు చేశారు. అధునాతన పరికరాలు ఉన్నా వాటిని వినియోగంలోకి తేలేని పరిస్థితి దాపురిస్తోందని అధ్యాపక బృందం ఆవేదన వ్యక్తం చేస్తోంది. విలువైన పుస్తకాలు ఉన్నా ప్రత్యేకించి లైబ్రరీ లేదు. విద్యార్థుల ఆటపాటలకు స్థలం, వ్యాయామశాల కూడా కరువే. వర్సిటీలో ప్రస్తుతం ఎంఎ ఇంగ్లీష్, ఎంఎ సోషియాలజీ, ఎంఎ ట్రైబల్ స్టూడెంట్స్, ఎంఎస్సీ బయోటెక్నాలజీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ, మాస్టర్ ఆఫ్ జర్నలిజం, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ వంటి ఎనిమిది పోస్టుగ్రాడ్యూట్ కోర్సులతోపాటు మరో ఆరు అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు ఉన్నాయి. సాధారణంగా ప్రతి పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుకు తక్కువలో తక్కువగా ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, నాలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు చొప్పున ఏడుగురు ఉండాలి. ఈలెక్కన వర్సిటీలో మొత్తం ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి 98మంది అధ్యాపకులు అవసరమవుతారు. కానీ, కేవలం 18మంది మాత్రమే పర్మినెంట్ అధ్యాపకులు ఉన్నారు. మిగిలిన 80మంది గెస్ట్ లెక్చరర్లను నియమించారు. వీరిలో 30మంది మాత్రమే నేరుగా తరగతి గదుల్లో చదువులు బోధిస్తున్నారు. మిగిలిన 50మంది దూరదృశ్య తరగతులు నిర్వహిస్తున్నారు. పోస్టుల భర్తీకి కేంద్ర విద్యాశాఖ మీనమేషాలు లెక్కిస్తోంది. ఈనేపథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక నాయకులు ఈ నిర్మాణ పనులను పలుమార్లు పరిశీలించి, వేగవంతం చేయాలనిగా స్థానిక విసితోపాటు నాయకులు, జిల్లా అధికారులను కలిసి విన్నవిస్తునే ఉన్నారు.

నిర్మాణంలో ఉన్న బాలుర వసతిగృహ భవనం (ఫైల్)

ఇదీ శాశ్వత నిర్మాణాలకు నిధుల పరిస్థితి

2019 సాధారణ ఎన్నికలకు ముందు కొత్తవలస మండలం రెల్లి రెవెన్యూ పరిధిలో 526 ఎకరాల్లో వర్సిటీ కోసం కేటాయించారు. హడావుడిగా ప్రహరీ గోడల నిర్మాణం కూడా చేపట్టినప్పటికీ, 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల సరిహద్దులోని మెంటాడ మండలం చినమేడపల్లి రెవెన్యూ పరిధిలోకి మార్చుచేసింది. ఇందుకోసం 561.88 ఎకరాలను భూమి సేకరించి 2023 ఏడాది ఆగస్టు 25న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రెండోసారి శంకుస్థాపన చేశాయి. వర్సిటీ నిర్మాణానికి రూ.834కోట్లు కేటాయించినట్టు శంకుస్థాపనకు వచ్చిన అప్పటి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, అప్పటి కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ప్రకటించారు. 2027నాటికి ఈ పనులు పూర్తిచేసేందుకు మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ అండర్‌లోని మెకాన్ ఇండియా కంపెనీ ఒప్పందం కుదుర్చుకుని పనులు చేపట్టింది. రూ.305కోట్ల వ్యయంతో ఫేజ్ -1 పనులు .చేపట్టారు. ఇప్పటి వరకు కొన్ని భవనాలు మాత్రమే మొదటి ఫ్లోర్ పూర్తయ్యాయి. అటు కేంద్ర నిర్లక్ష్యానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్దగా పట్టించుకోకపోవడమే ఇందుకు కారణం. ఇప్పటికైనా దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

గిరిజన యూనివర్సిటీ తాత్కాలిక భవనం వద్ద ఏర్పాటు చేసిన కంటైనరు తరగతి గదులు

జిల్లాలో అభివృద్ధి శూన్యం

● రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తే మన్యం సస్యశ్యామలం ● సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు

ప్రజాశక్తి - పార్వతీపురం

మన్యం జిల్లా ఏర్పడి మూడున్నర ఏళ్లు దాటిందని, రెండు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారినా కానీ జిల్లాలో అభివృద్ధి మాత్రం ఎక్కడా కనిపించడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు అన్నారు. గతంలో వైసిపి, ఇప్పుడు టిడిపి ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధి పనులంటూ ఏమీ లేవని అన్నారు. 'ప్రజాశక్తి' 45వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

జిల్లా వ్యవసాయ ప్రధానమైన ప్రాంతం. పుష్కలమైన సాగునీటి వనరులు ఉన్నాయి. వాటిని వినియోగంలోకి తీసుకొస్తే జిల్లా సస్యశ్యామలమవుతుంది. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి బనకచర్ల ప్రాజెక్టును రూ.80వేల కోట్లతో నిర్మించాలని యోచిస్తోంది. దీనివల్ల పెద్దగా ప్రయోజనం లేదని నిపుణులు చెబుతున్నారు. అదే రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తే మన్యం జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయి. జంఝావతి, గుమ్మిడి గెడ్డ, ఆడారు గెడ్డ, వనకాబడి గెడ్డ, జంపరకోటగెడ్డ, ప్రాజెక్టులను నిర్మిస్తే వేలాది ఎకరాల భూములు సాగులోకి వస్తాయి. ఇవి కాక ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చెక్ డ్యాం లు, రిజర్వాయర్లు నిర్మిస్తే గిరిజన ప్రాంతాల్లో గిరిజన రైతుల తలరాతలు మార్చొచ్చు. తోటపల్లి ఆయకట్టు

చివరి భూములకు సాగునీరందడం లేదు. సుమారు 40వేల ఎకరాలకు సాగునీరు దరిచేరని పరిస్థితి నెలకొంది. పెద్దగెడ్డ ఎడమ కాలువ నిర్మాణం చేపట్టకపోవడంతో సెంటు భూమికి కూడా నీరందని పరిస్థితి. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటింది. జిల్లా ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యేలు, మంత్రి కనీసం నోరు మెదపడం లేదు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచకపోవడంతో ఎక్కడివక్కడే సమస్యలు ఉన్నాయి. వెనుకబడిన జిల్లాలో ఎస్సీ, ఎస్టీ బిసిలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఒక పీజీ కళాశాల లేదు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన మెడికల్ కాలేజీని ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసింది. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల్లేవు. వసతిగృహాల్లో విద్యార్థుల మరణాల నియంత్రణపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదు. వసతి గృహాల్లో సిబ్బంది కూడా లేని పరిస్థితి ఏర్పడింది. కురుపాంలో నిర్మించిన గిరిజన ఇంజనీరింగ్ కళాశాల ఎప్పటికి పూర్తవుతుందో తెలియదు. జిల్లా వ్యాప్తంగా రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఏజెన్సీ గ్రామాల్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. గిరిశిఖర గ్రామాల్లో డోలీమోతల్లోనే గిరిజనులు దిగాల్సిన పరిస్థితి నెలకొంది. ఏజెన్సీ ప్రాంతంలో డిప్యూటీ సిఎం పవన్ పర్యటించిన తర్వాత కూడా అభివృద్ధిలో పెద్దగా మార్పు లేదు. జిల్లా కేంద్రం, పార్వతీపురం మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పాలకులు పరిష్కరించడం లేదు. వారానికి ఒకరోజు తాగునీరు సరఫరా జరుగుతోంది. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. డబ్బులు చెల్లించిన లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు పంపిణీ చేయాలి. ఈ ఏడాది జిల్లాలో ఉపాధి హామీ చట్టం కింద పని చేసిన కూలీలకు వందరోజుల పని కల్పించడం లేదు. కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి. ప్రధాన సమస్యలపై జిల్లా అధికారులు దృష్టి సారించాలి.

రోగాల పట్ల అప్రమత్తం

● ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి
● ఆర్‌బిఎస్‌కె ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ టి.జగన్‌మోహన్‌రావు

ప్రజాశక్తి- పార్వతీపురం

మన్యం జిల్లా ప్రజలు రోగాల బారిన పడకుండా ఆర్‌బిఎస్‌కె, ఎన్‌సిడి ప్రోగ్రాం కార్యక్రమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని ఎన్‌సిడి ప్రోగ్రాం జిల్లా అధికారి టి.జగన్మోహ నరావు తెలిపారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే....

రాష్ట్రీయ బాల స్వస్థ్య (ఆర్‌బిఎస్‌కె), అసంక్రమణ వ్యాధులు (ఎన్సీడీ) కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ, స్కూల్ విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. పుట్టుక, ఎదుగుదలలో లోపాలు, వ్యాధులను గుర్తిస్తున్నాం. డిఇఐసిలో మందులు, చికిత్స ద్వారా ఆరోగ్యకరమైన పౌరులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు ముమ్మరంగా చేస్తున్నాం. ఎన్‌సిడి ప్రోగ్రాం 3.0లో దీర్ఘకాలిక వ్యాధులైన బిపి, షుగర్, కేన్సర్, గుండె సంబంధిత వ్యాధులను గుర్తించి వీరికి ప్రత్యేకంగా ఆరోగ్య కేంద్రాల్లో వైద్య చికిత్సలు అందిస్తున్నాం. వైద్యారోగ్యశాఖ త్వరలో అమలు చేయనున్న ఎన్‌సిడి 4.0 ప్రోగ్రాంకు సంబంధించి రాష్ట్ర, జిల్లా స్థాయి శిక్షణా కార్య క్రమాలు నిర్వహించాం. కేన్సర్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి స్క్రీనింగ్ విధానం మరింతగా బలోపేతం చేయనున్నాం. తద్వారా ప్రాథమిక స్థాయిలోనే కేన్సర్ సోకిన రోగులను గుర్తించి వైద్య చికిత్సలు అందించనున్నాం. ఈ కార్యక్రమం ద్వారా కేన్సర్ అంటే భయపడే రోగులు ఇప్పుడు ఎటువంటి ఆందోళన చెందకుండా సునాయాసంగా కేన్సర్ నుంచి బాధితులు బయటపడగలుగుతున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజారోగ్య లక్ష్యంగా కృషి చేస్తున్నాం. జిల్లా ఏర్పడిన తర్వాత డిఐఒ, డిఎంఒ, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ బాధ్యతలు చేపట్టి జిల్లా ప్రజలకు సేవలు కూడా చేసే అవకాశం కలగడం సంతోషాన్నిచ్చింది. జిల్లాలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర నోడల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపడుతూ గ్రీవెన్స్ హెల్త్ నోడల్ ఆఫీసర్‌గా కూడా పనిచేస్తూ జిల్లా ప్రజలకు సర్వీసులు అందించడం సంతృప్తినిస్తోంది.

సాహిత్యకారుల ఖిల్లా..మన్యం జిల్లా

- ఎనలేని సాహితీ సేద్యం చేస్తున్న ఉత్తరాంధ్ర కవులు
- రచనలతో సమాజాన్ని మేల్కొపుతున్న సాహితీవేత్తలు

పార్వతీపురం మన్యం జిల్లా సాహిత్య కారుల ఖిల్లాగా భాసిల్లుతోంది. ఉమ్మడి విజయనగరం జిల్లాలోనూ పార్వతీపురం ప్రాంత సాహితీవేత్తలు తనదైన ముద్ర వేసుకుంటున్నారు. ఎందరో కవులు, రచయితలు, సాహితీకారులకు, అభ్యుదయ వాదులకు ఈ ప్రాంతం నిలయంగా నిలుస్తోంది.

పార్వతీపురం ఒక తెలుగు సాహిత్యానికి, సారస్వతానికి సారవంతమైన నేల..ఇక్కడ పుట్టిన ప్రతి అక్షరమూ సారవంతమైనదే. ఇచట సాహిత్య కవులు, కథారచయితలు చేసే సాహిత్య వ్యవసాయం శ్లాఘనీయమైనదని గత శతాబ్ద కాలంలో ఇక్కడి నుండి వెలువడిన సాహిత్యమే తార్కాణం. 'ఇచట పుట్టిన చిగురు కొమ్మైన చేవ' అనడంలో సందేహం లేదు. ఎప్పుడో కురుపాం సంస్థానంలో ఆస్థాన పండితులు నడిమింటి సర్వమంగళ శాస్త్రి ఈ పార్వతీపురం నేలను తన పాండిత్యం, సాహిత్యంతో ఉర్రూతలూగించిన వారే. బహుశా ఆ పాండిత్య ప్రతిభా సంపత్తినే గౌరవించి కురుపాం రాజులు ఇచ్చినదే నాగూరు అగ్రహారం. ఇప్పటికీ సంస్కృతం అభ్యసించే విద్యార్థులు తొలిగా నేర్వాల్సిన గ్రంథం'శబ్దమ్జరి' నడిమింటి వారిదే కావడం మన నేలకు గర్వకారణం. తొలి తెలుగు ఆధునిక కథానికలుగా చెప్పబడే ఏడు కథల్లో ఒక కథ 'లలిత' ఇక్కడి నుండే ప్రచురించ బడిందంటే ఎవరూ ఆశ్చర్యపోనక్కర్లేదు. ఆ కథను రచించిన కథకుడు ఆచంట సాంఖ్యాయనశర్మ ఈ నేలవాడే. చినమేరంగి సంస్థానంలో ఎస్టేట్ మేనేజర్. ఉద్యోగం అక్కడయినా వారి నివాసం పార్వతీపురం లోనే. వారి తాతగారి ఊరు ఇక్కడికి దగ్గర్లోని కిచ్చాడ గ్రామమని గుర్తు. 'ప్రసన్న కుసుమాయుధం' గ్రంధకర్త, అనేక కథలు కూడా రచించి కథారచయితగా ప్రఖ్యాతుడైన వాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యుడు అయిన ఎస్‌వి జోగారావు పార్వతీపురం వారే. దేవులపల్లి కృష్ణశాస్త్రి 'కృష్ణపక్షం' గ్రంథానికి ఎదురుగా శుక్లపక్షం అనే శుక్లనష్టం అంటూ వెక్కిరించిన పండితుడు అనంతపంతుల రామలింగస్వామి ఇక్కడి వాడే. 'లతిక' పేరుతో ప్రసిద్ధులు రాళ్లపల్లి గౌరీపతి శాస్త్రి, పంతుల సీతాపతి, శిష్టా హరగోపాలరావు, సముద్రాల సత్యనారాయణ, పంతుల జోగారావు, వి.వి.బి.రామారావు వంటి కథకులు తమ కలం బలంతో కథకు కండపుష్టిని కలిగించి ఈ నేలను సుసంపన్నం చేసినవారే.

'ఆగండి కొంచెం ఆలోచించండి' 'పావలా', 'లాభం' వంటి నాటికలు, 'సీతారామయ్య గారి మనవరాలు', 'సీతమ్మవాకిట్లో సిరిమల్లెచెట్టు' వంటి ఎన్నో సినిమాలకు మాటలు రాసిన ప్రసిద్ధుడు, భారతీరాజా వంటి ప్రముఖ దర్శక దిగ్గజానికి ఇష్టుడు అయిన 'గణేశ్ పాత్రో' , 'భూమి భాగోతం' తో వ్యవస్థలో పెను మార్పుకు కారణమైన 'వంగపండు ప్రసాదరావు', ,'కొండగాలి', 'అడివంటుకుంది' వంటి రచనలతో గిరిజన జీవన చిత్రాన్ని సాహితీలోకానికి అందించిన భూషణం పుట్టిన ఊరు అప్పటి తాలూకా, ఇప్పటి జిల్లా పార్వతీపురం లోనిదే. ఈ సృజనకారులందరూ పార్వతీపురం ప్రాంతం వారు కావడం గర్వకారణమే. ఇంకా ఇక్కడ నేనుదహరించని ఎందరో సాహితీ వేత్తలుండే వుంటారు.

ఇది గతం......

ఇక వర్తమానంకి వస్తే

ఈ నేలలో సాహితీసేద్యం చేస్తూ కథ, కవిత్వం, పాట, పద్యం, నాటకం వంటి ప్రక్రియల్లో తమదైన ముద్రవేస్తూ పార్వతీపురం ప్రత్యేకతను నిలబెట్టే సాహితీమూర్తులు ఎందరో , వారి వారి పరిధుల్లో రచనలు చేస్తూ సమాజ రుణం తీర్చుకుంటున్నారు.

'సాహిత్యం సామాజిక ప్రయోజనం కోసమే' అంటారు కథకుల గురువు కాళీపట్నం రామారావు మాష్టారు. 'సాహితీ సృజన చేయడమంటే సామాజిక రుణం తీర్చుకోవడమే' అని వారి భావన. ఆ మాటను అక్షరాలా పాటిస్తున్న రచయితలు పార్వతీపురం కీర్తికి మరింత అదనపు చేర్పు. ఈ తరం రచయితలలో సీనియర్ కథకులు, 'ముళ్ళు' కథా సంకలనంతోను, 'సంకెళ్ళు' చతుర నవలతోను తనదైన ప్రత్యేకత కలిగిన రచయిత పి.వి.బి. శ్రీరామమూర్తి, గడ్డిపువ్వు, (కవితాసంపుటి) 'పందిరి రాటలు', 'తప్పు' వంటి గుర్తుంచుకోదగ్గ కథలు రాసిన'ఆప్త చైతన్య'అనే కలం పేరున్న దొడ్లంకి వెంకట్రావు, జియోలక్ష్మణ్, బి.వి. ప్రసాద్ వంటి కథకులు పార్వతీపురం రచయితలని గొప్పగా చెప్పుకో వచ్చు. 'బహుళ' నవలతో బహుళప్రాచుర్యాన్ని పొందిన, కళింగాంధ్ర జనజీవితాన్ని కథల్లో, నవలల్లో అద్భుతంగా చిత్రిస్తూ ఎన్నో గొప్ప పురస్కారాలు పొందిన అట్టాడ అప్పలనాయుడు ఇప్పుడుండేది శ్రీకాకుళమే అయినా ఆయన పుట్టింది గుమడ గ్రామం, చదివింది పార్వతీపురం. ఈ తరం రచయిత లకు మార్గదర్శకుడు అని చెప్పాలి. ఇప్పుడీ మాటలు రాస్తున్న గంటేడ గౌరీ నాయుడు అనబడే ఈ వ్యాసకర్త కూడా పిడికెడో, దోసెడో కథలు, కవిత్వం (ఏటిపాట, ఒకరాత్రి రెండుస్వప్నాలు మొదలగు), రాసిన వాడే. 'భూమిని మాట్లాడనివ్వండి' అని అక్షరాన్ని శాశ్వత ప్రతిపక్షంగా ఒక ఆయుధంగా ప్రయోగిస్తున్న కెక్యూబ్ వర్మ, 'నకజనకరి నాం నాం' అని డప్పుదరువుల చప్పుడు కథగా మలిచినవాడు, 'దుక్కి', 'అరిసేతిలో బువ్వపువ్వు ' కవితాసంపుటాలు వెలువరించి, 'ఫ్రీవెర్స్ ఫ్రంట్' పురస్కారాన్ని పొందిన చింతా అప్పల నాయుడు, 'మంటిదివ్వ', 'మట్టిరంగు బొమ్మలు' కవితా సంపుటాలు ప్రచురించి 'ఫ్రీవెర్స్ ఫ్రంట్ పురస్కారం ' అందుకున్న సిరికి స్వామినాయిడు, ఆదివాసీ జీవితాల్ని అతలాకుతలం చేసే దోపిడీ దొంగలపై 'గురి' చూసి 'శిలకోల' సంధిస్తున్న మల్లిపురం జగదీశ్ , సంపన్నుల ఇళ్ళల్లో పనిచేసే మహిళల 'గోస'ను తనదిగా చేసుకుని ఆర్తిగా వివిపించిన పి.కమలకుమారిని ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

జీవితం కొట్టే 'కవుకుదెబ్బల' తీవ్రతను భరిస్తూ 'కొత్తబతుకు'ల అక్షరచిత్రాలను లిఖిస్తున్న పాలకొల్లు రామలింగస్వామి, స్వేచ్ఛ జీవితేచ్ఛగా భావించి 'పక్షితానన్ని కలగంటూ'న్న భావుకుడు 'చం' కవితా పురస్కార(అనంతపురం) స్వీకర్త పక్కిరవీంద్రనాథ్, నాగావళి 'వరదగోస' వినిపించి తొలి కథకే పోటీలో ప్రధాన బహుమతి పొంది,అనేక గ్రంధాలకు ముఖ చిత్రాలను చిత్రించి రంగుల కవిత్వాన్నందించిన చందనపల్లి గోపాలరావు, తన కవితకు శ్రీశ్రీ పురస్కారం పొందిన పల్ల రోహిణీ కుమార్, 'జన్మభూమి' బాగోతాన్ని కథనం చేసిన గడగమ్మ రామకృష్ణ (శాంతి) వీరంతా పార్వతీపురాన్ని ఒక 'కథాగారం' గా , సుసంపన్న సాహితీ క్షేత్రంగా విరాజిల్లేందుకు నిరంతర కృషి సలుపుతున్నారని చెప్పడానికి వారి రచనలే తార్కాణంగా నిలుస్తున్నాయి.

ప్రజా క్షేత్రం లో కళారూపాల విశిష్టతను నిలబెడుతూ, వాటి నిర్మాణకృషిలో పాలు పంచుకుంటూ, అభ్యుదయ గీతాలను రచించి, జనచైతన్యం కోసం కృషి చేసే రౌతు వాసుదేవ రావు, ఇప్పుడిప్పుడే సినీ వినీలాకాశంలో గీత రచయితలు గా మెరుస్తున్న తుంబలి శివాజీ, చాణక్యపాత్రుడు,' పద్యరచనలో కృషి చేస్తున్న జాగాన సింహాచలం , తేజోమూర్తుల ప్రకాశరావు, ఎఎస్ జగన్నాధశర్మ, రౌతు బంగారు నాయుడు ప్రత్యేకంగా చెప్పుకోదగినవారు.' పార్వతీపురం పేరు ప్రఖ్యాతులను ఇనుమడింప జేస్తారనడానికి వెనకాడాల్సిన పనేలేదు.

ఇక సాహిత్యం లో అత్యంత కీలకమైనది, పిల్లలకు ప్రత్యేకమైనది అయిన 'బాలసాహిత్యం' కోసం ఇక్కడ జరుగుతున్న కృషి మరెక్కడా జరగడం లేదు. ఇద్దరు రచయితలు బాలసాహిత్యంలో కేంద్ర సాహిత్య పురస్కారాన్ని పొందారంటే పార్వతీపురం విశిష్టతను అర్థం చేసుకోవచ్చు. వారే బెలగాం భీమేశ్వరరావు, నారంశెట్టి ఉమామహేశ్వరరావు లు. అందుకే పార్వతీపురం బాలసాహిత్యానికి రాజధాని అని ప్రముఖ సాహితీవేత్త వాడ్రేవు చినవీరభద్రుడు అన్నారంటే ఆ స్థాయి తెలుస్తూనే ఉంది. ఇంకా బి.వి.పట్నాయక్, నాగిరెడ్డి గౌతమి, గుడ్ల అమ్మాజీ, రావిపల్లి వాసుదేవరావు వంటి వారు బాలసాహిత్యానికి గొప్ప ఆశగా కనిపిస్తున్నారు. సాహిత్యం సమాజ పురోగమనానికి దోహదం చేస్తుందని నమ్మి, ఆ నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ, అక్షరసేద్యం చెయ్యడంద్వారా సామాజిక రుణం నుండి విముక్తమయ్యేందుకు కృషి చేస్తున్న సాహితీ వేత్తలుండడం పార్వతీపురానికి గర్వకారణం. ఇక్కడి కవుల, కథకుల చేతుల్లోని కలాలకు బలమెక్కువ, అక్షరాలకు పొగరెక్కువ, పదాలకు పదునెక్కువ. 'ఇచట పుట్టిన చిగురుకొమ్మైన చేవ' అన్నట్టు 'ఇచట విరిసిన ఏ అక్షరమైనా చేవగలదే' అంటే అతిశయోక్తి కాదు. ఒకమిత్రుడన్నట్టు

ఇది పార్వతీపురం కాదు 'సరస్వతీపురం' !!

నేను ఎందరో రచయితల్ని, కవుల్ని, వ్యాసకర్తల్ని మరిచిపోయి ఉంటే అది నాలోపమే కాని ఆయా రచయితల్ని, కవుల్ని తక్కువచేయడం కాదని, బుద్ధిపూర్వకంగా చేసింది కాదని గమనించాలి.

- గంటేడ గౌరునాయుడు.
కవి, సాహితీవేత్త, పార్వతీపురం

పత్రికా రంగం – సుందరయ్య

విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయం ప్రకారం.. ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుందరయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదకవర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును కూడా తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించ వచ్చు గానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్బంధంగా చెప్పారు. తన పేరిట విగ్రహాలను వేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింప చేయాలని కోరేవారు. సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షిస్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందర య్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదుపాయాలూ సమకూర్చవద్దనీ, తెలంగాణా పోరాటంలో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించ గలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతో కాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు. సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు. వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేనుగానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామర్శిం చడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మొహమాటంగా ఆ వార్తను సరిచేయ మనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించేవారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు–అనుభవాలు'లో పేర్కొన్నారు.

– ప్రజాశక్తి, విజయనగరం డెస్క్


PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025
ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
పోలా శశిభూషణరావు
ఎఇ, ఎలక్ట్రికల్, సీతానగరం
మరియు సిబ్బంది
సీతానగరం

ప్రజ సమస్యలపై నిరంతరం అక్షర సమరం సాగిస్తూ.. ప్రతి అక్షరం - ప్రజ పక్షంగా దినదినాభివృద్ధి చెందుతున్న ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఇల్లా ప్రసన్నలక్ష్మి
ప్రధానోపాధ్యాయురాలు
మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది
జెడ్‌పి హైస్కూల్, సీతానగరం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ బోనెల విజయ్‌చంద్ర గారు
MLA, పార్వతీపురం నియోజకవర్గం
కె.అరవింద్ కుమార్
ఉప సర్పంచ్, పెదబోగిలి, సీతానగరం మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసంనిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
ఎస్.ఎల్.వి.జోగారావు నాయుడు
AE, RWS
మరియు సిబ్బంది - ఆర్.డబ్ల్యు.ఎస్ - మక్కువ మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025
ఆకుల మల్లీశ్వరి
చైర్ పర్సన్, పాలకొండ నగర పంచాయతీ
ఆకుల కుమార్
2వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ సూర్య పీఠం
శివిని, పార్వతీపురం, ఆశ్రమ మార్గ్, ఫోన్ : 08963 - 225118
సకల దేవతా సన్నిధానం
ద్వాదశాదిత్యుల నిలయం
విశ్వశాంతి దివ్యధామం
- దర్శించండి
ధర్మాన్ని ఆచరించండి
- తరించండి
సూర్య దేవాలయం
అశేష శేముషీనిధి : బ్రహ్మశ్రీ
వేమకోటి నరహరి శాస్త్రి, ఎం.ఎ.
సాహిత్యరత్న

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
బలగ సన్నిబాబు
ఎపిఎం
మరియు సిసిలు, విఒఎలు, ఎస్‌హెచ్‌జి సభ్యులు,
మండల మహిళా సమాఖ్య - వెలుగు
పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కె.వెంకట సురేష్
సబ్ ఇన్‌స్పెక్టర్, పాచిపెంట
మరియు సిబ్బంది
పాచిపెంట పోలీస్ స్టేషన్

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
కె.వి.ఎస్.ఎన్.కుమార్
ఇఇ, టిడబ్ల్యు, ఐటిడిఎ, సీతంపేట
కె.నాగభూషణం
డిఇ, టిడబ్ల్యు, ఐటిడిఎ, సీతంపేట
మరియు సిబ్బంది - టిడబ్ల్యు, ఐటిడిఎ
సీతంపేట, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
తోయక కృష్ణమోహన్
Govt.T.W.Post metric hostel
వసతిగృహ సంక్షేమాధికారి, పార్వతీపురం
ఆర్.చైతన్య స్రవంతి
సర్పంచ్, ఎల్విన్‌పేట, గుమ్మలక్ష్మీపురం మండలం
హిమజ, చోనిష
గిరిజన సంక్షేమ పోస్టు మెట్రిక్ వసతి గృహం, కాణమద్ర - పార్వతీపురం

అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మున్సిపల్ రెవెన్యూ విభాగం - సాలూరు
పార్వతీపురం మన్యం జిల్లా
గౌ॥ శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు
ఆం.ప్ర. రాష్ట్ర స్త్రీ శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖామాత్యులు

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు,
శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
ఎల్.వెంకటరావు
ప్రధానోపాధ్యాయులు
డి.శ్రీహరి
హెచ్‌డబ్ల్యుఒ
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది,
గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల - చాకలి బెలగాం, పార్వతీపురం



అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ యామిని
వైద్యాధికారిణి
డా॥ కె.రవికిరణ్
వైద్యాధికారి
మరియు సిబ్బంది
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
బాగువలస - సాలూరు మండలం



ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి పేద, బడుగు,
బలహీన వర్గాల
అభ్యున్నతికి పాటుపడుతూ
ప్రతి అక్షరం-ప్రజల పక్షం
నినాదంతో
45వ వార్షికోత్సవం
సందర్భంగా ఇవియే
శుభాకాంక్షలు
శ్రేయోభిలాషులు
పార్వతీపురం



ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు,
శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం
చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
జె. రామారావు
డివిజనల్ మేనేజర్
ఎం.సాంబశివరావు
బ్రాంచి మేనేజర్, పార్వతీపురం
సిహెచ్.రాములు
బ్రాంచి మేనేజర్, సాలూరు
మరియు సిబ్బంది - జిసిసి, పార్వతీపురం

శ్రీమతి బోను గౌరీశ్వరి
మున్సిపల్ చైర్‌పర్సన్
శ్రీమతి కొండపల్లి రుక్మిణి
మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్
శ్రీ యిండుపూరి గున్నేశ్వరరావు
రెండవ వైస్ చైర్మన్
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా,
ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జి.వి.చిట్టిబాబు
పీడీ, మెప్మా
అంబటి పుష్ప
సిఎంఎం
ఎస్.ప్రశాంతి
సిఒ
వి. పద్మ
సిఒ
సిహెచ్.ఈశ్వరరావు
సిఒ
శ్రీదేవి
టిఎల్ఎఫ్
రాజేష్
కంప్యూటర్ ఆపరేటర్
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)
పురపాలక సంఘం - పార్వతీపురం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎ.శ్యామ్ ప్రసాద్
జిల్లా కలెక్టర్, పార్వతీపురం మన్యం జిల్లా
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
అక్షర సమరం 44 వసంతాలు పూర్తి చేసుకొని
45వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక ప్రజలకు
మరింత దగ్గర కావాలని ఆశిస్తూ.. శుభాకాంక్షలతో...
గొల్లపల్లి పార్వతి
ఎంపిడిఒ, సాలూరు
మరియు సిబ్బంది - మండల ప్రజాపరిషత్ కార్యాలయం
సాలూరు, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా,
ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వీరఘట్టం మండల సచివాలయాల సంఘం
ఎ.బంగారు బాబు
అధ్యక్షులు
డేవిడ్
ఉపాధ్యక్షులు
బి.కోటేశ్వరరావు
ప్రధాన కార్యదర్శి
ఇ.చక్రధర్ రావు
కోశాధికారి
మరియు సిబ్బంది - వీరఘట్టం మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి
పార్వతీపురం

నీటి వనరులపై నిర్లక్ష్యం

- 48ఏళ్లయినా ఊసేలేని జంఝావతి
- 22ఏళ్లు దాటినా పూర్తికాని తోటపల్లి కాలువలు
- ప్రతిపాదనలకే పరిమితమైన మినీ రిజర్వాయర్లు
- సాగునీటి కోసం ఎదురు చూస్తున్న రైతులు
- రూ.2వేల కోట్లు కేటాయిస్తే మన్యం జిల్లా సస్యశ్యామలం

పార్వతీపురం మన్యం జిల్లాలో సాగునీటి వనరుల పట్ల పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. మన్యంలో అనేక సాగునీటి వనరులున్నా వాటిని వినియోగంలోకి తేకపోవడంతో వేలాది ఎకరాలు భూములు సాగుకు నోచుకోవడం లేదు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడంతో శివారు భూములకు సైతం నీరందడం లేదు. ఇందుకు నిదర్శనం జంఝావతి ప్రాజెక్టు. 24వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసి 48 ఏళ్లు పూర్తయ్యాయి. మరో రెండేళ్లలో 50 ఏళ్ల ఉత్సవాలు చేయాలి. ప్రాజెక్టు పూర్తి కాలేదు. జంఝావతి పూర్తయితే కేవలం 30మంది జనాభా గల గ్రామం ఒడిశాలో మునిగిపోతుంది. అందువల్లే ఒడిశా ఆటంక పరుస్తోందని మన పాలకులు చెబుతున్నారు. కానీ మన రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడమే ప్రధాన కారణం. ఈ ప్రాజెక్టు పూర్తయితే నదిలో ప్రవహిస్తున్న 8 టిఎంసిల నీటిలో సగం అనగా 4 టిఎంసిల నీటిని మన వాటాగా వాడుకోవచ్చు. మిగిలిన నీటిని కూడా ఒడిశా వాడుకోలేనంత వరకూ మనం వాడుకొనే అవకాశం ఉంది. వాస్తవానికి మన జిల్లాలో రాష్ట్రంలో కెల్లా వర్షపాతం ఎక్కువ గనుక 40 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చు. కానీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా జంఝావతి ప్రాజెక్టు నేటికీ పూర్తి కాలేదు.

ఇదే సూత్రం పోలవరం ప్రాజెక్టుకు ఎందుకు వర్తించదు?

పోలవరం ప్రాజెక్టు పూర్తయితే అందులో మన రాష్ట్రంతో పాటు ఒడిశా, ఛత్తీస్ ఘడ్, తెలంగాణా, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల్లో 3 లక్షల ప్రజలు, 1 లక్షా 5 వేల కుటుంబాలు, 396 గ్రామాలు, 8 మండలాలు, 2.5 లక్షల ఎకరాలు, అందులో 50 వేల ఎకరాల రిజర్వు ఫారెస్టు భూమి మునిగిపోతుంది. ఐదు రాష్ట్రాలతో అంతరాష్ట్ర వివాదం ఉన్నా, ఇంత భారీ ముంపు జరుగుతున్నా, పర్యావరణ దెబ్బతింటుందని గ్రీన్ ట్రిబ్యునల్ హెచ్చరికలు చేసినా లెక్కచేయక పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. రాజ్యాంగాన్ని సవరించి తెలంగాణా భూభాగాన్ని ఆంధ్రాలో కలిపేసి మరీ తెలంగాణాతో అంతరాష్ట్ర వివాదాన్ని పరిష్కరించిన పార్టీలకు జంఝావతిలో ఒకే గ్రామం, 30 మంది ప్రజల సమస్య 50 ఏళ్ల అయినా పరిష్కరించలేకపోవడం సాధ్యం కావడం లేదని పాలకులు చెబుతుండడం గమనార్హం.

నేటికీ పూర్తికాని తోటపల్లి ప్రాజెక్టు

2014లో పూర్తిచేశామన్న తోటపల్లి ప్రాజెక్టు కాలువలు నేటికీ పూర్తి చేయలేదు. బ్రిటిష్ కాలం నాటి ఎడమ కాలువ రిపేర్లు చేయక భూములకు నీరు అందడం లేదు. లక్షా ఎనబై వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సిన ప్రాజెక్టు లక్ష ఎకరాలకు కూడా నీరివ్వడం లేదు. కాలువలు పూర్తి చేయడానికి ఇరిగేషన్ అధికార్లు 2025-26 రాష్ట్ర బడ్జెట్లో 900 కోట్లు అవసరమని ప్రతిపాదించగా చంద్రబాబు ప్రభుత్వం ఉద్యోగుల జీతాలకు మాత్రమే కేటాయించి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. పెద్దగెడ్డ, వెంగళరాయతో సహా పెదంకలాం, గుమ్మిడిగెడ్డ, వరహాలు గెడ్డ ఏ ఒక్క ప్రాజెక్టు, డైవర్షన్ స్కీమ్ కాలువల పూడిక తీయడం గానీ, మదుములు బాగు చేయడం గానీ చేయలేదు. అందుకు 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. లష్కరలను తీసేసి కాలువల నిర్వహణ వ్యవస్థను ప్రభుత్వాలు నాశనం చేశాయి.

పరిష్కారం కాని నిర్వాసితుల సమస్యలు

2003లో చంద్రబాబు నాయుడు తోటపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. పెద్దగెడ్డకు కూడా అప్పుడే శంకుస్థాపన చేశారు. తోటపల్లి, పెద్దగెడ్డ ప్రాజెక్టుల నిర్వాసితుల పునరావాస మిప్పటికీ పూర్తి చేయలేదు. నేటికీ నందివానివలస, సుంకి, కొటికిపెంట గ్రామాలకు ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వలేదు. మౌలిక సదుపాయాలు కూడా సమకూర్చలేదు. పైగా నిర్వాసితుల ఇళ్ల నిర్మాణానికి 2006లో 40 వేలు ఇవ్వగా ఇప్పుడూ అదే మొత్తం ఇస్తామని చెబుతున్నారు. ఆరేళ్ల క్రితం ఇల్లు కట్టుకున్న వారికి బిల్లులు కూడా నేటికీ ఇవ్వలేదు. ఇళ్లు, భూములు సర్వం త్యాగం చేసిన ప్రజలకు ఈ ప్రభుత్వాలు సరైన రీతిలో పరిహారం ఇవ్వలేదు.

తోటపల్లి ప్రాజెక్టు

జంఝావతి రబ్బర్ డ్యామ్

పాలకుల నిర్లక్ష్యంతో పూర్తికాని మినీ రిజర్వాయర్లు

మక్కువ మండలం దుగ్గేరు వద్ద, పార్వతీపురం మండలం ఆడారుగెడ్డ వద్ద రెండు మినీరిజర్వాయర్లు నిర్మించాలనే ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా 4 కోట్ల 15 లక్షల అంచనా వ్యయంతో అడారు గ్రామం వద్ద 2006లో నిర్మాణం ప్రారంభించిన ప్రాజెక్టు నేటికీ పూర్తికాలేదు. రెండో మినీ రిజర్వాయర్ దుగ్గేరు వద్ద అదే గెడ్డపై 2009లో నిర్మాణం ప్రారంభించారు. కొంత పని జరిగిన తరువాత ఫారెస్టు భూమి అర ఎకరం అదే నదిలో మునిగి పోతుందని ఫారెస్టు డిపార్టుమెంట్ అభ్యంతరంతో 2012లో ఆగిపోయింది. 2024లో ఫారెస్టు డిపార్ట్మెంట్ అభ్యంతరం తొలగింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంతో ఇప్పటి వరకు అది అలాగే ఉండిపోయింది. పోలవరంలో రిజర్వ్ ఫారెస్ట్ భూమి 50 వేల ఎకరాలు మునిగినా లేని అభ్యంతరం మన ఆడారు గెడ్డలో అర (1/2) ఎకరం మునిగితే 13 ఏళ్లుగా ప్రాజెక్టు పని ఆగిపోవడం, మన జిల్లా ప్రజల పట్ల పాలకుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోంది.

సాలూరు మండలం కారిగెడ్డ (పావురాయి గెడ్డ)పై 2008 ఏప్రిల్ 26న రూ.2కోట్ల 58లక్షల అంచనాతో మినీ రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అందులో మునిగిపోయే 45ఎకరాల భూమికి నష్టపరిహారం ఇవ్వక పోవడంతో ప్రాజెక్టు పనులు ఆగిపోయాయి. తరువాత ఆ కాంట్రాక్టు కూడా రద్దయిపోయింది. దీనికథ ఇలా కంచెకు చేరింది. సాలూరు మండలం దళాయివలస వద్ద పెద్దగెడ్డ వద్ద డైవర్షన్ స్కీమ్ అనగా చెక్ డామ్ నిర్మించాలని కోటి 28 లక్షల అంచనాతో ప్రభుత్వం 2008 మార్చి 19న అనుమతులు ఇచ్చింది. కాలువల నిర్మాణం ఫారెస్ట్ భూమిలో జరగాల్సి రావడంతో ఫారెస్టు డిపార్ట్మెంట్ అభ్యంతరంతో ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయింది.

కురుపాం మండలం గుజ్జిపాడు వద్ద గుమ్మిడిగెడ్డపై రిజర్వాయర్ నిర్మిస్తే కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ, గరుగుబిల్లి మండలాల్లో దాదాపు పది వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని 60ఏళ్ల నుండి రైతులు ఆశతో ఎదురు చూస్తూ మరణిస్తున్నారు. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి ఎంపి, ఎమ్మెల్యేలు, మంత్రులు అవుతున్నారు. ప్రాజెక్టు మాత్రం పూర్తి కావడం లేదు. సిపిఎం పోరాట ఫలితంగా రిజర్వాయర్ నిర్మాణానికి అంచనాలు వేసి పంపిస్తే గుమ్మిడిగెడ్డపై ప్రాజెక్టు నిర్మిస్తే తోటపల్లి ప్రాజెక్టుకు నీరు తగ్గిపోతుందని పక్కన పడేశారు. ఎత్తు నుండి పల్లానికి నీరు జారుతుందనే ఇంగితం ఎవరికీ లేదా? లేక ప్రాజెక్టు నిర్మించకూడదు అనే పట్టుదలలో తెలియదు గానీ మనకు మాత్రం ప్రాజెక్టు కలగానే మిగిలిపోయింది.

కొమరాడ మండలం భట్టిమోగవలస వద్ద వనకాబడి గెడ్డపై మినీ రిజర్వాయర్ నిర్మాణానికి 2006 మార్చి 9న ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ ప్రాజెక్టుకు ఎంఎస్ ఆల్ఫా ఇన్ఫ్రా కంపెనీ రూపంలో అడ్డుపడింది. కోటిపాం వద్ద ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మిస్తామని కోటిపాం రైతుల వద్ద కంపెనీ భూమి కొన్నది. రిజర్వాయర్ ఆయకట్టు తగ్గిపోయింది అనే నెపంతో ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం ఆపేసింది. ధర్మల్ పవర్ ప్లాంట్ కట్టలేదు. ఒక్కడికీ ఉద్యోగం ఇవ్వలేదు. మన ప్రాజెక్టు మాత్రం ప్రభుత్వం ఆపేసింది. ఆ భూమిని చూపి బ్యాంకుల నుండి కంపెనీ వారు కోట్ల రూపాయలు అప్పులు తీసుకున్నారు.

34ఏళ్లయినా పూర్తికాని జంపరకోట మినీ రిజర్వాయర్

పాలకొండ మండలం జంపరకోట మినీ రిజర్వాయర్ నిర్మాణం ప్రారంభించి 34 ఏళ్లయినా నేటికీ పూర్తి చేయకపోవడం గిరిజన రైతాంగం పట్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. వీరఘట్టాం మండలం ఇచ్ఛాపురం వద్ద కుంబిడి గెడ్డపై 1984 లోనే దాదాపుగా 3500 ఎకరాల గిరిజన భూమికి సాగునీరు ఇచ్చేందుకు నాలుగు కోట్ల రూపాయల అంచనాలతో మినీ రిజర్వాయరు నిర్మాణానికి పంపిన ప్రతిపాదనలకు నేటికీ అతీగతీ లేకపోవడం దారుణం. రాళ్లగడ్డపై మానాపురం వద్ద మినీ రిజర్వాయర్ నిర్మించి 2500 ఎకరాల గిరిజన భూమికి సాగు నీరు ఇవ్వగలిగే ప్రతిపాదనలు నేటికీ కార్యరూపం దాల్చలేదు.

శిలాఫలకానికి పరిమితమైన అడారుగెడ్డ ఆనకట్ట

రెండు వేల కోట్లు కేటాయిస్తే పార్వతీపురం మన్యం జిల్లా మొత్తం సస్యశ్యామలం చేయెుచ్చు. ముందు ప్రారంభించిన ప్రాజెక్టులు ముందుగా పూర్తి చేయాలని, ప్రాజెక్టులను, మినీ రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని జిల్లా రైతులు పోరాడాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

- ఎం.కృష్ణ మూర్తి,
ఎపి రైతు సంఘం అధ్యక్షులు, పార్వతీపురం మన్యం జిల్లా

వట్టిగెడ్డ రిజర్వాయరు

ఏజెన్సీని వెంటాడుతున్న సమస్యలు

● నేటికీ తప్పని డోలీమోతలు ● అరకొరగా మౌలిక సౌకర్యాలు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం/కురుపాం

జిల్లాలోని గిరిజన ప్రజలను దీర్ఘకాలిక సమస్యలు వెంటాడుతున్నాయి. ఏళ్ల తరబడి సమస్య ఉన్నా ప్రభుత్వాలు, పాలకులు పట్టించుకోకపోవడంతో ప్రజలను నిత్యం సమస్యలు వేధిస్తున్నాయి. గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియమ్మవలస, సీతంపేట, సాలూరు, మక్కువ, పాచిపెంట, కొమరాడ, గరుగుబిల్లి భామిని తదితర మండలాల్లో గిరిజనులు ఎక్కువమంది ఉన్నారు. వీరు జీవనోపాధికి మౌలిక వసతులు, అభివృద్ధికి నోచుకోకపోవడంతో గిరిజనులు నేటికీ వెనుకబాటు జీవనం గడుపుతున్నారు.

రోడ్డు లేదు... తాగునీరు రాదు

వాడబాయి, ఓంద్రు బంగి, గోరటి శిఖరపాయి, వామసి, వనకాబడి, కొఠియా తదితర గిరిశిఖ గ్రామాలకు బోర్లు నిర్మాణం లేక చలములు, గెడ్డ వాగులపై ఆధారపడి జీవనం గడుపుతున్నారు. కలుషిత నీటిని తాగుతున్న గిరిజనులు వ్యాధుల బారిన పడుతున్నారు. వాహన సౌకర్యం లేకపోవడంతో గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులను డోలి సాయంతో వైద్యం కోసం తీసుకొస్తున్న సందర్భాలు నిత్యం కనిపిస్తున్నాయి. ఇక్కడ చిన్నారులకు విద్య అంతంత మాత్రమే. దీంతో డ్రా పౌట్స్ ఎక్కువగానే నమోదవుతోంది. పక్కా గృహాలు నిర్మాణాలు లేకపోవడంతో శిథిలమైన ఇళ్లలోనే తల దాచుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

పడకేసిన సాగునీటి వనరులు

ఏజెన్సీ ప్రాంతంలో పంట పొలాలకు సాగునీరందించాలనే లక్ష్యంతో నిర్మించిన చెక్ డ్యాముల నిర్వహణా లోపంతో పడకేశాయి. గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో సీమలగూడ, కొత్తగూడ, వంగర, కేసర, కేసరగూడ, డుమ్మంగి, జిశివడ, కాకిలి, చాపరాయి గూడ, వబ్బంగి తదితర ప్రాంతాల్లో మైనర్ ఇరిగేషన్, పిటిజి, ఉపాధి హామీ నిధులతో చెక్ డ్యాముల నిర్మాణాలను చేపట్టారు. అయితే నిర్వహణ లోపం కారణంగా అవి శిథిలమయ్యాయి. దీంతో ప్రతి ఏటా గిరిజన రైతులు వర్షాధారంపైనే ఆధారపడి పంటలు పండిస్తున్నారు. లేదంటే ఆ ఏడాది కరువు తప్పదు.

పరిశ్రమలు లేవు..ఉపాధి కరువు

ఏజెన్సీ ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని గత కొన్నేళ్ల నుంచి కోరుతున్నా చర్యలు చేపట్టడంలో ప్రభుత్వాలు శ్రద్ధ వహించడం లేదు. గతంలో ఏర్పాటు చేసిన చేపల పరిశ్రమ, పట్టు పరిశ్రమ, బనియన్ ఫ్యాక్టరీతో ఎంతో ప్రయోజనకరంగా ఉండేది. నిర్వహణ లోపంతో వాటిని మూసివేయడంతో ఉపాధి కరువైంది. ఐటిడిఎ అధికారులు స్పందించి గుమ్మలక్ష్మీపురం, సీతంపేట, పాచిపెంట ఏజెన్సీలో చింతపండు, జీడి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే వందలాదిమంది గిరిజన నిరుద్యోగ యువతి , యువకులకు ఉపాధి దొరుకుతుంది.

కలగా మిగిలిన క్రీడా మైదానాలు

గుమ్మలక్ష్మీపురం, జియమ్మ వలస మండలాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు కలగానే మిగిలిపోయాయి. 20 ఏళ్ల కిందట క్రీడా మైదానాలు ఏర్పాటు కోసం అధికారులు ప్రతిపాదనలు తయారు చేసినా నేటికీ పనులు ప్రారంభం కాలేదు. గుమ్మలక్ష్మీపురంలో రూ.రెండు కోట్లతో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులు కూడా మధ్యలోనే నిలిచిపోయాయి. క్రీడా శిక్షణ లేకుండా పోయింది.

ఏజెన్సీలో సంచరిస్తున్న ఏనుగుల గుంపు

నిలిచిపోయిన క్రీడా స్టేడియం

వెంటాడుతున్న ఏనుగుల సమస్య

జిల్లాలోని కురుపాం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, సీతంపేట, భామిని, కొమరాడ, బలిజిపేట, సీతానగరం మండలాల్లో గత కొన్నేళ్లుగా అడవి ఏనుగుల సమస్య వెంటాడుతుంది. ఒడిశా నుంచి ఈ ప్రాంతానికి వచ్చిన అడవి ఏనుగుల గుంపు రైతుల పంటలు నాశనం చేస్తూ, జనావాసాల్లోకి వచ్చి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. గ్రామాల్లోకి ఏనుగులు రావడంతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. ఏనుగుల దాడిలో పలువురు మృత్యువాత పడ్డారు.

ఏడాది కాలంలో ఎమ్మెల్యే చేసిందేమిటి?

ఆరోపణలు, బురద జల్లడమే ఆయన పని : మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

ప్రజాశక్తి - పార్వతీపురం

ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా తాను గానీ, తన కుటుంబ సభ్యులు గానీ భూకబ్జాలకు పాల్పడినట్లు గడిచిన ఏడాది కాలంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఎందుకు రుజువు చేయలేకపోయారని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రశ్నించారు. 'ప్రజాశక్తి' 45వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

నాపై భూకబ్జా ఆరోపణలు ముమ్మాటికీ అవాస్తవమే. ఇప్పుడు రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉంది. నాపై వచ్చిన భూకబ్జా ఆరోపణలకు సంబంధించి ఆధారాలు వుంటే ఎమ్మెల్యే ఏడాది కాలంలో ఎందుకు రుజువు చేయలేదు. రాజకీయాల్లో అవాస్తవాల బురద జల్లడం చాలా తేలిక. నా రాజకీయ ప్రత్యర్థితో రాజీ పడాల్సిన అవసరం నాకు లేదు. నాకుటుంబానికి సుధీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. 45 ఏళ్ల కుటుంబ రాజకీయ ప్రస్థానంలో తాను ఎంపిటిసి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదిగాను. ఇప్పటికీ నా సొంత మండలం బలిజిపేటలో నా కుటుంబ సభ్యులు సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పీటీసీ లుగా వున్నారు. అప్పటికప్పుడు గాలి వాటంగా రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యే కాలేదు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరం గా విఫలమైంది. 13నెలల కాలంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. ఆయన ఏమీ చేయలేకనే నాపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీ లిచ్చారు. వాటి ఊసే లేదు. రెండు నియోజకవర్గాల రైతులకు జీవనాడిలాంటి జంఝావతి ప్రాజెక్టు కనీస ప్రయత్నం లేదు. మున్సిపాలిటీ ప్రజలు ఎదుర్కొంటున్న డంపింగ్ యార్డ్, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన దాఖలాల్లేవు. నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి. వైసిపి ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులే ఇప్పుడు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మంజూరు చేయించినట్లు చెప్పుకుంటున్నారు. మారుమూల గ్రామాలకు బిటి రోడ్లు, ఇంటింటికీ తాగునీటి సరఫరా, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టాను. ఏరియా ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పన, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాను. రూ.20కోట్లతో పది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి జరిగింది. రూ.132 కోట్లతో రక్షిత మంచినీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టాను. సుమారు 70 గ్రామాలకు తారు రోడ్ల నిర్మాణం జరిగింది. తోటపల్లి అదనపు ఆయకట్టు కింద పక్కి బ్రాంచ్ కాలువ నిర్మాణం సొంత నిధులతో చేపట్టాను. మున్సిపాలిటీలో రూ.10కోట్లతో సిసి రోడ్లు నిర్మించాం. నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో 11,379 ఇళ్లు మంజూరు కాగా 8300 ఇళ్ల నిర్మాణం జరిగింది. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గం రిజర్వేషన్ మారినా, మారకపోయినా రాజకీయాల్లోనే ఉంటా. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చాను. ఒకవేళ నియోజకవర్గం బిసిలకు రిజర్వ్ చేసినా వారి గెలుపు కోసం కృషి చేస్తాను. పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు నడుచుకుంటాను.

కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మథరావు

ప్రజాశక్తి- పార్వతీపురం

కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేసి హక్కులను కాపాడుకోవాని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు పిలుపునిచ్చారు. ప్రజాశక్తి 45 వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే....

గత 11 ఏళ్లుగా కేంద్రంలో బిజెపి, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నాయి. మోడీ ప్రభుత్వం హిందూమతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల్లో చీలిక తెచ్చే పాలన సాగిస్తున్నది. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుంది. కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోంది. పెట్టుబడిదారులు, కార్పొరేట్ల దోపిడీకి అడ్డంగా ఉన్నాయని 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లు తెచ్చింది. ఉన్న పెన్షన్ పోయింది. అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు లేవు. పిఎఫ్, ఇఎస్ఐ బోనస్ అమలు కావడం లేదు. స్కీంలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల స్వీపర్లు, విఒఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఆర్ఎలకు జీతాలు పెంచలేదు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదు. సంక్షేమ బోర్డుల ద్వారా కార్మికులకు చెల్లించాల్సిన క్లైములు చెల్లించలేదు. కాంట్రాక్టు కార్మికులకు రక్షణ లేకుండా పోయింది. కాంట్రాక్ట్ కార్మికుల జీవిత కాలం పని చేసినా ఎటువంటి ప్రయోజనాలు లేకుండా కాంట్రాక్ట్ కార్మికులు రిటైర్ అవుతున్నారు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలేదు. భారీ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ 5వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఎటువంటి నోటీసులు లేకుండా యాజమాన్యం తొలగించింది. ప్రభుత్వ పాలకులే యజమాన్యాల పక్షాన చేరి పరిశ్రమంలో ఎటువంటి తనిఖీలు చేయకపోవడంతో తరచూ ప్రమాదాల్లో కార్మికుల ప్రాణాలు పోతున్నాయి. మన్యం జిల్లాలో భారీ పరిశ్రమలు ఏమీ లేవు. ఈ జిల్లాలో కార్మికులు లక్ష మంది వరకు ఉంటారు. ఈ కార్మికులకు ఎటువంటి భద్రత, పని లేదు. పైగా ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు తీవ్రంగా పెరుగుతున్నాయి.

పెట్రోలు, గ్యాస్, డీజీలు ధరలు పెరుగుతున్నాయి. దీనికి అనుగుణంగా జీతాలు పెరగడం లేదు. అసమానతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. స్వాతంత్రం వచ్చిన 79 ఏళ్లు అవుతున్నా కార్మికులు ఎన్నడూ ఇన్ని అష్టకష్టాలు ఎదుర్కోలేదు. పాలకులు, పెట్టుబడిదారులు ఒక్కటై కార్మిక వర్గంపై దాడి చేస్తున్నారు . సంపద సృష్టించేది శ్రామిక వర్గమే యావత్తు కార్మిక వర్గం ఒకటైతే పాలక యంత్రాంగం ఉత్పత్తి స్తంభించిపోతాయి. కార్మిక వర్గం ఐక్యం కావాలి కార్మిక హక్కుల కోసం దేశ, జిల్లా వ్యాప్తంగా , పోరాడే మహోత్తర కర్తవ్యం నిర్వహించాలి.


అత్యున్నత లక్ష్యాలు... ఉన్నత విలువలు
అంకితభావంతో... విపత్కర పరిస్థితులను
అధిగమించి... ప్రజాశక్తి అభివృద్ధికి
కృషి చేస్తున్న పాత్రికేయులకు, సిబ్బందికి
ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కురమాన శ్రీనివాసరావు
వైసిపి నాయకులు,
చినభోగిలి
కురమాన రాధ
సర్పంచ్, చినభోగిలి,
సీతానగరం


ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఈదిబిల్లి జయకుమార్,
APM
CCలు, VOAలు, SHG గ్రూప్స్
మండల మహిళా సమాఖ్య
వెలుగు - మక్కువ మండలం


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
ఎల్.దాలినాయుడు
ప్రిన్సిపాల్, జి.జె.కాలేజ్, సీతానగరం
మరియు అధ్యాపకులు, సిబ్బంది,
ప్రభుత్వ జూనియర్ కాలేజ్ - సీతానగరం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ బోనెల విజయ్‌చంద్ర గారు
MLA, పార్వతీపురం నియోజకవర్గం
ప్రజాశక్తి పేద, బడుగు,
బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ
ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో
45వ వార్షికోత్సవం సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
ఎస్. అవినాష్
మండల వ్యవసాయాధికారి,
సీతానగరం
ఎఇఒలు మరియు విఎఒలు
సీతానగరం మండలం


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సిహెచ్.రత్నాకర్
ప్రధానోపాధ్యాయులు
ZPHS, బిటి వాడ
డి.నాగమణి
ప్రధానోపాధ్యాయురాలు
ZPHS, తెట్టంగి
జి.రవి ప్రసాద్
ప్రధానోపాధ్యాయులు
ZPHS, సీతానగరం
బి.సుంబోర
ప్రధానోపాధ్యాయులు
ZPHS బాలుర, వీరఘట్టం
ఎస్.భాస్కరరావు
ప్రధానోపాధ్యాయురాలు
గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, గంగంపేట
మరియు సిబ్బంది - వీరఘట్టం మండలం

45వ
ప్రజాశక్తి
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఎన్.నిర్మల
ప్రధానోపాధ్యాయురాలు
సిహెచ్.రాధ
హెచ్‌డబ్ల్యుఒ
గిరిజన సంక్షేమ
ఆశ్రమ పాఠశాల
కొమరాడ


45
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నిత్యం ప్రజల సమస్యలపై వెలుగెత్తి చాటుతూ
ప్రత్యామ్నాయ విధానాలు చూపిస్తూ
ప్రజల్ని చైతన్యవంతులను చేస్తున్న ప్రజాశక్తి
44 వసంతాలు పూర్తి చేసుకొని 45వ వసంతం లోకి
అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక ప్రజలకు మరింత
దగ్గర కావాలని ఆశిస్తూ.. శుభాకాంక్షలతో...
కె.రామకృష్ణ పట్నాయిక్
ప్రధానోపాధ్యాయురాలు
సిహెచ్.సీతారాం
డిప్యూటీ వార్డెన్
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల,
పెదఖేర్జిల, కొమరాడ మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం
అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా
దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తికు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025
బి.వి.జె.పాత్రో
మండల పరిషత్ అభివృద్ధి అధికారి
మల్లేశ్వరరావు
ఇఒపిఆర్‌డి, పాచిపెంట
మరియు మండల పంచాయతీ కార్యదర్శులు
మరియు కార్యాలయ సిబ్బంది - పాచిపెంట మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
రోజా, హెచ్‌డబ్ల్యుఒ
మరియు సిబ్బంది
ఎస్‌టి పోస్టుమెట్రిక్ బాలుర వసతి గృహం
బంగారమ్మపేట, సాలూరు, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా,
ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కొల్లి తిరుపతిరావు
మండల వ్యవసాయశాఖాధికారి,
పాచిపెంట
మండల వ్యవసాయ శాఖ సహాయకులు మరియు సిబ్బంది
మండల వ్యవసాయ-శాఖ కార్యాలయం - పాచిపెంట

PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా,
ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రధానోపాధ్యాయులు మరియు హెచ్‌డబ్ల్యుఒ
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల
అంటివలస- సాలూరు మండలం


ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కె.కె.కె.వర్మ
డిప్యూటీ ఎంపిడిఒ
మరియు సిబ్బంది - సీతానగరం మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
రెడ్డి సురేష్ నాయుడు
NREGS APD, ITDA, పార్వతీపురం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45 వార్షికోత్సవం
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే
శుభాకాంక్షలు
రెడ్డి తేజేశ్వరరావు
ఎ.పి.సి
ఎస్.ఎస్.ఎ - పార్వతీపురం మన్యం జిల్లా

PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025
ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి
పాటుపడుతూ ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో
45వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
కె.పకీరు రాజు
శానిటరీ ఇన్‌స్పెక్టర్
మరియు సిబ్బంది, ప్రజారోగ్య విభాగం -
పురపాలక సంఘం - పార్వతీపురం

ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జి.చంద్రమౌళి
మండల ఇంజినీరింగ్ అధికారి
మరియు సిబ్బంది
సీతానగరం మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం
అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా
దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఎం.ఎల్.ఎన్. ప్రసాద్
ఎం.పి.డి.ఒ, సీతానగరం
మరియు సిబ్బంది
సీతానగరం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాస్వామ్య భావజాలాన్ని కాపాడుతూ,
నిర్భయంగా నిజాన్ని చెప్పే "ప్రజాశక్తి"కి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...!
ఇంకా ఎన్నో విజయాల పథంలో
ముందుకెళ్లాలని ఆకాంక్షిస్తూ...
సువ్వాడ తవుడు గారి
ఆశీస్సులతో
బాలాజీ మెడికల్స్
మామిడిపల్లి, గంగన్నదొరవలస - సాలూరు మండలం
ప్రొ॥ సువ్వాడ శ్యామ్ సుందర్ రావు

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025
బొత్స జయప్రకాశ్
చైర్మన్, పి.ఎ.సి.ఎస్
మరియు సిబ్బంది,
ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం
పెదపదం - సాలూరు మండలం

45వ ప్రజాశక్తి వార్షికోత్సవ
శుభాకాంక్షలు
డా॥ కె.ప్రభాకరరావు
అసిస్టెంట్ సర్జన్ వెటర్నరీ, వెటర్నరీ డిస్పెన్సరీ,
మామిడిపల్లి, సాలూరు మండలం
మరియు
పారా స్టాఫ్, వెటర్నరీ అసిస్టెంట్లు,
మామిడిపల్లి, పార్వతీపురం మన్యం జిల్లా

మానవ మూర్తికి
అశ్రు నీరాజనాలు
మీరు మా నుండి దూరమై 19 ఏళ్ళు అయినా
మీరు చూపించిన ప్రేమ మమతానురాగాలు
మా మదిలో ఇప్పటికీ పదిలంగానే ఉన్నాయి.
ఆ మధుర జ్ఞాపకాలు ఇప్పటికీ మా మదిలో
మెదులుతూనే ఉన్నాయి. మీ...
కీ॥శే॥ పెంటపాటి కళావతి గారు
పార్వతీపురం
జననం : 1958 మరణం : 9-8-2008
కుటుంబ సభ్యులు
భర్త : పి.సూర్యారావు, జ్యోతి
కుమారుడు - కోడలు : పి.సాయికిరణ్, నీలిమ
హెచ్.పి. గ్యాస్ డీలర్స్ - నెయ్యిలవీధి, పార్వతీపురం

అక్షరాయుధ యోధుడు మోటూరు హనుమంతరావు

మోటూరు హనుమంతరావు విప్లవ జీవితంలో విలక్షణ వ్యక్తిత్వాంశాలూ మదిలో మెదులుతాయి. ప్రజాశక్తి స్థాపన, పరిరక్షణ, నిర్వహణ, విస్తరణ అన్నింటితో ఆయనది అవినాభావ సంబంధం. ఆయన ప్రజాశక్తికి పర్యాయపదం. అక్షరాలను ఆయుధంగా చేసుకున్నారు. సమాజంలోని సమస్యల పొట్టచీల్చి ప్రజాకోణాన్ని ఆవిష్కరించారు. సంపాదకుడు గానూ సారథిగానూ సుదీర్ఘకాలం పాటు ఆయన ఈ పత్రికకు ఆద్యుడూ బాధ్యుడూ కూడా.

1917లో గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా వెల్లటూరులో పేద రైతు కుటుంబంలో పుట్టిన ఎంహెచ్ పాఠశాల దశలోనే స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకున్నారు. 1930 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్రధారి. 1943లోనే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అయ్యారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన ఆ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్రధారి అయ్యారు. కొరటాల సత్యనారాయణతో సహా ఎందరికో పార్టీ సభ్యత్వం ఇచ్చారు. కళా సాహిత్యాల పట్ల ప్రత్యేకాసక్తి గల ఎంహెచ్ ప్రజానాట్యమండలికి మార్గదర్శకుడుగా ప్రజా కళా సృజనకు దోహద పడ్డారు. శ్రీశ్రీ మొదలుకొని నిన్నమొన్నటి యువ రచయితల వరకూ ఎందరితోనో ఆయనకు అనుబంధముంది. జమున మొదలుకొని శారద వరకూ గుమ్మడి నుంచి మాదాల రంగారావు వరకూ భిన్నతరాల నటీనటులు ఆయనకు సుపరిచితులే. వాస్తవానికి ఆయనలో ఆఖరి వరకూ కనిపించని కళాకారుడుండేవాడు. దిగంబర కవిత్వం నిరసన పేరుతో సభ్యతా ప్రమాణాలను కూడా తోసిపుచ్చే కసిత్వంగా తయారై తర్వాత విరసంలోకి పయనం కట్టినప్పుడు జరిగిన చర్చలో ఆయన పాత్ర చాలా కీలకమైంది. సాహిత్యోద్యమంపై మార్క్సిస్టు అవగాహన పేరుతో ఆయన రాసిన పుస్తకం చాలా విలువైంది.

1948లో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుగా ఎన్నికైన ఎంహెచ్ అనేక కీలకమైన తీర్మానాలూ, నివేదికలూ, పత్రాల రూపకల్పనలో ముఖ్య పాత్రవహించారు. నిర్బంధాల, నిషేధాల మధ్య రహస్యంగా పనిచేస్తూ వీర తెలంగాణా సాయుధ పోరాటానికి సహాయమందించారు.అప్పటి ప్రజాశక్తి పత్రిక ప్రభుత్వ దాడిలో ధ్వంసమైన తర్వాత 'జనత' పత్రిక తీసుకురావడానికి తొలి సన్నాహాలు చేశారు. ఇంతలోనే 1949 మేలో అరెస్టయ్యారు. నరక కూపాలుగా రాక్షసత్వ కేంద్రాలుగా వున్న నాటి జైళ్లలో కూడా వీరోచిత పోరాటాలలో పాల్గొని అమరులైన వారి సరసనే ఆయనా వున్నారు. 1952లో విడుదలైన వెంటనే రేపల్లె నియోజక వర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి అప్పటి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్ర మౌళిపై విజయం సాధించారు. విశాలాంధ్ర కోసం అనేక కరపత్రాలు, పుస్తకాలు రాశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభలో ఉప నాయకులుగానూ బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల పోరాటంలోనూ, తర్వాత కూడా పార్టీ ప్రచారానికి శక్తివంతమైన ప్రచారాయుధాలందించారు. సమైక్య రాష్ట్ర సాధనకై పోరాడుతున్న నాటి సందర్భానికి తగినట్టు 'విశాలాంధ్ర' పత్రికను ప్రారంభించగా 1953 జూన్‌లో ఆయన సంపాదకుడుగా ఎన్నికయ్యారు. నాటి నుంచి అర్ధశతాబ్ది పాటు వెలువడిన పార్టీ పత్రికలన్నింటిలోనూ ఆయన ప్రత్యక్ష పాత్ర వుంది. కారాగారంలో వున్నా రహస్య జీవితంలో వున్నా శాసనసభ్యునిగా వున్నా పార్టీ కార్యదర్శిగా వున్నా విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తి దిన, వార పత్రికలన్నింటికీ ఆయన జీవనాడి అయ్యారు. రాజకీయ విధానాన్ని సూటిగా వివరించడంలోనూ, కమ్యూనిస్టులపై దుష్ప్రచారాలను శక్తివంతంగా తిప్పికొట్టడంలోనూ ఆయనది ఒక గొప్ప వరవడి.

యాభయ్యవ దశకంలో కమ్యూనిస్టులపై కాంగ్రెస్ అనేక నీచాతినీచమైన దాడులకు దిగినప్పుడు దాన్ని అక్షరాయుధాలతో వమ్ము చేయడంలో ఎంహెచ్ పాత్ర మరపురానిది. విశ్వవిద్యాలయాల్లో చదువుకోకపోయినా కుటుంబానికి కూడా పాండిత్య నేపథ్యం లేకపోయినా స్వయం కృషితోనే ఆయన భాషా పాటవం పెంచుకున్నారు. జనంలోంచి వచ్చిన మనిషి గనక మాటకు వుండే తూకం ఆయనకు బాగా తెలుసు. అంతకుముందు మద్దుకూరి చంద్రం కూడా సంపాదకుడుగా సులభ శైలిలో రాస్తాడని పేరున్నా ఎంహెచ్ రాజకీయ వాదోపవాదాలలో నిశితమైన వినూత్న శైలి ప్రవేశపెట్టారు. దానికి ప్రాణం వర్గ చైతన్యం కాగా దాని శక్తి రాజకీయ విధానం. మహాకవి శ్రీశ్రీ కవిత్వంలో తెలుగు భాషను పోరాట భాషగా చేస్తే ఎంహెచ్ కలం రాజకీయ వర్గ చైతన్య భరితమైన భావజాలానికి పద సంపదను సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు పండితులూ అనేక మంది వుండొచ్చు. కాని ఆ భాషను సిద్ధాంత రాజకీయ ప్రచారానికి శక్తిమంతంగా వాడుకోదగిన వారు తక్కువే. ఈ విషయంలో ఎంహెచ్, మాకినేని బసవపున్నయ్య అగ్రగణ్యులు. గ్రామీణ జీవితంలోని సహజ భాషను ప్రాచీన శతకాలు, అధునిక సాహిత్యాలలోని భాషా ప్రయోగాలనూ మేళవించారు. దానికి ఆధునికాంగ్ల పోకడలను కలగలిపారు. అన్నిటినీ మించి మార్క్సిస్టు భావజాలాన్ని మేళవించారు. ఈ ప్రయోగాలతో వారు అతి శక్తివంతమైన రాజకీయ భాషను వాడుకలోకి తెచ్చారు. 'తీరు తెన్నులు' పేరుతో ఎంహెచ్ విశాలాంధ్రలో నిర్వహించిన శీర్షిక అప్పట్లో ప్రసిద్ధం. దారీ తెన్నూ అన్న మాట అంతకుముందు ఎక్కువగా వుంటే దాన్ని తీరు తెన్నులుగా ఆయన వాడుకలోకి తెచ్చిన మాటకు మొదట భాషావేత్తలు అభ్యంతరాలు పెట్టారు గాని ఆచరణలో అదే నిలబడిపోయింది.

విశాలాంధ్ర తర్వాత జనశక్తి కాలంలోనూ ఎంహెచ్ కలం పదునైన రచనలే అందించింది. రాష్ట్రంలో సిపిఎంకు ఆయన తొలి కార్యదర్శిగా ఎన్నికై పద్దెనిమిది సంవత్సరాలు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలోనే నక్సలైట్ విచ్ఛిన్నాన్ని సైద్ధాంతికం గానూ నిర్మాణ

హైదరాబాద్ ఎడిషన్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మోటూరు హనుమంతరావు

పరంగానూ ఎదుర్కొని పార్టీని కంటికి రెప్పలా కాపాడేందుకు అగ్రగామిగా నిలిచారు. వాస్తవానికి 1964, 1968 రెండు సందర్భాల్లోనూ రాష్ట్రంలో సిపిఎం పునాదిని పరిరక్షించడంలోనూ, రాజకీయ వైఖరిని చాటిచెప్పడంలోనూ ఆయనదే ప్రథమ పాత్ర. ఈ పోరాట క్రమంలోనే ఆయన భాష పదునెక్కింది. వర్గ నైశిత్యం ఇనుమడించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద అతివాదాలకు ఎడాపెడ ధోరణులని ఆయనే నామకరణం చేశారు. సూత్రబద్ధం, కంకణధారులుగా పనిచేయడం, నికరంగా నిలబడటం, సలాం గొట్టడం వంటి పదాలను ఆయన బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. పడికట్టు పదాలు, కమ్యూనిస్టు పరిభాష అని గేలి చేసే అనేకమంది దాని వెనక వుండే సిద్ధాంత బలాన్ని సహించలేకనే అలా మాట్లాడుతుంటారు. కాని మళ్లీ ఆ పదాలనే పట్టుకు వేళ్లాడుతుంటారు! పదాలమధ్య దీరాలివ్వడం ద్వారా అదనపు భావాన్ని స్ఫురింపజేయడం ఆయన విధానం. 'కష్టజీవుల కడుపు గొట్టడం ప్రజాస్వామ్యమూ, దాన్ని ప్రతిఘటించడం ఫాసిజమూనా?' అన్నప్పుడు వేరే వ్యాఖ్య లేకుండానే భావం చేరిపోతుంది. 'వీర తెలంగాణా యోధులు ఎత్తినవి తెల్ల జండాలు కాదు: ఎర్రజండాలు' వంటి శీర్షికలు రాజకీయంగా ఉగ్రూతలూపేవి. 'సంక్షోభంలో సంక్రాంతి', 'యువతరానికి వెలుగుబాట సోషలిజం', 'కారు చీకటిలో కాంతిరేఖలు', 'విశాలాంధ్రలో విషాదఛాయలు' వంటి శీర్షికలన్నీ బాగా ఆకర్షించాయి.

1964, 1966లలో కూడా ఎంహెచ్ మళ్లీ జైలు జీవితం అనుభవించారు. 1975-77 మధ్య ఇందిరాగాంధీ ఎమర్జన్సీ కాలంలో కఠోరమైన రహస్య జీవితం గడిపారు. ఆయనను అరెస్టు చేసేందుకు అప్పటి జలగం వెంగళరావు ప్రభుత్వం వారంటు జారీచేసి ఇంటిగోడపై అతికించి కక్షగట్టి వ్యవహరించింది. వాటన్నిటి మధ్య అజ్ఞాత జీవితం గడుపుతూనే ఆయన అత్యవసర పరిస్థితిపై అక్షరాయుధాలు కురిపించారు. 'అంజి' అన్న చిన్నప్పటి పేరుతో ఇందిరా, సంజయ్‌ల నిరంకుశ పాలనను అపహాస్యం చేసే రచనలు చేశారు. సంజయ్ గాంధీని బాలభానుడని కాంగ్రెస్ నేతలు ఆకాశానికెత్తుతుంటే 'రాజు వెడలె' పేరుతో ఆయన వ్యంగ్య రచన చేస్తూ 'అయితే సాయింత్రం కనిపించడు కదా' అని ప్రశ్నించారు! సెన్సార్ నిబంధనలను ధిక్కరించి ప్రజాశక్తి వారపత్రిక వాటిని ప్రచురించడం అప్పట్లో పెద్ద సంచలనం. మరో వైపున ఆ కాలంలోనే సిపిఎం 'రావు' పేరుతో రాజకీయంగా ఉత్తేజం కలిగించే పలు రచనలతో పాటు రోజెన్ బర్గుల జీవిత కథను ధారావాహికంగా రాసి ప్రచురించారు. 1981 అఖిలపక్ష ఉద్యమం సందర్భంలోనూ అదేవిధంగా ఉత్తేజమిచ్చారు. అదే సంవత్సరం ప్రజాశక్తి దినపత్రిక పున: ప్రారంభమైనప్పుడు రాష్ట్రకార్యదర్శిగానూ, శాసనమండలి సభ్యుడుగానూ వుంటూనే పత్రికా బాధ్యతలు కూడా నిర్వహించాలని పార్టీ చేసిన నిర్ణయాన్ని శక్తివంచనలేకుండా అమలు జరిపారు.

ప్రజాశక్తి దినపత్రికను ప్రజలందరి పత్రికగా తీర్చిదిద్దే సందర్భంలో సమతుల్యత దెబ్బతినకుండా చూసేందుకు ఆయన ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. వాస్తవికత, వార్తా ప్రాధాన్యత, రాజకీయ దృష్టి ఏదీ దెబ్బతినకుండా సమాచారం అందించాలని తాపత్రయపడేవారు. 1984లో ఎన్‌టిఆర్‌ను నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచిన సందర్భంలో సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం నెలరోజులూ దానిపైనే సంపాదకీయాలు రాస్తూ వచ్చారు. మరో వైపున ఆ పోరాటంలో ఉపన్యాసకునిగానూ అన్ని చోట్లా పర్యటించారు. ఆయనెప్పుడూ ఈ ద్వంద్వ బాధ్యతా పోషణ చేస్తూనే వచ్చారు. మరీ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలపై దాడులు, హత్యాకాండలు జరిగినప్పుడు హుటాహుటిన తరలివెళ్ళేవారు. అక్కడ దారుణాన్ని ఖండించి రావడంతో పాటు పత్రికలోనూ రాసేవారు. అందుకే ఆయన సవ్యసాచి. రాజీలేని వర్గ పటిమకు మారుపేరైన ఎంహెచ్, దివాళాకోరు ధోరణులను ఎప్పుడూ సహించేవారు కాదు. 'చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతుంది. బతికిన చేప ఎదురీదుతుంది' అనేది ఆయన తరచూ చేసే ప్రయోగం. పార్టీపై దుష్ప్రచారం చేసేవారినుద్దేశించి 'గాజుకొంపల్లో కూచుని రాళ్లు రువ్వడం' అనేవారు(అద్దాల మేడలో అనకుండా గాజుకొంప అనడం ఆయన జీవద్భాషలో భాగం) 1986లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనా పత్రిక బాధ్యతలను నిర్వహిస్తూ వచ్చారు. ఇంచుమించు అప్పుడే సోవియట్‌లో గోర్బచెవ్ నాయకత్వంలోకొచ్చాక ప్రవేశపెట్టిన దిగజారుడు విధానాలు ఆయనకు చాలా ఆగ్రహావేదనలు కలిగించాయి. వాటిని ఇక్కడ కొందరు ఆకాశానికెత్తుతుంటే ఆయన వాటి ప్రమాదకర పోకడలను గురించి హెచ్చరిస్తూ వచ్చారు. ధర్మరాజు జూదంలో ద్రౌపదితో సహా అన్నింటినీ పణంగా పెట్టినట్టు గోర్బచెవ్ సోషలిజానికే తిలోదకాలిస్తున్నాడని ముందుగా హెచ్చరించిన వారిలో ఆయన ముఖ్యులు. చివరకు 1991 ఆగస్టులో ఆ దేశమే విచ్ఛిన్నమైన తర్వాత కూడా సోషలిజం అజేయమని దృఢంగా ప్రకటించిన ధీమంతుడు ఎంహెచ్. ప్రజాశక్తి సంపాదకుడు గానే గాక నిర్వాహక సంస్థ కన్వీనర్ గానూ ఎంహెచ్ దానికి సంబంధించిన ప్రతి చిన్న నిర్ణయం లోనూ భాగస్వామిగా వున్నారు. ఏదైనా లోతుగా పరిశీలించి అన్ని కోణాల నుంచీ ఆలోచించి అడుగు వేయడం తప్ప హడావుడి ఆయనకు తెలియదు. మధ్యలో కొంత కాలం చిక్కులెదుర్కొని పత్రిక నాలుగు పేజీలకు తగ్గినా మళ్లీ నిలదొక్కుకుని మరింత విస్తరణ దిశగా ప్రజాశక్తిని నడవడంలో పార్టీ, పత్రిక సహచరులతో పాటు ఆయన పాత్రా ప్రధానమైంది. రాజకీయ పత్రికలు నడపడం కష్టమన్న మాటను పూర్వపక్షం చేస్తూ ప్రజాశక్తి ఈ రోజు తొమ్మిది ఎడిషన్లుగా వెలువడుతున్నదంటే దీని వెనుక ఎంహెచ్ కృషి అమోఘం. పత్రికతో పాటు అందులో పనిచేసే సిబ్బందిని కన్నబిడ్డల్లా ప్రేమిస్తూ వారి కష్టసుఖాలకు ప్రతిస్పందిస్తూ ఆయన అందరికీ పెద్దదిక్కుగా నిలిచారు. మరోవైపున శ్రుతిమించిన స్వార్థంతో దిగజారిన వారిని అంతే గట్టిగా ఈసడించుకున్నారు. ప్రజా జీవితంలో ప్రమాణాలకు ఆయన పెట్టింది పేరు. ఎన్ని బాధ్యతలు నిర్వహించినా వీసమెత్తు విమర్శలకు ఆస్కారమివ్వకుండా జీవితం గడిపారు. అందుకే ఆయన పట్ల కమ్యూనిస్టులే గాక అన్ని పార్టీల వారూ అమితమైన గౌరవం ప్రదర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోనేగాక దేశవ్యాపితంగానూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సరైన దిశలో నడపడానికి అంకితమైన అగ్రనేతలలో ఆయన ఒకరుగా నిలిచిపోయారు. 1943లో గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మొదలైన ఆయన జీవన ప్రస్థానం అరవయ్యేళ్ల పాటు అదే బాటలో అంకితభావంతో నడిచి 1998లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యత్వం వరకూ సాగింది. ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకుడైన ఎంహెచ్ దాని విస్తరణను కళ్లారా చూసి సంతోషించగలిగారు. ఆయన కుటుంబం యావత్తూ ముఖ్యంగా సతీమణి ఉదయంగారు, కుమార్తెలు డాక్టర్లు టాన్యా, ఉష, అల్లుళ్లు రంగారావు, సుధాకర్ తదితరులందరూ కమ్యూనిస్టు ఉద్యమ పథంలోనే కొనసాగారు. ప్రజాశక్తిని, ప్రజా ఉద్యమాన్ని కుటుంబంగా భావించిన ఎంహెచ్ నుంచి స్ఫూర్తి పొందిన వారంతా ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి దీక్షాబద్ధులై వున్నారు.

- తెలకపల్లి రవి

78 ఏళ్ల స్వాతంత్ర్య భారతం.. ఏం అనుకున్నాం? ఏం సాధించాం!

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు. ఒక దేశం అభివృద్ధి దశా దిశల గురించి మాట్లాడుకోవటానికి, సమీక్షించుకోవటానికి ఇది చాలా సుదీర్ఘమైన సమయం. 200 ఏళ్ల పాటు అంటే- ఓ పది తరాల పాటు సాగిన పరాయి పాలనలో మగ్గిపోయిన దేశం స్వేచ్ఛావాయువులు పీల్చుకోవటమే స్వాతంత్ర్యం సాధించిన మొట్టమొదటి విజయం. మన మీద ఇంకెవ్వరూ ఆంక్షలు పెట్టబోరు, మన మీద ఇంకెవ్వరూ అధికారం చెలాయించబోరు అనుకోవటమే గొప్ప సంతోష సంరంభం! అలా అనుకోవటంతోనే సరిపోదు. మన పాలన ఎలా ఉండాలో, ఎవరెవరికి ఎలాంటి స్థానం ఉండాలో నిర్ణయించుకోవాలి. అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలి. ఆ ప్రతిఫలాలు అందరి చేతికీ అందాలి. అదీ,స్వాతంత్ర్య దేశపు కర్తవ్యం. అందుకోసం ఏమనుకున్నాం? ఇన్నేళ్లలో ఏమి సాధించాం అనేది అవలోకనం చేసుకోవాలి. ఆ నేపథ్యంలోనే ఈ ప్రత్యేక కథనం.

మన పాలన ఏ ప్రతిపాదికన సాగాలో, ఏయే నియమ నిబంధనలు ఉండాలో ఒక మార్గదర్శి కావాలి. అదే రాజ్యాంగం. రాజ్యాంగం తయారీకి 1946 డిసెంబరు 9వ తేదీన అంటే- మనం స్వాతంత్ర్యం పొందటానికి ముందే రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ రచనా సంఘానికి అధ్యక్షుడుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నియామకం అయ్యారు. మొత్తం 11 సెషన్లుగా 165 రోజుల పాటు చర్చ జరిగింది. ఏ నిబంధన ఎందుకు చేర్చాలో, ఏ అంశం ఎలా ఉండాలో సుదీర్ఘంగా చర్చించారు.

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగ రచనకు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమల్లోకి వచ్చింది. 'ప్రజలే పాలకులు' అన్నది రాజ్యాంగంలోని కీలకాంశం. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేయాలి. స్వాతంత్ర్య ఉద్యమం ద్వారా ఏయే ఆశలూ ఆకాంక్షలూ నెరవేరతాయని ప్రజలు అనుకున్నారో వాటిని సాధించాలి. దీనికి మన రాజ్యాంగం దిశా నిర్దేశం చేయాలి.

1947 నాటికి ఇదీ పరిస్థితి!

స్వాతంత్ర్యం వచ్చేనాటికి మన దేశం అన్ని రంగాల్లో వెనకబడి ఉంది. బ్రిటీషు సామ్రాజ్యవాదులు మన దేశాన్ని తమ అవసరాలను తీర్చే పెరటిదొడ్డిలా ఉపయోగించుకున్నారు. బ్రిటన్‌కి ఏ పంటలు అవసరమో ఆ పంటలను ఇక్కడ పండించారు. వాళ్ల వ్యాపార వ్యవహారాలకు ఏ నిర్మాణాలు అవసరమో వాటినే ఇక్కడ నిర్మించారు. బ్రిటీషు వలస దేశాలకు మన వాళ్లను ఓడల్లో కుక్కి, కూలీలుగా పంపించారు. సంపదను తరలించుకుపోవటానికి రైల్వే మార్గాలు, పాలన సాగించటానికి పరిపాలనా భవనాలూ తప్ప ఇంకేమీ లేవు. కొన్ని విద్యా, వైద్య సంస్థలు మాత్రం ఏర్పడి ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారత ప్రజలందరి అవసరాలను దృష్టిలో పెట్టుకొని, అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టడం స్వదేశీ పాలనలో ముఖ్య కర్తవ్యం అయింది.

నూటికి 90 శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి జీవించేవారు. వ్యవసాయం పూర్తిగా వర్షాధారితం. వానలొచ్చి చెరువులు నిండితే పంటలు. లేకుంటే కరువు. వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి చాలా తక్కువ. రెండు మూడేళ్లు వరుసగా వర్షాలు సకాలంలో రాకపోయినా, వరదలు ముంచెత్తినా తిండి గింజలకు తీవ్రమైన కొరత ఏర్పడేది. కాబట్టి - సాగునీటి ప్రాజెక్టులు చేపట్టడం కీలక కర్తవ్యం అయింది. వ్యవసాయ రంగంలో దిగుబడిని పెంచే విత్తనాలు, సాగు పద్ధతులు తీసుకురావటం దేశభక్తియుత కార్యక్రమంగా మారింది. భాక్రానంగల్, హీరాకుడ్, నాగార్జునసాగర్ వంటి బహుళార్థక ప్రాజెక్టులు నిర్మితమయ్యాయి. దశల వారీగా లక్ష్యాలను సాధించటానికి పంచవర్ష ప్రణాళికలు దోహదపడ్డాయి. తిండి గింజలకు కటకటలాడిన స్థాయి నుంచి మిగులు సాధించే స్థితికి చేరాం.

గ్రామస్వరాజ్యం ఏమైంది?

గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు అన్నారు మహాత్మాగాంధీ. అలాంటి గ్రామాలు ఇప్పుడు వెలవెలపోతున్నాయి. గ్రామ స్వరాజ్యం అన్న మాట పూర్తిగా అర్థం కోల్పోయింది. గ్రామాలను, వ్యవసాయాన్ని కేంద్రంగా చేసుకొని, అభివృద్ధి సాగితే- నేడు నగరాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం దొరికేది. ఉపాధికి కొరత లేకుండా ఉండేది. స్వాతంత్ర్య భారతదేశం నెమ్మదిగా నిర్మించుకుంటూ వచ్చిన వ్యవస్థలన్నీ ప్రయివేటీకరణ విధానాలు పెచ్చరిల్లాక- ధ్వంసమైపోయాయి. ప్రభుత్వ విద్య, ప్రభుత్వ వైద్యం నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఫలితంగా ఊళ్లూ పట్టణాలూ నగరాల వైపు వెల్లువెత్తుతున్నాయి. ఇది తీవ్రమైన ఆర్థిక వ్యత్యాసాలకు, సమస్యలకు దారితీస్తోంది. నిధులను తగ్గించటంతో ఉపాధి హామీ చట్టం సైతం గత కొన్నేళ్లుగా నీరసించిపోతోంది. గ్రామాలు కళకళలాడాలంటే వ్యవసాయానికి అన్నివిధాలా దన్ను అవసరం. రైతుకు సహాయంగా నిలవటం అంటే- దేశానికి సహాయంగా నిలబడటమే! అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాలు ఈ పనిచేస్తున్నాయి.

విద్యా వైద్య రంగాల్లో ...

స్వాతంత్ర్యం వచ్చే నాటికి మన ఆయు: ప్రమాణం 50 ఏళ్ల లోపే! ఇప్పుడు 70 ఏళ్లకు పెరిగింది. అప్పుడు ఒక్కో జంటకు 10 మంది పిల్లలు పుట్టినా.. అందులో ఎంతమంది బతికి బట్టకడతారో అన్న చింత ఉండేది. పేద కుటుంబాల్లో శిశుమరణాలు ఎక్కువగా ఉండేవి. వెయ్యికి 250 శిశు మరణాలు నమోదయ్యేవి. ఇప్పుడు ఆ సంఖ్య 30. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఇప్పుడు ఇది కూడా ఎక్కువే! కానీ విద్య, వైద్య రంగాలు రెండూ కార్పొరేటు శక్తుల చేతిల్లోకి వెళ్లిపోయాయి. తీవ్ర సమస్యతో ఆసుపత్రి పాలైనా, పిల్లలు ఇంటర్మీడియట్ స్థాయి చదువుకు వచ్చినా- లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. కోవిడ్ వంటి ఆరోగ్య సంక్షోభం తలెత్తినప్పుడు- ఆసుపత్రి ఖర్చుల కారణంగానే 10 శాతం కుటుంబాలు ఉన్నత మధ్యతరగతి నుంచి కింది తరగతిలోకి వచ్చేశాయని ఒక లెక్క. పిల్లలను కార్పొరేటు సంస్థల్లో చదివించే మధ్యతరగతి కుటుంబాల పరిస్థితీ ఇదే! విద్య అనంతరం ఏదో ఒక ఉద్యోగం, ఉపాధి లభిస్తే పర్లేదు. లేకుంటే ఆ కుటుంబాల ఆర్థికస్థితి అప్పుల్లో మునిగిపోయి ఉంటుంది. భారతీయ సగటు మధ్యతరగతి, సామాన్య కుటుంబాల్లో బయటికి కనిపించని సంక్షోభం ఇది. ముంచుకొస్తున్న ఆర్థిక సంక్షోభ ప్రమాదంలో- ఊడుతున్న ఉద్యోగాలు, తగ్గిపోతున్న క్యాంపస్ సెలక్షన్లూ మధ్యతరగతి కుటుంబాలకు ఆందోళన కలిగిస్తున్నాయి. స్థానికంగా పరిశ్రమలను, సాంకేతిక నైపుణ్యాలనూ అభివృద్ధి చేయని పాలకుల పాపం దేశంలో నిరుద్యోగం పెరగటానికి కారణమవుతుంది. విద్య, వైద్య రంగాలు రెండూ పూర్తిగా ప్రభుత్వరంగంలో ఉండటం, అందరికీ ఉచితంగా అందటం దేశ ప్రగతికి తిరుగులేని కొలమానం. మన దగ్గర అది రోజురోజుకీ ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేయబడుతోంది.

మహిళకు రక్షణేది?

అర్ధరాత్రి వేళ స్త్రీ ఒంటరిగా సంచరించగలిగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అన్నారు గాంధీ. వీధుల్లో కాదు కదా, ఇంట్లోనూ, పని ప్రాంతాల్లోనూ పట్టపగలు కూడా మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. ఏడాదికి 35 వేల మంది మహిళలు అత్యాచారానికి గురవుతున్నట్టు కేసులు నమోదవుతున్నాయి. మహిళలకు సురక్షితమైన 145 దేశాల వరుసలో మనది 135వ స్థానం కావటం సిగ్గుచేటు. ధర్మస్థలి వంటి క్షేత్రంలోనూ హత్యలూ అత్యాచారాలూ జరిగాయని, దశాబ్దాలు తరబడి ఈ దుష్కృత్యాలు వెలుగు చూడకుండా ఉన్నాయని తాజాగా జరుగుతున్న దర్యాప్తే దేశంలో స్త్రీల దుస్థితికి బలమైన సాక్ష్యం. కులపరమైన, మతపరమైన వివక్షలు, అభిప్రాయాలూ మహిళలపై ఇప్పటికీ బలవంతంగా రుద్దబడడం, వాటి ఆధారంగా స్త్రీలను ద్వితీయశ్రేణిలో చూడబడడం ఈ అకృత్యాలకు ప్రధానకారణం. స్త్రీలకు సమాన గౌరవమిచ్చే ఆధునిక భావజాలం పెరగటం చాలా అవసరం. మన ఇళ్ళల్లో, స్కూళ్లల్లో అలాంటి వాతావరణాన్ని ఇంతవరకూ నెలకొల్పలేకపోవటం ఒక సామాజిక వెనకబాటు. తిరోగమన భావాలు తీవ్రమవుతున్న చోట సమానత్వ నడకను సాధించటం కష్టతరమే కావొచ్చు. కానీ, అసాధ్యమైతే కాదు. 'స్త్రీలను పూజించే సంస్కృతి' అని గొప్పలు వల్లించటం కాదు; మనిషిని మనిషిలా చూడటం తొలుత అలవర్చుకోవాలి. తమకు వ్యతిరేకమైన అభిప్రాయాలను తిట్లతో, వ్యక్తిత్వ హననంతో కట్టడి చేయొచ్చని ద్వేషాన్ని పెంచే తత్వం ఇటీవల వ్యాప్తి చెందుతోంది. ఈ తరహా ధోరణిని సమాజానికి అన్నివిధాలా ప్రమాదకరం.

భావ ప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు..

ఒక దేశంలో పత్రికాస్వేచ్ఛ ఎలా ఉంది అన్న దానిని బట్టి ఆ దేశంలో భిన్నాభిప్రాయాలకు ఉన్న అవకాశాన్ని అంచనా వేయొచ్చు. బ్రిటీషు కాలంలో పత్రికా స్వేచ్ఛకు అవకాశం తక్కువ. అయినప్పటికీ- ఉన్న పరిమితుల మేర దేశ ప్రజలను ఉత్తేజితం చేయటానికి, ఉద్యమంలోకి రప్పించటానికి పత్రికలు గొప్ప పాత్ర నిర్వహించాయి. స్వాతంత్ర్యం తరువాత కూడా ఇదే అణచివేత ధోరణులు కొనసాగటం దారుణం. పత్రికా స్వేచ్ఛ అంశంలో మన దేశం స్థానం అంతర్జాతీయంగా ఏటేటా దిగజారుతోంది. 180 దేశాల జాబితాలో

(రెండవ పేజీ తరువాయి)

2021లో మన స్థానం 142 అయితే, 2024లో 159. జర్నలిస్టుల హత్యలు, జైళ్లలో బంధించటాలూ కొనసాగుతున్నాయి. హత్రాస్‌లో బాలిక హత్యాచారం అంశాన్ని రిపోర్టు చేయటానికి వెళ్లిన జర్నలిస్టు సాధ్విక్‌ని తప్పుడు కేసులు బనాయించి, జైల్లో పెట్టారు. మణిపూర్‌లో మహిళలపై దురంతాన్ని కవర్ చేయటానికి వీల్లేదని ప్రభుత్వం నిషేధం విధించింది. ఢిల్లీ దాడులు, రైతుల ఆందోళనలు రిపోర్టు చేసినందుకు జర్నలిస్టులపై దేశద్రోహం వంటి దారుణమైన కేసులు పెట్టారు. ప్రజాస్వామ్య దేశంలో ఇంత నిర్బంధమా? అని పౌర సమాజం విస్తుబోతోంది. ప్రభుత్వ చర్యలపై ప్రతికూల అభిప్రాయం ఏది వెల్లడించినా అది నేరంగా ప్రచారమవుతోంది. పాలకులు తాము చెప్పే కథనాలే ప్రజల్లో ప్రచారంలో ఉండాలన్న నిరంకుశ వైఖరితో వ్యవహరించటం పెరుగుతోంది. భిన్నాభిప్రాయాలను తొక్కి పెట్టడం, అణచివేయటం ఒక విధానంగా రూపుదిద్దుకుంటోంది. కనీస విచారణ లేకుండా ఏళ్ల తరబడి జైళ్లలో బంధించి, వేధించటం పాలకులకు సాధారణమైపోయింది. ఇది స్వాతంత్ర్య భారతదేశ లక్ష్యాలకు భిన్నమైన ధోరణి. అర్థవంతమైన, తార్కికమైన అనేక అభిప్రాయాల ఘర్షణతోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. అబద్ధాలతో, అణచివేతతో వేరే అభిప్రాయాన్ని నిర్మూలించాలనుకోవటం నిరంకుశత్వం అవుతుంది. అదే ఇప్పుడు పాలకుల్లో కనిపిస్తోంది.

రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు...

వందల ఏళ్ల పాటు పరాయి పాలనలో, వేల ఏళ్ల పాటు కుల వివక్షలో మగ్గిపోయిన సమాజం మనది. ఎన్నో సామాజిక, ఆర్థిక అంతరాలు ఒక ధోరణిగా కొనసాగిన దేశం మనది. అలాంటి చోట అందరికీ సమాన అవకాశాలు రావటం అంటే మాటలు కాదు. కేవలం ఆశతోనో, ఆదర్శంతోనో సాధ్యం కాదు. అదొక హక్కుగా ఉండాలి. అందుకే రాజ్యాంగంలో అణచివేయబడ్డ తరగతులకు ప్రత్యేక హక్కులు కల్పించారు. సమాన స్థాయికి వచ్చేదాకా ప్రత్యేక సదుపాయాలు నెలకొల్పారు. సమాజం మొత్తం బాగు పడాలనే ఉద్దేశంతో సంక్షేమం, సమానత్వం ఒక అంతర్లీన లక్షణంగా రాజ్యాంగం రూపొందింది. రాజ్యాంగం ఉద్దేశాలకు దాని పీఠిక అద్దం పడుతుంది. "భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా ప్రకటిస్తున్నాం. భారత ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని; ఆలోచన, భావ ప్రకటన, నమ్మకం, విశ్వాసం, ఆరాధనలో స్వేచ్ఛను; హోదా, అవకాశాల్లో సమానత్వాన్ని కల్పించి ప్రజలందరిలో సమైక్యతను, అఖండతా భావాన్ని, సౌభ్రాతృత్వ భావాన్ని, వ్యక్తి గౌరవాన్ని పెంపొందిస్తామని రాజ్యాంగ పరిషత్ ద్వారా ఈ 26 నవంబరు 1949న మాకు మేము రూపొందించుకొని సమర్పించుకున్నాం" అనటంలోనే గొప్ప ప్రజాస్వామిక భావన వ్యక్తమవుతుంది.

కానీ, ఇప్పుడు ఈ స్ఫూర్తికి తూట్లు పొడిచే ధోరణులు పెరిగాయి. మనది పాలనలో ఏ మతానికీ ప్రాతినిధ్యం ఇవ్వని రాజ్యాంగం. భిన్న సాంప్రదాయాలు, భిన్న సంస్కృతులు, భిన్న వేషభాషలూ ఉన్న దేశంలో.. అన్నింటిలో భారతీయతే మన ఏకత్వం. కానీ, ఇప్పుడు అధికారంలోకి మతతత్వం ప్రవేశించింది. అనేక గొంతులతో అనేక రంగాల్లోకి అది ప్రవేశిస్తోంది. బిజెపి హయాంలో అది విచ్చలవిడిగా రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తోంది. తమ చొరబాటుకు అడ్డంకిగా ఉందని ప్రవేశికలోని 'లౌకికం' అనే పదంపై ఆర్‌ఎస్‌ఎస్ దాడి చేస్తోంది. దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టే తీరుకు ఆటంకంగా ధ్వనిస్తుందని 'సామ్యవాదం' అనే మాటపై అభ్యంతరం తెలుపుతోంది. ఇది రాజ్యాంగ విలువలకు, లక్షణాలకు సమాధి కట్టే దుష్టంత్రం. మత ప్రమేయం లేని పాలన అధునిక సమాజాల లక్షణం. ప్రజలందరికీ సమాన అవకాశాలు ఉన్న భావన ప్రజాస్వామ్యానికి పునాది. వాస్తవానికి ఆచరణలో మనం సాధించాల్సింది చాలా ఉంది. అసమానతలు పోవాలంటే - రాజ్యాంగ ప్రవేశికలోని ప్రతి మాట యొక్క పరమార్థాన్ని సాధించాలి. దానికి భిన్నంగా అసలు ఆ భావనలే వద్దనటం మతతత్వ కార్పొరేటు వాదుల అవకాశవాదం. దానిని తిప్పికొట్టడం ప్రజాస్వామిక వాదుల కర్తవ్యం.

సత్యాజీ, ప్రజాశక్తి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు,
శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
పీడిక సుదర్శనరావు, సర్పంచ్,
మావుడి గ్రామ పంచాయతీ, సాలూరు మండలం

ప్రజాశక్తి
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవంజరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
కె.చంద్రబాబు
గిరిజన సంక్షేమాధికారి, కురుపాం,
పార్వతీపురం మన్యం జిల్లా

PRAJASAKTI 45 ANNIVERSARY 1981-2025
ప్రజాశక్తి
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం
అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా
దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
Eastern power
కె. మల్లిఖార్జున రావు
S.E, APEPDCL
EE's, Dy.EE's, AE's and JE's మరియు సిబ్బంది
తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ - పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో...
అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా,
ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ
పత్రికగా ముందుకు
సాగుతున్న ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఎస్. రాము
మేనేజర్
తోయక తమ్మయ్య
అకౌంటెంట్
పి. కృష్ణారావు
ఉద్యోగుల సంఘం అధ్యక్షులు
కె.భాస్కరరావు
ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు
కొండగొర్రి సంగం నాయుడు
సూపరింటెండెంట్, గోదాం
సేల్స్ మెన్స్‌లు, సిసిపిలు మరియు సిబ్బంది
గిరిజన సహకార సంస్థ (జిసిసి) - గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం మన్యం జిల్లా

45వ ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
షామిల్లులు
చలివేంద్ర రోడ్, వీరఘట్టం
ప్రొ॥ బూరాడ లక్ష్మీనారాయణ (చిన్న)
ప్రొ॥ నడికట్ల తిరుమలరావు

అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
రెడ్డి సురేష్
వైస్ ఎంపిపి, బాగువలస,
సాలూరు మండలం
శ్రీమతి రెడ్డి పద్మావతి
జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్పర్సన్,
విజయనగరం, బాగువలస.

45 ANNIVERSARY ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి
పార్వతీపురం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ
ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
జి. వెంకటరమణ
ఎఇ
మరియు సిబ్బంది - విద్యుత్‌శాఖ
కొమరాడ మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

45 ANNIVERSARY
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక పేద, బడుగు,
బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ
ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
పల్లా కొండలరావు
అరకు పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షులు, పాలకొండ

ప్రజాశక్తి
45
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
ఎం.మల్లిఖార్జునరావు
ఎంపిడిఓ
ఎస్.రమేష్
ఎంపిడిఓ (ఎఫ్ఏసి)
మరియు సిబ్బంది, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, కొమరాడ మండలం, పార్వతీపురం మన్యం జిల్లా


PRAJASAKTI 45 1981-2025 ANNIVERSARY
ప్రజాశక్తి
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే
శుభాకాంక్షలు
దిబ్బా రూబెను
ఆర్.ఓ
జి.వినయ్ కుమార్
ఆర్.ఐ-2
బి.ఈశ్వరరావు
ఆర్.ఐ
రెవెన్యూ విభాగం పురపాలక సంఘం - పార్వతీపురం మన్యం జిల్లా

ఎ.శ్యామ్ ప్రసాద్
కె.మంగమ్మ
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా,
ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనురాధ
సూపర్ వైజర్
ఎస్.లక్ష్మి
సూపర్ వైజర్
ఆర్.ధనలక్ష్మి
సూపర్ వైజర్
లీల
సూపర్ వైజర్
మరియు సిబ్బంది - అంగన్వాడీ సాలూరు ప్రాజెక్టు

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు,
శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే
శుభాకాంక్షలు
పువ్వల నాగేశ్వరరావు
వైసిపి సీనియర్ నాయకులు
పువ్వల ఈశ్వరమ్మ
మున్సిపల్ చైర్ పర్సన్, సాలూరు
పువ్వల శ్రీనివాస్ భరత్
వైసిపి యువజన నాయకులు,
అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్

భారత రాజ్యాంగమే సర్వోన్నతం

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ భిన్నమైన రూపాలలో అమలు జరుగుతున్నది. ప్రముఖ పాత్రికేయులు ప్రబీర్ పురకాయస్థ నాడు జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యా యలంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుడిగా అరెస్టు అయితే, నేడు న్యూస్ క్లిక్ సంపాదకుడిగా ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాస్తున్నారనే పేరుతో అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఈ నాటి కేంద్ర ప్రభుత్వ అప్రకటిత ఎమర్జన్సీ విధానాల నుండి దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత రాజకీయపార్టీలు, పౌరసంఘాలు, పౌరసమాజం, మేధావులపై ఉన్నది. రాజ్యాంగం సర్వోన్నతమైనది.

కెఎస్ లక్ష్మణరావు
శాసన మండలి మాజీ సభ్యులు

75 ఏళ్ల క్రితం అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం కాలపరీక్షకు తట్టుకుని నిలబడింది. 1945 తరువాత స్వాతంత్ర్యం పొందిన అనేక అభివృద్ధిచెందుతున్న దేశాలు, భారత దేశ ఇరుగు, పొరుగు రాజ్యాలు నియంతృత్వ రాజకీయ వ్యవస్థలను కొనసాగిస్తున్నప్పటికీ, భారతదేశం ప్రజాస్వామ్య రాజ్యంగా కొనసాగడానికి ఒక ముఖ్యకారణం రాజ్యాంగమే. కాని ఇటీవల కాలంలో రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాలపై దాడితోపాటు రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతున్నది. ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌కడోతో సహా అనేకమంది అధికారపార్టీ నాయకులు, పార్లమెంట్ సభ్యులు, సంఘ పరివార్ నాయకులు రాజ్యాంగ వ్యవస్థలపై దాడిచేయడం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నది. అందువలన ఇటీవల సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ అనేక సందర్భాలలో 'భారత రాజ్యాంగంమే సర్వోన్నతమైనది' అని ఉద్ఘాటించారు.

రాష్ట్రాల హక్కులు - సుప్రీంకోర్టు తీర్పు

గత దశాబ్దకాలంలో భారత సమాఖ్యలో రాష్ట్రాల హక్కులు హరిస్తూ, సమాఖ్య స్ఫూర్తిని నీరు గార్చారు. జిఎస్‌టి, పెద్దనోట్ల రద్దు, వ్యవసాయ చట్టాలు, జాతీయ విద్యా విధానం-2020, జమ్ము-కాశ్మీర్‌కు సంబంధించి 370వ ఆర్టికల్ రద్దు మొదలైన చర్యలన్నీ రాష్ట్రాల హక్కులు హరించడంలో భాగమే. తమిళనాడు ప్రభుత్వం తమ బిల్లులను గవర్నర్, రాష్ట్రపతి ఆమోందించడంలేదని సుప్రీం కోర్టులో కేసు వేసిన నేపథ్యంలో 2025 ఏప్రియల్ 8న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్థీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ చారిత్రాత్మకమైన తీర్పు చెప్పారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎస్ రవి 2020-23 మధ్య 12 బిల్లులను ఆమోదించలేదు. రెండు రాష్ట్రపతికి పంపి, 10 బిల్లులను వెనకకు పంపాడు. రాష్ట్ర శాసనసభ ఆ 10 బిల్లులను తిరిగి ఆమోదించి పంపితే, గవర్నర్ పెండింగ్‌లో పెట్టారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు 1952 నుండి యిచ్చిన 18 రాజ్యాంగ ధర్మాసన తీర్పులను, సర్కారియా కమిషన్, పూంచాకమిషన్, రాజమన్నార కమిషన్ నివేదికలను, పరిపాలన సంస్కరణల సంఘం రిపోర్టులను అధ్యయనం చేసి తీర్పు చెప్పింది. తమిళనాడు శాసన సభ ఆమోదించి పంపిన బిల్లులన్నీ ఆమోదం పొందినట్లేనని, ఇక నుండి 3నెలల లోగా బిల్లులకు ఆమోదం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్నది. దీనికోసం సుప్రీంకోర్టు రాజ్యాంగంలో ఆర్టికల్ 142 ఉపయోగించింది.

ఈ తీర్పుపట్ల దేశవ్యాపితంగా ప్రజాస్వామ్య వాదులు హర్షం వ్యక్తంచేశారు. కాని భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము రాష్ట్రపతికి, గవర్నర్లకు కాలపరిమితి మీరు ఎలా విధిస్తారు, అని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలు వేశారు. రాజ్యాంగంలో 143వ నిబంధన ఉపయోగించి రాష్ట్రపతి ఈ ప్రశ్న వేశారు. సుప్రీంకోర్టు తీర్పుకేంద్ర ప్రభుత్వానికి నచ్చకపోవడం వలనే రాష్ట్రపతి చేత ఈ ప్రశ్నలు అడిగించారని కొంతమంది రాజ్యాంగ నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్‌ధన్‌గడ్ 'సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేసినది. జడ్జీలు సూపర్‌పార్లమెంట్‌గా వ్యవహరిస్తున్నారు.' అని విమర్శించారు. సుప్రీంకోర్టుతీర్పు స్పష్టంగా రాజ్యాంగం సర్వోన్నతం అని చెప్పినది.

రాజ్యాంగం లౌకిక రాజ్యాంగమే

రాజ్యాంగ పీఠికలో గత 'లౌకిక, సామ్యవాద' భావనలు మొదటినుండి పీఠికలో లేవని, 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారని, వాటిని తొలగించాలని అనేకమంది బిజెపి నాయకులు, జిజెపి పార్లమెంట్ సభ్యులు ప్రకటనలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ కార్యదర్శి హోసబలె ఇటీవల ఆ మేరకు ప్రకటన చేశారు. ఆ రెండు పదాలు సంఘపరివార్‌కు ఏ మాత్రం నచ్చడం లేదు. రాజ్యాంగ నిర్మాతలు స్పష్టంగా సామ్యవాద, సంక్షేమ రాజ్యస్థాపనకు రాజ్యాంగం 4వ భాగంలో ఆదేశిక సూత్రాలు చేర్చారు. రాజ్యాంగం 3వ భాగంలో ప్రాథమిక హక్కులలో ఆర్టికల్ 25 నుండి 28వరకు మత స్వేచ్ఛను కల్పించి, భారతదేశం లౌకిక రాజ్యంగా ఉండాలని భావించారు. ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడు తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు, ఆచరించవచ్చు, ప్రచారం చేసుకోవచ్చు. 29, 30 ఆర్టికల్స్ ద్వారా భారతదేశంలో మైనార్టీలు తమ భాషను, లిపిని, సంస్కృతిని, విద్యను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశాలు కల్పించాయి. అందువలనే సుప్రీం కోర్టు కేశవనంద భారతి వర్సెస్ స్టేట్‌ఆఫ్ కేరళ కేసులో రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని నిర్వచించి, మౌలిక స్వరూప లక్షణాలలో 'లేకిక వాదాన్ని' కూడా పేర్కొన్నది. సుప్రీంకోర్టు ఎస్ఆర్ బొమ్మై వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో లౌకిక విధానం భారత రాజ్యాంగ ప్రాథమిక లక్షణంగా పేర్కొన్నది. ఆధునిక రాజ్యాలు మత రాజ్యాలుగా ఉంటే నియంతృత్వానికి దారి తీస్తుంది. లౌకిక రాజ్యాలుగా ఉంటేనే ప్రజాస్వామ్య రాజ్యాలుగా ఉండగలుగుతాయని వర్తమాన చరిత్ర నిరూపిస్తుంది.

అత్యవసర పరిస్థితి - నాడు

50 ఏళ్లక్రితం 1975 జూన్ 25న ఆనాటి కేంద్ర ప్రభుత్వం శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంలో విధించిన అత్యవసర పరిస్థితి దేశంలో నియంతృత్వానికి దారి తీసింది. 352వ నిబంధన ప్రకారం విధించిన అత్యవసర పరిస్థితి ప్రాథమిక హక్కును సస్పెండ్ చేసింది. మీసా, డిఫెన్స్‌ఆఫ్ ఇండియా చట్టాల ద్వారా లక్షలాదిమందిని అరెస్టులు చేసి జైళ్లలో పెట్టారు. 1973నుండి క్షీణించిన ఆర్థిక పరిస్థితులు, నిరుద్యోగం, అవినీతి, 1974 దేశవ్యాప్త రైల్వే సమ్మె, జయప్రకాష్ నారాయణ నాయకత్వంలో అవినీతి వ్యతిరేక ఉద్యమం, బెంగాల్‌లో అర్ధ-ఫాసిస్ట్ టెర్రర్ మొదలైన వాటితో పాటు 1975 జూన్ 12న రాయబరెలీ నియోజక వర్గం నుండి ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ప్రకటించడం అత్యవసర పరిస్థితికి దారి తీశాయి. 1975-77 మధ్య దేశవ్యాప్తంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు, ఢిల్లీవంటి ప్రదేశాలలో బ్యూటిఫికేషన్ పేరుతో వేలాది ఇళ్లను కూల్చి వేయడం వంటి దారుణాలు, అత్యాచా రాలు జరిగాయి. 1977 మార్చిలో జరిగిన ఎన్నికలలో ప్రజలు పరిపక్వత గలిగిన చైతన్యం ప్రదర్శించి అత్యవసర పరిస్థితికి కారణమైన కాంగ్రెస్‌ను, ఇందిరా గాంధీని ఓడించి జనతాపార్టీని, ఇతర పార్టీలను గెలిపిం చాయి. ప్రజలు ప్రాథమిక హక్కు లను, రాజ్యాం గాన్ని కాపాడుకుని, రాజ్యాంగమే సర్వోన్నతమైనదని నిరూపి ంచారు.

అప్రకటిత ఎమర్జెన్సీ -నేడు

సమకాలీన భారతదేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నదని అనేక మంది సామాజిక, రాజ్యాంగ నిపుణులు, ప్రజాస్వామ్య వాదులు భావిస్తున్నారు. నాడు 'మీసా' చట్టం అమలు చేయగా నేడు 'ఉపా' చట్టం క్రింద వేలాది మంది జైళ్లలో ఉన్నారు. ప్రొఫెసర్ సాయిబాబ, ఉమర్‌ఖలీద్ లే దీనికి ఉదాహరణ. భావప్రకటనా స్వేచ్ఛ హరించబడి ప్రాథమిక హక్కులు అణిచివేతకు గురవు తున్నాయి. గౌరి లంకేష్, కల్బుర్గి, గోవిందపన్సార్, నరేంద్రబోల్కర్ హత్యలే దీనికి తార్కాణం. నాడు పేదల గుడిసెలు కూల్చివేస్తే నేడు యుపి తో సహా అనేక రాష్ట్రాలలో బుల్డోజర్ పాలన జరుగుతున్నది. రాష్ట్రల హక్కులపై దాడి జరుగుతున్నది. లౌకిక వాదానికి భంగం కలుగుతున్నది. గోరక్షక దళాలపేరుతో మైనారిటీలు, దళితులపై నిరంతర దాడులు జరుగుతున్నాయి. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ భిన్నమైన రూపాలలో అమలు జరుగుతున్నది. ప్రముఖ పాత్రికేయులు ప్రబీర్ పురకాయస్థ నాడు జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యా యలంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుడిగా అరెస్టు అయితే, నేడు న్యూస్ క్లిక్ సంపాదకుడిగా ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాస్తున్నారనే పేరుతో అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఈ నాటి కేంద్ర ప్రభుత్వ అప్రకటిత ఎమర్జన్సీ విధానాల నుండి దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత రాజకీయపార్టీలు, పౌరసంఘాలు, పౌరసమాజం, మేధావులపై ఉన్నది. రాజ్యాంగం సర్వోన్నతమైనది.

ప్రజాశక్తి వెన్నుదన్ను బొమ్మారెడ్డి

అన్ని దశలలోనూ బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది.

1917లో కృష్ణాజిల్లా తేలప్రోలు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. 2006 అక్టోబరు 13న కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. ఆ ముగ్గురికి ఆయన కోరుకున్న పద్ధతిలోనే సంస్కరణ వివాహం జరిపించారు. తొమ్మిది పదుల నిండైన జీవితంలో అయిదు పదులు కమ్యూనిస్టు పత్రికా సంపాదకునిగా ప్రస్థానం సాగించారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి రావడంతో అందులో సబ్ ఎడిటర్‌గా చేరారు. కొన్నాళ్లకే పత్రికను ప్రభుత్వం నిషేధించినా బొమ్మారెడ్డి పత్రికా రంగాన్ని విడనాడలేదు. ఆనాటి 'ఆనంద వాణి' పత్రికకు వ్యాసాలు రాస్తుండేవారు. కమ్యూనిస్టు నాయకులందరూ అజ్ఞాత వాసంలోకి వెళ్లగా బొమ్మారెడ్డి మాత్రం గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం వద్ద రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహిస్తుండే వారు. అప్పట్లో 'జనత' పత్రికను ఉపయోగించుకోవలసిందిగా గంగినేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి కబురంపారు.

'జనత' పత్రికను కమ్యూనిస్టు పార్టీ తీసుకుని బొమ్మారెడ్డి, మా భూమి నాటక కర్త వాసిరెడ్డి భాస్కరరావును సంపాదక వర్గంగా నిర్వహించాడు. ఆలోగా విజయవాడలో పార్టీ నాయకులపై నిర్బంధం ముమ్మరం కావడంతో పత్రికను మూసేసి బొమ్మారెడ్డిని మద్రాసు వెళ్ళమని పార్టీ ఆదేశించింది. మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ ఒక లా విద్యార్థి పేరుతో 'సందేశం' అనే వార పత్రికను నడిపింది. బొమ్మారెడ్డి ఆ పత్రికలో కొద్దికాలం పనిచేశారు. ఇంతలో తాపీ ధర్మారావు గారి 'జనవాణి'లో చేరవలసిందిగా పార్టీ ఆదేశించింది. దాంతో బొమ్మారెడ్డి తాపీ ధర్మారావు కుమారుడు మోహనరావుతో కలిసి ఆ పత్రికలో పనిచేశాడు.

మద్రాసులో బొమ్మారెడ్డి లాంటి కమ్యూనిస్టుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా వుండేది. ఆంధ్రలో పార్టీమీద ప్రభుత్వ నిఘా ఎక్కువ కావడంతో నాయకులు మద్రాసుకొచ్చి తలదాచుకునేవారు. వారికి వసతి ఏర్పాట్లు చేసే బాధ్యత బొమ్మారెడ్డి లాంటి యువకులపై వుండేది. ఎప్పుడు పోలీసులు కన్ను తమపై పడుతుందోననే వాతావరణంలో నాయకులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. ఇంతలో తెలంగాణా పోరాటం ముగిసి ఆంధ్రలోకి తిరిగి వచ్చి పని చేయడానికి అనువైన పరిస్థితులేర్పడడంతో బొమ్మారెడ్డి విజయవాడ చేరుకుని 'ప్రజాశక్తి' వారపత్రికలో పనిచేయడం ప్రారంభించారు. విశాలాంధ్ర సంపాదకవర్గంలో చేరి పన్నెండేళ్లపాటు అంటే పార్టీలో చీలిక వచ్చేవరకు అందులో పనిచేశారు. చీలిక తరువాత సిపిఐ(ఎం) తరపున 'జనశక్తి' వార పత్రిక నిర్వహించబడుతుండేది. అప్పట్లో 'జనశక్తి' ఎడిటర్‌ను అరెస్టు చేయడంతో పత్రికా నిర్వహణ బాధ్యత పార్టీ బొమ్మారెడ్డికి అప్పగించింది. నాయకులు విడుదలైన తరువాత 'జనశక్తి' దినపత్రికగా మారినా కొన్నాళ్లకు అది మార్క్సిస్టు లెనినిస్టుల చేతికిపోయింది.

ఆ తరువాత 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదట కొంత కాలం నడిచి తరువాత ద్వైవార పత్రికగా, అటుపిమ్మట దినపత్రికగా మారింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై ఏడవ వసంతంలోకి అడుగిడిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి 'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది.

ప్రకృతి వనరులకు నిలయం మన్యం

మన్యం అంటే...అందం, ఆహ్లాదం. పచ్చదనంతో నిండిన ప్రకృతి సౌందర్యం. పక్షుల కిలకిలలు, గలగల పారే సెలయేళ్ళు.. ఆకాశాన్ని తాకుతూ కనిపించేలా ఎత్తయిన కొండలు. కోయిలమ్మ గానాలు.. నెమలమ్మ నాట్యాలు.. ఎటు చూసినా పచ్చదనంతో పర్యాటకుల మనసును పరవశింపజేసే ప్రకృతి అందాలకు ప్రతి రూపం.. అయితే ఇవి కేవలం బయటకి కనిపించే అందాలు మాత్రమే.. మరోవైపు అందని విద్య, అందుబాటులో లేని వైద్యం, దొరకని మంచి నీరు, అభివృద్ధికి నోచుకోని రహదారులు, శిథిలమైన ఇళ్లు ఇన్ని అవస్థలు నడుమ గిరిజన జీవనం. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా, ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది పాలకులు మారినా గిరిజనుల తల రాత మాత్రం మారలేదు. పాలకుల నిర్లక్ష్యం పుణ్యమా అని గిరిజనాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది.

• మెరుగుపడని విద్య, వైద్యం •కనుమరుగవుతున్న ఆచార వ్యవహారాలు

థింసా నృత్యం చేస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎల పరిధిలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, పాచిపెంట, పార్వతీపురం, మెంటాడ, సాలూరు, సీతంపేట మండలాల్లో సవర, గదబ, కొండదొర, జాతపు కులాల గిరిజనులు ఎక్కువగా జీవనం సాగిస్తున్నారు. ఆదివాసీ తెగల జీవన విధానం చాలా ఆసక్తికరమైనది. సంస్కృతి, సాంప్రదాయాలు విశిష్టమైనవి. సమాజంలో తరతరాలుగా వస్తున్న ప్రత్యేకమైన నమ్మకాలు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, పండగలు, ఆటపాటలు, వృత్తులు, కళలు, సాహిత్యం వంటి అనేక విషయాల సమాహారాన్ని గిరిజన సంస్కృతి సంప్రదాయాలుగా పిలవచ్చు.

పోడు పంట జీవనాధారం

తరతరాలుగా కొండపోడు పంటలను నమ్ముకున్న గిరిజనులు అధికంగా చిరుధాన్యాల సాగు చేస్తుంటారు. కొర్రలు, జొన్నలు, కందులు, గంటెలు, ఊదలు, సామలు, రాగులు, జనుములు, ఉలవలు పంటలు పండిస్తుంటారు. ప్రకృతి వ్యవసాయం చేస్తూ సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగు చేయడంతో మంచి గిరాకీ లభిస్తోంది. పోడు వ్యవసాయంతో పాటు చింత, జీడి పంటలపై కూడా ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

వారపు సంతల్లో అమ్మకాలు

సీజనల్ వారీగా పండే అటవీ ఫలాలను అమ్ముకునేందుకు వారం వారం జరిగే గిరిజన వారపు సంతలకు గిరిజనులు పిల్లాపాపలతో వెళ్తుంటారు. చింతపండు, సీతాఫలం, మామిడి పండ్లు, కొండచీపుర్లు, పనసపళ్ళు, నిమ్మకాయలు, బొగ్గులు, కర్రలు అడవి దుంపలు, పువ్వులు వంటివి అమ్మకం చేసి వచ్చిన డబ్బులతో వారానికి సరిపడే నిత్యావసర సరుకులను కొనుగోలు చేసి ఇంటికి తీసుకు వెళుతుంటారు.

ఆహారపు అలవాట్లు

ఆదివాసీలం ప్రధానంగా దంపుడు బియ్యం, గంటెలు, కొర్రలు, రాగులు, టెంక పిండి, జీలుగు పిండితో జావ చేసుకొని తాగుతారు. వీటితో పాటు అటవీ ప్రాంతంలో లభించే పలు రకాల ఆకు, దుంప కూరలను ఆహారపు అలవా టుగా చేసుకుంటారు. వీటిలో ఆరిక తేగలు, బోదంతం కూర, చేదు కూర, మేనగకూర, వెదురు కొమ్ములు, ఆరిక దుంపలు, అడవి దొండ కాయలు, చిట్టికూర, పూలేరు గుడ్లను కూరగా వండుకుంటారు.

పండగల్లో ప్రత్యేకత

ఆదివాసీలు నిరంతర శ్రమ జీవులు.. వీరు తీరిక వేళల్లో ఆటపాటలు ఆనందోత్సవాలకు కొదవ ఉండదు. పండగలు, పబ్బాలు వస్తే గిరిజన గూడెంలో ప్రజలకు పట్టరాని సంతోషం. వీరు నిర్వహించే పండగలు అన్నింటిలోనూ ప్రకృతి ఆరాధన అంతర్లీనంగా ఉంటుంది. వ్యవసాయం, అడవి ఫలసాయం సేకరణ, గ్రామ దేవతల పండుగలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆదివాసీలు ముఖ్యంగా కందికొత్తలు, ఆగం పండగ, కొండెం కొత్తలు, పిల్లి పండగ, టెంక కొత్తల పండగ లను జరుపుకుంటారు. డప్పు వాయిద్యాలతో గ్రామాల్లోని గిరిజనులంతా ఒక్కటై నిర్వహిస్తుంటారు. పురుషులు డప్పు వాయిద్యాలు, తుడుము వాయిస్తుంటే మహిళలు లయబద్ధంగా నృత్యాలు చేస్తుంటారు. గిరిజన గ్రామాల్లో తరతరాల సాంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది.

అలంకరణకు ప్రాధాన్యత

ఆదివాసీ గిరిజనులు పూర్వం నుంచి నేటి వరకు సంప్రదాయ వస్త్ర ధారణ, వస్తు అలంకరణకు ప్రాధాన్యత ఇస్తారు. ముక్కు, చెవులు, జుత్తుకు అలంకరణ వస్తువులు ధరిస్తారు. చెవి వాగులు, తమ్మెటలు, అనాగులు, ముక్కు చేసర్లు, దండ, కాళ్ల కడియాలు, మెడ, కాసుల హారం,

కట్నాలు లేని వివాహాలు

ఆదివాసీ ప్రాంతాల్లో వివాహ ఆచారాలు వింతగా ఉంటాయి. ప్రస్తుత రోజుల్లో మైదాన ప్రాంతంలో వరకట్నం భూతం వెంటాడుతున్నా ఆదివాసీ గ్రామాల్లో మాత్రం ఇందుకు భిన్నంగా వరుడు కుటుంబ సభ్యులు వధువుకు ఓలి (తిరుగుకట్నం) ఖర్చుల నిమిత్తం ఇచ్చే ఆచారం ఉంది. ఇందులో కుల ఆచారానికి కొంత భాగం ఇవ్వాల్సి ఉండగా మిగతా కట్నం సొమ్మును వివాహానికి ఖర్చు చేస్తారు.

ఆకట్టుకునే సంప్రదాయ నృత్యాలు

గిరిజనుల పండగలు, శుభకార్యాల్లో ప్రదర్శించే నృత్యాలు ఆకట్టుకుంటాయి. థింసా, కందికొత్తలు నృత్యాలలో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొంటారు. వెదురు కర్రలతో తయారు చేసిన తుడుము, మద్దిలి కిన్నెరా గజ్జలు కిల్ల నాగర, తాళాలు వంటి వస్తువులు ఉపయోగిస్తారు.

దరి చేరని పథకాలు.. అభివృద్ధికి నోచని గ్రామాలు

ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు విడుదల చేస్తున్న గిరిజన గూడేలు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. గిరిజన అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటిడిఎలలో ప్రగతి అంతంతమాత్రమే. ఏళ్ల గడుస్తున్నా గిరిజన గ్రామాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు దరిచేరడం లేదు. నేటికీ చాలా గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు మెరుగు పడని పరిస్థితి. ఏళ్ల తరబడి నమ్ముకొని సాగు చేస్తున్న పోడు భూములకు కూడా నేటి వరకు పట్టాలు పూర్తిస్థాయిలో అందనివారు ఎంతో మంది ఉన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి పాలకులు కృషి చేయాలి.

అభాగ్యులకు వరం..జట్టు ఆశ్రమం

ప్రజాశక్తి - గరుగుబిల్లి

మండలంలోని తోటపల్లి వద్ద 1961లో ఏర్పాటుచేసిన జట్టు ఆశ్రమం అభాగ్యులకు వరంగా మారింది. ఈ ఆశ్రమాన్ని తోటపల్లికి చెందిన డొల్లు గోపి నాయుడు, సన్యాసమ్మ కుమారుడు డొల్లు పారినాయుడు ఏర్పాటు చేశారు. చిన్నతనం నుంచి సామాజిక సేవే దీక్షగా ప్రకృతి పరిసరాలతో మమేకమై నడుచుకుంటూ సమాజ శ్రేయస్సు కోసం మనసులో భావాలను కార్యరూపంలో మార్చిన సమాజక శిల్పిగా రూపంతరం చెందారు. అయితే జట్టు ట్రస్ట్ ఆవిర్భావానికి ముందు వివిధ ప్రాంతాల్లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి మనసును కలిచి వేసిన సంఘటనలను మదిలో తలచుకుని మానవ మనుగడ, జీవన వైవిధ్యమనేది సక్రమంగా ఉండాలంటే తన చుట్టూ ఉన్న ప్రజలు, పరిసరాలు బాగుండాలని పరితపించి తన శక్తి మేరకు కృషి చేశారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రాంతంలో యువతను విద్యావంతులుగా తీర్చిదిద్ది, గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న మోసాల గూర్చి యువతకు మేలుకొల్పి గిరిజన ఉద్యమాలను, గిరిజన సంఘాలను తయారుచేసిన శిల్పిగా అనేక మంది ఉన్నతాధికారుల నుంచి ఎనలేని మన్నలు పొందారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తర్వాత దాతల సహకారంతో రెండెకరాల విస్తీర్ణం గల భూమిలో భవనం నిర్మించి 1998లో జస్టిఫైడ్ యాక్షన్ అండ్ ట్రైనింగ్ ఫర్ ట్రైబల్ అప్లిఫ్మెంట్ (జట్టు) అనే పేరుతో అదే సంవత్సరం ట్రస్ట్ రిజిస్ట్రేషన్ చేశారు. అప్పటి ఐటిడిఏ పిఒ బి.రాజశేఖర్, జిల్లా కలెక్టర్ టి.విజయకుమార్

కూరగాయలు సాగుచేస్తున్న జట్టు ఆశ్రమంలోని పిల్లలు

ప్రారంభించారు. ఆ తర్వాత 1999లో వావిలాల గోపాలకృష్ణయ్య, కె.దమయంతి మీదుగా జట్టు భావసమాఖ్య అనే మరో సంస్థను కూడా ప్రారంభించారు.

1998లో అనాథ పిల్లలకు, వృద్ధులకు ఆశ్రయం కల్పించాలని సంస్థ ప్రారంభించిన కొద్దికాలనికే ఆలనా, పాలనా కోల్పోయిన 72 మంది అనాథ పిల్లలకు అలాగే 42 మంది అభాగ్యులైన వృద్ధులకు ఆసరా కల్పించారు. ఆశ్రమంలో వంట బాధ్యతలు ఆయన భార్య పార్వతి చూసుకొనేవారు. 1998 నుంచి 2008 వరకు అనేకమైన పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాం. అందులో భాగంగా నాబార్డ్ సహకారంతో 500 ఎకరాల్లో మామిడి, సపోటా వంటి పండ్ల తోట వేశారు. భారత ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహకారంతో 3వేల మంది రైతులతో అర ఎకరా అన్నపూర్ణ పంటలను వేయించి కృషి చేశారు. అలాగే చాలా రాష్ట్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. 2006-07లో సెర్ప్ సహకారంతో పురుగుల మందులేని వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు చేశారు. అనంతరం 2008లో జట్టు ఆశ్రమాన్ని గ్రూప్ వన్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వెనిగండ్ల పద్మజ అక్కడే వాలంటీర్‌గా ఉంటానని నిర్ణయించుకోవడంతో ఆ బాధ్యతలు ఆమెకే అప్పగించడం జరిగింది. అనంతరం తోటపల్లిలో ప్రకృతి అతిథి దేవోభవ అనే ప్రాంగణం నిర్మించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గల రైతు సాధికార సంస్థ అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సహకారంతో 2016-17 నుంచి పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు చేశాం. ఒకప్పుడు మావోయిస్టు ఉద్యమాలకు కేంద్రంగా ఉన్నటువంటి కొండబారిడితో మొదలుపెట్టి ఇప్పటివరకు 130 గిరిజన గ్రామాలను బయోగ్రామాలుగా తీర్చిదిద్దడంలో జట్టు సంస్థ విరామం లేని కృషి చేసింది. ప్రస్తుతం 230 గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేస్తున్నారు.

భవిష్యత్ కార్యక్రమాలు

- విజన్ 2030 లో భాగంగా కొండలమీద వున్న ఊటనీటిని ఒడిసిపట్టి సాగునీరు అందించడం.
- గ్రామస్థాయిలో సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయానికి కావాల్సిన ఇన్పుట్స్ తయారు చేయడం. దీనిద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడంతోపాటు... ప్రకృతి వ్యవసాయం పూర్తిస్థాయిలో విస్తరింపజేయడం.
- గిరిజన ప్రాంతం అంతటినీ 'ప్రీ- కెమికల్ ఫీల్డ్'గా అభివృద్ధికి కృషి చేయడం.
- నేలలో సేంద్రియ కార్బనాన్ని 2 శాతం వరకు పెంచడం.

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి
పాటుపడుతూ ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో
45వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే
శుభాకాంక్షలు
రాధా కృష్ణమూర్తి
తహశీల్దార్, పాలకొండ

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు,
శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
సిహెచ్. ప్రసాద్
వ్యవసాయాధికారి, కొమరాడ
మరియు సిబ్బంది - వ్యవసాయశాఖ
కొమరాడ మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

45 ANNIVERSARY
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం
అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా
దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
పెద్దింటి ఫణీష్
మండల ఇంజినీరింగ్ అధికారి,
కొమరాడ మండలం
మరియు సిబ్బంది

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం
చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే
శుభాకాంక్షలు
భరత్‌కుమార్
తహశీల్దార్, మక్కువ
మరియు వీఆర్‌ఓలు, వీఆర్‌ఎలు, సిబ్బంది
తహశీల్దార్ కార్యాలయం - మక్కువ మండలం

ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
PRAJASAKTI 45 1981-2025 ANNIVERSARY
గంటా వరలక్ష్మి
కౌన్సిలర్, 20వ వార్డు
పాలకొండ
గంటా సంతోష్‌కుమార్
టిడిపి పట్టణ అధ్యక్షులు,
పాలకొండ

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 45 1981-2025 ANNIVERSARY
ప్రజాశక్తి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ
ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో 45వ వార్షికోత్సవం సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
W.V.S.S.Sarma
Dy.EE
G.Sankara Rao
AEE
P.Murtaja Vali
AEE
PR PIU Sub - Division, Saluru

ప్రజా సమస్యలపై నిరంతరం
అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా
దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
రత్నరాజ్, కమిషనర్,
నగర పంచాయతీ, పాలకొండ,
పార్వతీపురం మన్యం జిల్లా

శ్రీ విజయ
మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
డో.నెం.14-323, సాయినగర్,
యాలాం జంక్షన్, పాలకొండ,
పార్వతీపురం మన్యం జిల్లా - 532440
అపాయింట్‌మెంట్ కొరకు :
9297789789
కార్మికులు, కర్షకులు,
శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
గౌ॥ శ్రీమతి దూబ పద్మావతి గారు
మేనేజింగ్ డైరెక్టర్


PRAJASAKTI 45 1981-2025 ANNIVERSARY
ప్రజాశక్తి
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
టంకాల రామకృష్ణ నాయుడు
ఎపిఓ
టెక్నికల్ అసిస్టెంట్లు, ఇసిలు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు
మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం - సాలూరు, పార్వతీపురం మన్యం జిల్లా

అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

శ్రీమతి కె.జయమ్మ
ఎపిఎం, సాలూరు
మరియు CCలు, VOAలు, SHG గ్రూపులు
మండల మహిళా సమాఖ్య (వెలుగు) - సాలూరు

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం
చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు

కె.భారతి
ఎపిఎం, వెలుగు
సిసిలు మరియు సిబ్బంది
మండల మహిళా సమాఖ్య
వెలుగు
సీతానగరం మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వెంకటసాయి భారత్ గ్యాస్ ఏజెన్సీ
మెయిన్ రోడ్, వీరఘట్టం
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
K. BOBITHA
DISTRIBUTOR
Cell : 9848654640
CRC No: 9014101110
Office No: 08941-239274
7013930802
నిమ్మక పాండురంగ

45 వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం
అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా
దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
యూరియా షాపుల సంఘం
వీరఘట్టం మండలం
పురుగు మందులు, ఎరువులు అమ్మబడును

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా,
ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బొంగు అప్పలనాయుడు
ఎఇ, గృహనిర్మాణ శాఖ
వర్క్ఇన్‌స్పెక్టర్లు మరియు సిబ్బంది
గృహనిర్మాణ శాఖ - సాలూరు

45వ వార్షికోత్సవం
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాస్వామ్య భావజాలాన్ని కాపాడుతూ, నిర్భయంగా నిజాన్ని చెప్పే
"ప్రజాశక్తి"కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...!
ఇంకా ఎన్నో విజయాల పథంలో ముందుకెళ్లాలని ఆకాంక్షిస్తూ...
ప్రధానోపాధ్యాయులు మరియు హెచ్‌డబ్ల్యుఓ
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల
మావుడి - సాలూరు మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు

పి.ధర్మారావు (ఎఫ్‌ఎసి)
ప్రభుత్వ బాలుర వసతి గృహ సంక్షేమాధికారి,
వీరఘట్టం, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం
అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా
దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
డి.శ్యామ సుందర్రావు
MEO-2
మండల విద్యాశాఖ,
మక్కువ
మరియు కార్యాలయ సిబ్బంది
మండల విద్యాశాఖ కార్యాలయం
మక్కువ మండలం,
పార్వతీపురం మన్యం జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మహర్షి హైస్కూల్
సాండివీధి, వీరఘట్టం
ఎం.విజయలక్ష్మి
ప్రిన్సిపాల్
బి.రామకృష్ణ
కరస్పాండెంట్
ప్రగతి హైస్కూల్
గొడవీధి, వీరఘట్టం
ఎస్.శ్రీనువాసరావు, కరస్పాండెంట్

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
ప్రధానోపాధ్యాయులు మరియు హెచ్‌డబ్ల్యుఓ
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల
మామిడిపల్లి - సాలూరు మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
ప్రధానోపాధ్యాయులు మరియు హెచ్‌డబ్ల్యుఓ
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల
కురుకుట్టి - సాలూరు మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కె.అనిల్ కుమార్
ట్రాన్స్‌కో ఎఇ
వి.వినోద్ కుమార్
గృహనిర్మాణ శాఖ ఎఇ
మరియు సిబ్బంది - వీరఘట్టం మండలం

సోషల్ మీడియా... భిన్న ధోరణులు

**మీడియా అంటే సమాచారం కోసం
జనం గొంతు వినిపించడం కోసం
ప్రజాసమస్యలపై కదిలించడం కోసం
కదులుతున్న ప్రజలకు తోడు కావడం
కోసంప్రభుత్వాలను నిలదీయడం కోసం
మీడియా అంటే ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు
తోడు కావడం కోసం**

ఇలాంటి అనేక లక్షణాలతో ఉన్నదే మీడియా అనుకుంటే సంప్రదాయ మీడియా సాధానాలకంటే ఈ లక్షణాలను మరింత ప్రస్ఫుటంగా చాటుతున్నదే సోషల్ మీడియా. వేగంగా సమాచారం అందించడంలో సోషల్ మీడియా ముందుంటుంది. అందరికీ అందుబాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సమాచారం అందించే పాత్రికేయుడిగా అవకాశం అందుతోంది. మీడియాలో జనం గొంతు వినిపించడం అంటే సోషల్ మీడియా తర్వాతేనని చెప్పవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో మెజార్టీ సంస్థలు పెట్టుబడులకు, కట్టుకథలకు పరిమితం అయిపోతుంటే, వాస్తవాలను, జనవాణిని వినిపించడంలో సోషల్ మీడియా పదునైన సాధనంగా మారింది. జనాలను కదిలించడంలో, కదులుతున్న జనాలకు తోడుగా నిలవడంలో మీడియా ముందుండడం ప్రధాన కర్తవ్యం అనుకుంటే దానిని నెరవేర్చడంలో సోషల్ మీడియాది అందెవేసిన చేయి. గడిచిన రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు సోషల్ మీడియా ఆయుధంగా మారింది. జనాలను కదిలించడానికి తోడ్పడింది. ఉద్యమ కదనరంగంలో ఉన్న వారికి చేదోడయ్యింది. ప్రభుత్వాలను నిలదీయడంలో సోషల్ మీడియాదే ప్రధాన పాత్రగా మారింది. మీడియా యాజమాన్యాలు నేడు ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతూ పాలకుల గొంతు వినిపించడమే తమ పని అన్నట్టుగా మార్చుకున్న నేపథ్యంలో జనం గొంతు వినిపించడానికి సోషల్ మీడియా వేదికగా మారింది. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఇప్పుడు సోషల్ మీడియా కేంద్రం అవుతోంది. సమాజానికి ఏదో చేయాలనే తలంపు ఉన్న యువతను ఓ వేదిక మీదకు తీసుకురావడంలో, వారిని పలు కార్యక్రమాలకు పురిగొల్పడంలో సోషల్ మీడియాదే పెద్ద పాత్రగా తయారయ్యింది. మొత్తంగా ప్రజాస్వామ్యయుత మీడియాగా సోషల్ మీడియానే ఇప్పుడు మిగిలిన సంప్రదాయ మీడియా కన్నా ముందు నిలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలు వ్యాపార సాధనాలుగా మారాయి. ప్రజాభిప్రాయం తయారుచేయడంలో మీడియా సంస్థలను మించి సోషల్ మీడియాని వినియోగించుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఫేస్ బుక్, వాట్సాప్, యూ ట్యూబ్, ట్విట్టర్ వంటి ప్రధాన యాప్స్ ని నియంత్రించడం ద్వారా ఆయా సంస్థలు ప్రజాభిప్రాయాన్ని రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉదా. ఫేస్ బుక్ లో 2వేల మంది మిత్రులుగా ఉన్న ఓ అకౌంట్ నుంచి పోస్ట్ చేస్తే కేవలం ఆ సర్కిల్ లోని కేవలం 100మందికే ఆ పోస్ట్ పరిమితం అవుతోంది. బూస్ట్ చేయడం ద్వారా ఫేస్ బుక్ కి డబ్బులు చెల్లించిన పోస్టులను మాత్రమే ప్రమోట్ చేయడం ద్వారా సాధారణ జనాలను నియంత్రించడం జరుగుతోంది. దానికితోడుగా డేటాను వివిధ సంస్థలకు అమ్ముకుంటూ ఖాతాదారుల వివరాలు సొమ్ము చేసుకుంటున్న తీరు బట్టబయలవుతోంది. ముఖ్యంగా ఫేస్ బుక్ ఖాతా తెరిచినప్పుడు ఇచ్చిన వివరాలతో పాటు, పోస్టుల ద్వారా ఆయా వ్యక్తుల అభిరుచులను గమనించి, వారిని తమకనుకూలంగా మలుచుకోవాలనుకునే సంస్థలు, రాజకీయ పార్టీలకు ఆ వివరాలు అమ్ముకోవడం ద్వారా ఫేస్ బుక్ దొరికిపోయింది. కానీ ఈ విషయంలో ఫేస్ బుక్ తో పాటు గూగుల్ సహా అన్ని సంస్థలు అదే రీతిలో వ్యవహరిస్తున్నాయి. ప్రతీ ఖాతాదారుడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, దానిని తమ వ్యాపారాభివ ద్ధికి ఎలా ఉపయోగించాలన్న విషయంలో కార్పోరేట్ సంస్థలకు సోషల్ మీడియా బాగా ఉపయోగపడుతున్నట్టు స్పష్టం అవుతోంది. అంతేగాకుండా పాలకవర్గ రాజకీయ పార్టీలు కూడా దానిని ఉపయోగించుకుని జనాలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంబ్రిడ్జ్ ఎనలటికా వ్యవహారం చాటిచెప్పింది. ఎన్నికల సమయాల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, జేడీయూ వంటి పార్టీలు కేంబ్రిడ్జ్ ఎనలటికా నుంచి డేటా వివరాలు తీసుకున్నట్టు ఆ సంస్థ స్వయంగా అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. సోషల్ మీడియా ప్రాధాన్యాన్ని సామాన్యుల కన్నా కార్పోరేట్ వర్గాలే ముందు గుర్తించాయి. అందుకు తగ్గట్టుగానే కార్పోరేట్ సంస్థలు నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. సోషల్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. అంతకుమించి మతోన్మాద సంస్థలు, తీవ్రవాద గ్రూపులు కూడా సోషల్ మీడియా నెట్వర్క్ని వినియోగిం చుకోవడంలో ఆరితేరినట్టు కనిపిస్తోంది. ట్విట్టర్ ద్వారా ఐసిస్ రిక్రూట్మెంట్లు చేస్తుంటే, మనదేశంలో ఆర్ఎస్ఎస్ సంస్థలు సోషల్ మీడియాని కేంద్రంగా చేసుకుని విద్వేషాలు పెంచడానికి తపనపడుతున్నాయి. అనేక అపోహలు సృష్టించి సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్నాయి. ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోల సహకారంతో మతకల్లోల మంటలు రాజేసేందుకు శతవిధాలా సాగుతున్నాయి. ఆ క్రమంలోనే అనేకమార్లు బండారం బయటపడినప్పటికీ అబద్ధాలను మరింత అందంగా చెప్పేయత్నంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ మతకల్లోలాలు మరింత పెంచేందుకు హిందూ స్త్రీలను చెరస్తున్న మరో మతస్తులంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. ఉద్రిక్తలు పెంచింది. పలువురు సామాన్యుల జీవితాలు సమిధలయ్యే ఒదుకు దోహదం చేసింది. కానీ తీరా చూస్తే ఆ పిక్ భోజ్ పురి సినిమాలో ఓ రేప్ సీన్లో విలన్ సాగించిన వ్యవహారంగా తేలింది. మరింత విచారకరమైన అంశం ఏమంటే అలాంటి సినిమా సీన్ ఫోటోని వాస్తవంగా జరిగిందని చెప్పి, మతకలహాలు పెంచేందుకు కారణమయిన వ్యక్తిని ట్విట్టర్ లో ఏకంగా ప్రధానమంత్రి మోడీ ఫాలో అవుతుండడం. ఫేక్ ఫోటోలు, సమాజాన్ని చీల్చే యత్నాలు సాగించే ఓ టీమ్ ని ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న విషయం, అలాంటి వాళ్లందరికీ మోడీ అండగా ఉన్నారన్న వాస్తవం ఓ అంతర్జాల పోకిరి అనే పరిశోధనాత్మక గ్రంథంలో స్వాతి చతుర్వేది అనే జర్నలిస్ట్ ఆధారాలతో నిరూపించారు. ఇంకా వెలుగులోకి రాని అనేక అవాస్తవాలు మతోన్మాదుల క్యాంప్ నుంచి సోషల్ మీడియా క్యాంప్ నిండా వెదజల్లుతూ ఉంటారు. లాంటి పరిస్థితుల్లో అటు కార్పోరేట్లు, ఇటు తిరోగామి మతోన్మాద మూఠాలు ఇరువైపులా సోషల్ మీడియాని దుర్వినియోగం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అలాంటి వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రజాస్వామ్య వాదులందరి మీద ఉంది. సోషల్ మీడియా కారణంగా పలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉదా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తనయుడి జే షా ఆస్తులు ఏకంగా 16వేల రెట్లు పెరిగిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి తెచ్చారు. సంప్రదాయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఆధారాలతో సహా బయలపెట్టిన అలాంటి అవినీతి బండారాన్ని కప్పిపుచ్చేందుకు కూడా కొందరు ప్రయత్నించడం వాస్తవ పరిస్థితిని చాటుతోంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాని నియంత్రించాలని, సోషల్ మీడియా కేంద్రంగా ప్రజా సమస్యల కోసం, వాటి పరిష్కారాల కోసం ప్రయత్నిస్తున్న వారిపై నిర్బంధం పెట్టాలని కూడా పాలకులు ప్రయత్నిస్తున్నారు. అనేక నియంత్రణ లతో నిజాలు కప్పిపుచ్చాలని చూస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడానికి, వ్యంగ్యం పేరుతో విష ప్రచారాలకు సోషల్ మీడియాని వినియోగించు కోవడం పెరుగుతోంది. అలాంటి వాటిని అదుపు చేయాలంటే జనం ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు, ప్రజలకు అవసరమైన అంశాలు ప్రస్తావించే వారి సంఖ్య పెరగాలి. అప్పుడే సోషల్ మీడియా నిజమైన ప్రజాస్వామ్య సాధనంగా, ప్రజల చేతుల్లో ఆయుధంగా మారడానికి ఆస్కారం లభిస్తుంది.

విగ్రహానికి నోచుకోని స్వాతంత్ర్య సమర యోధుడు

● పాలకుల నిర్లక్ష్యమే కారణం ● తొలి ఎమ్మెల్యేగా కూనిశెట్టి విశేష సేవలు

ప్రజాశక్తి- సాలూరు

స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష్ పాలకులను ఎదురించి జైలు జీవితం అనుభవించిన యోధుడు కూనిశెట్టి వెంకటనారాయణ దొర. సంపన్న కుటుంబంలో జన్మించినా నాటి తెల్లదొరల ఆగడాలు, అరాచకాలు భరించలేక మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ లాంటి సమర యోధుల పోరాట స్ఫూర్తితో ఆయన పోరాడారు. సాలూరు ప్రాంతం నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకుల్లో ప్రముఖులు కూనిశెట్టి. ఆయన స్మృతి చిహ్నంగా సాలూరులో విగ్రహం ఏర్పాటు కోసం ఆయన వారసులు ప్రయత్నిస్తున్నా స్థానిక పాలకులు చిత్తశుద్ధితో సహకరించడం లేదు. విగ్రహం ఏర్పాటు కోసం అవసరమైన అనుమతులు మంజూరు చేస్తే తాము నిర్మాణానికి అవసరమైన ఖర్చులు భరించుకుంటామని కుటుంబ సభ్యులు చెపుతున్నా పాలకుల సహకారం కొరవడుతోంది.

ఆనాటి విశాఖపట్నం జిల్లా సాలూరులో 1907 జూలై 4న కూనిశెట్టి యరకన్నదొర, సాయమ్మ దంపతులకు తొలి సంతానంగా జన్మించారు కూనిశెట్టి వెంకటనారాయణ దొర. భారత స్వాతంత్ర్య ఉద్యమం దేశం మొత్తం దావానలంలా వ్యాపించి, ప్రతి ఇంటా దేశభక్తి స్ఫూర్తి దివిటీలు రగిలి ఇంటికొక్క కొడుకుని స్వాతంత్ర్య సాధన కోసం, స్వార్ధరహిత దేశసేవ కోసం అంకితమివ్వాలని యావత్ భారత దేశంలోని అనేక కుటుంబాలు సంకల్పించుకున్న ఆ కాలంలో తన పెద్దకొడుకుని దేశానికి దత్తతనిచ్చారు అతడి తల్లిదండ్రులు. సంపన్న కుటుంబంలో తొలి సంతానంగా పుట్టినా కూడా విలాసవంతమైన జీవనానికి దూరంగా సగటు మధ్యతరగతి జీవనంలోనే పెరిగారు దొర. అక్షరాభ్యాసం నుంచే అమరవీరుల త్యాగచరితలని అమృత పాఠాలుగా నేర్చుకుని దేశభక్తినే గోరుముద్దలుగా మలచుకుని పెరిగారు.

1922లో తన పదిహేనవ యేట నుంచే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. యువకులు ఉద్యమం వైపు మరలకుండా కల్లు, సారాయిలను విచ్చలవిడిగా అమ్మించేవారు బ్రిటిష్ వారు. సాలూరులో సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా కల్లు, సారా వేలంపాటలు జరగకుండా నిరోధించారు దొర.

అల్లూరి స్ఫూర్తితో..

అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో సాయుధ పోరాటం వైపు మరలి పోరాటం ప్రారంభించారు దొర. 1924లో సీతారామరాజు మరణం తర్వాత బ్రిటిషువారి పరిపాలనను సాయుధ పోరాటంతోనే అంతమొందించాలనే సంకల్పంతో రహస్యంగా సాయుధ విప్లవ వ్యూహాలు రూపొందించేవారితో చేతులు కలిపి మన్యంలో ఎంతోమంది యువకులకు విప్లవ భావాలు కలిగి కమ్యూనిస్టు ఎమ్మెల్యేలలో పుచ్చలపల్లి సుందరయ్య వంటి ప్రాణ స్నేహితులు కలిగిన దొరని అసెంబ్లీ మెట్ల మీదే అడ్డగించారు ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు. కమ్యూనిస్టులకు కాకుండా స్వాతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీకే తొలి తెలుగు రాష్ట్రం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వమని దొర కోరారు. దీంతో కృషికార్ లోక్ పార్టీకి చెందిన సాలూరు తొలి ఎమ్మెల్యే దొర ఓటుతోనే కాంగ్రెస్ పార్టీ కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది.

నిస్వార్ధ సేవలందించిన నాయకుడు

నూతులు, చెరువులు మాత్రమే తాగునీటి అవసరాలకు ఆసరాగా చేసుకునే సాలూరు వాసులు కలరా, మసూచి వ్యాధుల బారినపడి ప్రాణాలు కోల్పోతున్న అవస్థలను రూపుమాపుతూ, సాలూరులో శుద్ధిచేసిన మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించారు. రెండో పంట కోసం ఆకాశం వైపు చూసే రైతుల కోసం కర్రివలస ప్రాజెక్ట్, సురాపాడు ప్రాజెక్టులను తెప్పించారు. ఆ శంకుస్థాపనకు వచ్చిన ఆనాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి దొర సేవలను కొనియాడారు.

సాలూరుకి రైలు మార్గదర్శి..

దేశ స్వాతంత్ర్యం కోసం, రాష్ట్ర సాధన కోసం, ఉత్తరాంధ్ర కోసం అహర్నిశలు పాటుపడిన కూనిశెట్టి వెంకటనారాయణ దొర తన జన్మస్థలం సాలూరు అభివృద్ధి కోసం అంశాల వారీగా కృషి చేశారు. దీనిలో భాగంగా ప్రధాన రైలుమార్గం కోసం రెండో ప్రపంచ యుద్ధావసరాలకు వేయబడి, తదనంతరం రద్దు చేయబడిన సాలూరు–బొబ్బిలి రైలుమార్గాన్ని పునరుద్ధరింపచేయమని కోరుతూ ఢిల్లీలో దీక్ష చేశారు. చర్చల నిమిత్తం ఆనాటి రైల్వే మంత్రి గోపాలస్వామి అయ్యాంగార్ని కలిశారు. విశాఖ నుంచి సాలూరు మీదుగా కోరాపుట్కి రైలు మార్గం వేస్తే, వెనుకబడిన తన సాలూరు నియోజకవర్గం అభివృద్ధి అవుతుందని వేడుకున్నారు. దొర వినతి మేరకు కాకినాడ, కోటిపల్లికి ఇవ్వాల్సిన రైలు మార్గాన్ని బొబ్బిలి సాలూరు రైలు మార్గంగా పునరుద్ధరింపజేశారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో కూనిశెట్టి వెంకట నారాయణదొర

ఆదర్శ పోలీస్.. కృష్ణమూర్తి

ప్రజాశక్తి-పార్వతీపురంటౌన్

సాధారణంగా తాతలు, తండ్రుల నుంచి వచ్చే ఆస్తులకు వారసులను నిత్యం చూస్తుంటాం. సేవా భావానికి, ఆదర్శ గుణానికి వారసత్వం ఎక్కడో అరుదుగా తారసపడుతుంది. అలాంటి రెండో కోవకు చెందుతారు.. పార్వతీపురం పట్టణ పోలీసుస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కొమిరి కృష్ణమూర్తి. తాతల నుంచి తల్లిదండ్రుల వరకు నలుగురికీ సహాయం చేసే కుటుంబ నేపథ్యం ఆయనది. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే పోలీసు ఉద్యోగం చేస్తూ నీతి, నిజాయతీల పక్షాన నిలబడుతూ, తన సర్వీస్ కాలంలో నెలనెలా వచ్చే జీతంలో 10 శాతాన్ని పేదల కోసం కేటాయిస్తున్నారు. అందుకే ఆయనంటే పేదలకు మక్కువ. ఎనలేని అభిమానం. ఆ సేవాభావమే ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టింది.

వీరఘట్టం మండలం కొట్టి గుమ్మడ గ్రామంలో కీర్తిశేషులు కొమిరి అప్పలసూరి, పార్వతమ్మ దంపతుల కుమారుడు కొమిరి కృష్ణమూర్తి. తాతల కాలం నుంచీ తోటివారికి సహాయపడే కుటుంబ నేపథ్యం వీరిది. అదే వారసత్వాన్ని కృష్ణమూర్తీ పుణికిపుచ్చుకున్నారు. తన మామయ్య పెదపెంకి సత్యం ప్రోత్సాహం కూడా ఆయన ఎంచుకున్న మంచి మార్గానికి బాటలు వేసింది. సాధారణంగా ఎవరైనా ఉద్యోగి తమకు అనుకూలమైన ప్రాంతంలో విధులు నిర్వహించేందుకు సిద్ధపడతారు. కానీ కృష్ణమూర్తి మాత్రం మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజల సేవ చేసేందుకు దగ్గరిలో ఉండాలని కోరుకున్నారు.

కృష్ణమూర్తిని అభినందిస్తున్న మంత్రి సంధ్యారాణి, ఎస్‌పి మాధవరెడ్డి

1993లో కానిస్టేబుల్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన కృష్ణమూర్తి 2019లో హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగోన్నతి పొందారు. స్టేషన్ ముందు ఒక కుర్చీ, టేబుల్ వేసుకొని నిరాడంబరంగా ఖాకీ దుస్తులతో పోలీస్ విధులు నిర్వర్తింటారు... హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి. ఆయన వద్దకు వచ్చిన ఫిర్యాదుదారులను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటారు.

గిరిజన ప్రాంతాలైన సాలూరు, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, కొమరాడ, వంగర, పార్వతీపురం, బొబ్బిలి ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ వచ్చారు. వచ్చే జీతంలో కొంతమొత్తంతో గిరిజనులకు సాయం చేస్తున్నారు. కరోనా సమయంలో గిరిశిఖర గ్రామాల్లో నివశిస్తున్న గిరిజనులకు నిత్యావసర సరుకులు, వస్త్రాలు వంటి సహాయాన్ని అందించాను. ఆపత్కాలంలో గిరిజన, పేద కుటుంబాలకు అండగా నిలిచారు. జగన్నాథపురంలో వర్షాల కారణంగా ఇల్లు కూలిన బాధితులకు, అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం చేశారు. నిరుపేద కుటుంబాలలో మృతి చెందిన వారి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం ప్రజాశక్తి చేపట్టిన విరాళాల సేకరణలో ఆయన సైతం సాయమందించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం జీవిత చరిత్ర పుస్తకాలను చదవడం ద్వారా స్ఫూర్తి పొందుతూ ముందుకు సాగుతున్నట్లు చెబుతుంటారు కృష్ణమూర్తి.

సేవలకు సత్కారం

హెచ్‌సి కృష్ణమూర్తి చేసిన సేవలకు ఎంతో గుర్తింపు లభించింది. సాలూరు, విజయనగరం రోటరీ క్లబ్, పార్వతీపురం వాకర్స్ క్లబ్, ఈ ఏడాది ఏప్రిల్‌లో సాహితీ లహరి, మంచిపల్లి సేవా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, మాజీ ఎమ్‌పి డివిజి శంకర్రావు నుంచి పురస్కారాలు పొందారు. విస్తృతంగా సేవలు అందించినందుకు సేవాశ్రీ పురస్కారం లభించింది. ఈ ఏడాది మార్చి 23న హైదరాబాద్‌కు చెందిన సర్వేజనా సుఖినో భవంతు సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో హైకోర్టు రిటైర్డ్ జడ్జి డాక్టర్ డిజి చంద్రయ్య చేతుల మీదుగా స్వర్ణ నంది ఉగాది జాతీయ స్థాయి పురస్కారం పొందారు. కృష్ణమూర్తి ఉద్యోగ విరమణ అనంతరం ట్రస్టు ఏర్పాటు చేసి, ఒక మంచి వ్యవస్థను నిర్మించాలనే ఆలోచనతో ఉన్నారు.

ఉద్యోగాలకు చిరునామా జ్యోతి ఐటిఐ

ప్రజాశక్తి- పార్వతీపురం టౌన్

అనేక కంపెనీల క్యాంపస్ ఇంటర్వ్యూల్లో జ్యోతి ఐటిఐ విద్యార్థులు ప్రతిభను కనబరుస్తూ, ఉద్యోగాల అవకాశాలు పొందుతున్నారని జ్యోతి ఐటిఐ డైరెక్టర్ కె.మురళి తెలిపారు. దీంతో ఉద్యోగాలకు చిరునామాగా జ్యోతి ఐటిఐ గుర్తింపు పొందిందని చెప్పారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే..

పదో తరగతి ఉత్తీర్ణులై మా కళాశాలలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పారిశ్రామిక వేత్తలతో మా సంస్థ కొన్ని ఒప్పందాలు చేసుకుంది. ఎల్అండ్‌టి, డాక్టర్ రెడ్డీస్, హీరో కంపెనీ, ఐఎంఒపి, తోషిబా, తదితర కంపెనీల్లో ప్రతి ఏటా జ్యోతి ఐటిఐ విద్యార్థులు సుమారు 70 మంది పైబడి ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. చాలామంది విద్యార్థులు టెన్త్ ఉత్తీర్ణత సాధించిన వెంటనే ఇంటర్ కోర్సులు చదువుతూ తర్వాత డిగ్రీ చదవలేక, మధ్యస్థంగా చదువులు కొనసాగించలేక, ఆ కోర్సుల్లో చదువులకు ఉద్యోగ అవకాశాలు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి విద్యార్థులు మా ఐటిఐలో చేరి విద్యార్థులు ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్నారు. వారికి ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలకు అవకాశం లభించడమే కాక, స్వతహాగా చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసేలా క్రమశిక్షణతో కూడిన శిక్షణను అందిస్తున్నాం.

ప్రాక్టికల్స్ చేయిస్తున్న అధ్యాపకుడు

మా ఇన్‌స్టిట్యూట్‌లో చేరిన విద్యార్థులు తప్పనిసరిగా నూటికి నూరు శాతం క్లాసులకు హాజరై, పరీక్షలు రాయడం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నాం. అంతేకాకుండా వృత్తి విద్య కోర్సులలో ప్రాక్టికల్ శిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నాం. విద్యార్థులు భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలు పొందడమే కాకుండా స్వయం శక్తితో చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఐటిఐ తరగతులు నిర్వహిస్తున్న అధ్యాపకులు

అందం..ఆహ్లాదం.. గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ

తాడికొండ జలపాతం వద్ద పర్యాటకుల సందడి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

అందం, ఆహ్లాదం, ప్రకృతి సౌందర్యం గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ సొంతం. అందమైన ప్రకృతి సోయగాలు జాలువారే జలపాతాలు చూసేందుకు పర్యాటకులు నిత్యం వస్తుంటారు. గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం, ఐటిడిఎ అధికారులు చర్యలు చేపడుతున్నారు. సవర కోటపాడు ఉద్యానవన నర్సరీ శిక్షణ కేంద్రం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేశారు. 38 ఎకరాలు విస్తీర్ణంలో ఉన్న ఈ నర్సరీలో సిమెంటు రోడ్డు, బోటు షికారు, చిన్నపిల్లల పార్క్, పూల తోటలు, విశ్రాంతి భవనాలు, ఆర్చి గోడ, యోగా ప్రతిమలు, పద్మవ్యూహం, అల్లూరి విగ్రహం వంటివి పర్యాటకులను ఆకర్శిస్తు న్నాయి. మరోవైపు తాడికొండ మొగనాలి గెడ్డ జలపాతం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందింది. జాలువారే జలపాతం చూసేందుకు శ్రీకాకుళం, పార్వతీపురం, ఒడిశా ప్రాంతాల నుంచి పర్యాటకులు పెద్ద సంఖ్యలో శని, ఆదివారాల్లో అధికంగా వస్తున్నారు. పర్యాటకుల సౌకర్యార్థం మరిన్ని సౌకర్యాలు కల్పించి, అభివృద్ధి పరచాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఎస్ కె పాడు నర్సరీ వద్ద ప్రధాన ఆకర్షణగా ఉన్న విల్లు

అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
డా॥ ఎ.అజయ్
వైద్యాధికారి
డా॥ మధుసూదనరావు
వైద్యాధికారి
మరియు సిబ్బంది - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
తోణాం - సాలూరు మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
డా॥ టి.జగన్మోహనరావు
జిల్లా బిఎస్‌కె, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్
మరియు సిబ్బంది - పార్వతీపురం జిల్లా
డా॥ ఎం.వినోద్ కుమార్
జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ & టిబి ఆఫీసర్


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సాధికారిత అభివృద్ధి పథంలో ఆర్ట్స్ సంస్థ
ఆదివాసీల కాలచక్రం
CHILD LINE 1098
రైతు ఉత్పత్తి సంఘం ద్వారా 6800 రైతుల ఆదాయ అభివృద్ధి కార్యక్రమము.
ఔత్సాహిక మహిళల ద్వారా 111 రక్షిత మంచినీటి కేంద్రం ద్వారా లక్ష కుటుంబాలకు సురక్షిత త్రాగునీరు.
ఆదివాసి సాధికారిత కార్యక్రమాలు ద్వారా ప్రభుత్వ పథకాలు, భూమి హక్కులు, అటవీ హక్కుల లబ్దిని చేకూర్చుట ద్వారా 15800 కుటుంబాలకు చేయూత.
ఈ టీకా మీ కోసం కార్యక్రమం ద్వారా కోవిడ్ - 19 రక్షణ కొరకు 100000 కుటుంబాలకు రక్షిత కార్యక్రమం.
పిల్లల రక్షణ - సంరక్షణ మరియు పిల్లల చదువుకోసం వివిధ కార్యక్రమాలు ద్వారా 2800 పిల్లలకు చేయూత.
నీటి పరివాహక ప్రాంత అభివృద్ధి ద్వారా 2800 ఎకరాలకు సాగునీరు మరియు ఉత్పాదక పెంపుదల కార్యక్రమములు ద్వారా 1800 కుటుంబాలకు లబ్ధి చేకూర్చుట.
సహజ వ్యవసాయం ద్వారా 3000 కుటుంబాలకు ఉత్పత్తి పెంపుదల మరియు జీవనోపాదుల కార్యక్రమము.
జీవనోపాదుల పెంపుదల మరియు విలువ ఉత్పత్తుల అభివృద్ధి ద్వారా 450 మహిళా కుటుంబాలకు చేయూత. 300 మంది చేనేత కార్మికులకు సిక్కోలు ఖాది అభివృద్ధి కార్యక్రమం.
నూక సన్యాసిరావు
ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్, పెద్దపేట,
బూర్జ మండలం

ప్రజాశక్తి
45
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
శ్రీ శత్రుచర్ల పరీక్షత్‌రాజు గారు
వైసిపి అధ్యక్షులు,
పార్వతీపురం మన్యం జిల్లా
శ్రీమతి పాముల పుష్పశ్రీవాణి గారు
ఆం॥ప్ర॥ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి
మరియు గిరిజన శాఖామాత్యులు
కురుపాం నియోజకవర్గం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
యిండుపూరు
జ్యూయలర్స్
A/c
బంగారం,
వెండి ఆభరణాలు
వ్యాపారం
ప్రజాశక్తి పేద, బడుగు, బలహీన వర్గాల
అభ్యున్నతికి పాటుపడుతూ
ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో
45వ వార్షికోత్సవం సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ యిండుపూరి గున్నేశ్వరరావు గారు
ప్రొప్రయిటర్, యిండుపూరి జ్యూయలర్స్,
2వ వైస్ చైర్మన్, పురపాలక సంఘం, పార్వతీపురం
నెయ్యిలవీధి, పార్వతీపురం, సెల్ : 9966620225
యిండుపూరు వెంకటేష్
బి.టెక్, (ఎం.బి.ఎ), (యు.కె)